ఫన్‌డే
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
2-9-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 212 పేజీలు: 12 వెల: 6.50

షాంఘై సహకార సదస్సులో నెగ్గిన భారత్ పంతం
రష్యా చమురు కొనుగోళ్లలో ఉల్లంఘనలు లేవు: భారత్ 5

# ప్రజారోగ్యానికి 'సంజీవని'

## బిల్ గేట్స్, టిసిఎస్ సహకారంతో కొత్తపథకం
## మూడేళ్లలో గాలేరు-నగరి పూర్తి
## ప్రజల అండదండలతో 30యేళ్ల సేవ చేశా
## నా బలం, బలగం ప్రజలే: సిఎం చంద్రబాబు



సోమవారం బోయినపల్లి ప్రజావేదిక సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**రాజంపేట, సెప్టెంబరు1 ప్రభాతవార్త:** రామాయణంలో లక్ష్మణుడు స్పృహతప్పి పడిపోతే సంజీవని మొక్క తెస్తేనే బతుకుతాడని చెప్పారు. హనుమంతుడు సంజీవని మొక్క ఏదో తెలియక ఏకంగా పర్వతాన్ని తెచ్చాడు. సంజీవని మొక్కతో వైద్యం చేస్తే లక్ష్మణుడు బతికాడు. నేను కూడా రాష్ట్రంలో ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం బిల్ గేట్స్, టిసిఎస్ సహకారంతో సంజీవని పథకాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సంజీవని పథకం సక్సెస్ అయితే రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యానికి ఢోకా ఉండదు. తన జీవితంలో ఈ పథకం మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోతుందని ఇంతకంటే జీవితంలో ఇంకేమి కోరుకోనని పేర్కొన్నారు. సోమవారం అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం బోయినపల్లిలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడుతూ నా బలం, బలగం ప్రజలే అన్నారు. రాష్ట్ర ప్రజల అండదండలతోనే సీఎంగా 30 ఏళ్లసేవ చేయగలిగానన్నారు. తన రాజకీయ జీవి తంలో నేను ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదు. రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తు అందించాలనేదే నా ఆశయం అన్నారు. పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే మా లక్ష్యం. అభివృద్ధి జరగాలి, ఆదాయం పెరగాలి.సంపద సృష్టించి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తేనే మార్పులు వస్తాయి. రాయలసీమ ఇకనుంచి రాళ్లసీమ కాదు.రతనాల సీమ సంపద సృష్టించడం చేతనైతే సంక్షేమ పథకాలు అమలు చేయ వచ్చు. అప్పులు చేసిన ఏ కుటుంబం కూడా బాగుపడదు. జగన్ ఐదేళ్ల పాలనలో 10లక్షల కోట్లు అప్పుచేసి వెళ్ళాడు. ఆదాయం పెంచుకున్నప్పుడే జీవితాల్లో మార్పుసాధ్యం. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారు. ఉన్నతవిద్య, ఉపాధి, వ్యాపారాల కోసం విదేశాలకు వెళ్తున్నారు. రాష్ట్ర విభజన మనకు తర్వాత అనేక కష్టాలు వచ్చాయి 2014-19 మధ్య దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధిని చేసి చూపించామన్నారు. వైసిపి వచ్చి విధ్వంసం సృష్టించింది. నేను నిలబెట్టడం, ఎవడో ఒకడు వచ్చి పడగొడుతున్నారు. ఇక ఇలా కొనసాగకూడదు. ప్రజల్లో మార్పు రావాలి. పనిచేసేవారికి అండగా నిలవాలి. మంచి ప్రభుత్వం ఏదో తెలుసుకోవాలి. మంచిని మంచి అనాలి. చెడును చెడు అనాలి. తప్పు చేస్తే ఉపేక్షించకూడదు.అప్పుడే ప్రజలకు మేలు జరుగుతుంది. రాష్ట్రంలో మరొకసారి విధ్వంసం,అరాచకాలు చేసే ప్రభుత్వం రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలదే అన్నారు. ప్రజల కోసమే జనసేన, బిజెపిలతో చేతులు కలిపి రాష్ట్ర పునర్ నిర్మాణానికి ప్రతిన పూనామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు మళ్లీ స్వేచ్ఛ వచ్చింది.మొన్నటి ఎన్నికల్లో ప్రజలు కూడా ఎంతో విజ్ఞత చూపించారు.దేశాభివృద్ధికి ప్రధాని మోడీ అనేక సంస్కరణలు తెస్తున్నారు. దేశాభివృద్ధిలో మన రాష్ట్రం కీలకపాత్ర పోషించాలి.గత పాలకులు అధికారాన్ని స్వార్థ ప్రయోజనాలకు వాడుకున్నారు.మా పార్టీ ఎప్పుడూ ప్రజల కోసమే అధికారం ఉపయోగిస్తోంది. గత పాలకులు రాయలసీమలో రక్తంపారించారు. మేం వచ్చాక రాయలసీమలో సాగునీరు పారిస్తున్నాం.ఆడవాళ్లపై అఘాయిత్యాలు చేస్తే అదే మీకు చివరిరోజు అవుతుందని హెచ్చరించారు. కష్టాల్లో ఉన్న మామిడి రైతులను మేం ఆదుకున్నాం. కిలోకు నాలుగు రూపాయలు సబ్సిడీ ఇచ్చాం. అయితే మామిడికాయలు రోడ్డుపై పోసి వైసీపీ నేతలు డ్రామాలు ఆడారనిమండిపడ్డారు. మూడేళ్లలో గాలేరు నగరి ప్రాజెక్టును కడప, రాజంపేట >>2




సోమవారం అఫ్ఘానిస్థాన్‌లోని కునార్ ప్రాంతంలో పెను భూకంపం ధాటికి ఇళ్లు నేలమట్టమైన దృశ్యం

# అఫ్ఘాన్‌లో తీవ్ర భూకంపం

- మృతులు 800మంది పైనే
- 3 వేల మందికి పైగా గాయాలు
- పలు గ్రామాల్లో ఇళ్లు నేలమట్టం
- నాలుగు ప్రావిన్స్‌లకు భారీ నష్టం
- తీవ్ర సంక్షోభానికి గురైన అఫ్ఘాన్‌ను ఆదుకుంటాం: ప్రధాని మోడీ

**కాబూల్,సెప్టెంబరు 1:** అఫ్ఘానిస్థాన్‌లో ఘోర ప్రకృతి విపత్తు సంభవించింది. గంటల వ్యవధిలో ఐదుసార్లు భూకంపం రావడంతో భారీగా ప్రానష్టం సంభవించింది. ఆదివారం రాత్రి 11.47 గంటల ప్రాంతంలో పాకిస్థాన్ సరి హద్దుల్లో ఉన్న కునార్ ప్రావిన్స్‌లో 6.0 తీవ్రతతో భారీ భూకంపం వచ్చింది. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలా బాద్‌కు 27 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నదని ఎన్‌సీఎస్ వెల్లడించింది. దీంతో కునార్, లాఘ మన్ ప్రావిన్సుల్లో భూ ప్రకంపనలు సంభవించాయి. చాలా చోట్ల భవనాలు కుప్పకూలిపోయాయి. దీంతో ఇప్పటి వరకు 800 మందికి పైగా మరణించా ని మరో >>2





భూకంపంలో తీవ్రంగా గాయపడినవారిని ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

# కేన్సర్ రహిత రాష్ట్రం చేస్తాం

## విశాఖ కెజిహెచ్‌లో అత్యాధునిక వైద్య పరికరాలను ప్రారంభించిన మంత్రి సత్యకుమార్
## కర్నూలులో కేన్సర్ చికిత్సకు ప్రత్యేక చర్యలు
## వైద్యులు గిరిజన ప్రాంతాల్లో పనిచేయడానికి సిద్ధంగా ఉండాలి

**విశాఖపట్టం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌ను క్యాన్సర్ రహిత రాష్ట్రంగా మార్చటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. దానిలో భాగంగానే విశాఖలోని కేజీహెచ్ తో పాటు రాష్ట్రంలోని పలు ఆసుపత్రుల్లో అభివృద్ధి చర్యలు చేపడుతున్నామని, నిధులు కేటాయిస్తున్నామని, వైద్యులను, సిబ్బందిని నియమిస్తున్నామని పేర్కొన్నారు. కేజీహెచ్ క్యాన్సర్ చికిత్సా కేంద్రంలో సుమారు రూ.42 కోట్లతో సమ కూర్చిన అధునాతన వైద్య పరికరాలను, స్క్రీనింగ్ యంత్రాలను ఆయన సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. వాటిలో లీనియర్ యాక్సిలరేటర్ (రూ.25 కోట్లు), సిటీ సిమ్యులేటర్ (రూ.9.5 కోట్లు), బ్రాకీథెరపీ (రూ.7.5 కోట్లు) ఉన్నాయి. దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, డీఎంఈ డా. రఘునందన్, కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. ఐ.వాణి, అడ్మినిస్ట్రేటర్ బీవీ రమణ, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. సంధ్యాదేవి, సీఎస్ ఆర్ ఎంవో డా. శ్రీహరి, ఆంకాలజీ విభాగం వైద్యాధికారులు డా.ఎం. శ్రీనివాస్, డా. శిల్ప, పాండురంగా కుమారి భాగస్వామ్యమయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ పలు అంశాలపై మీడియాతో మాట్లాడారు. ఉత్తరాంధ్ర ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందించేందుకు గాను రూ.45కోట్లతో, లీనియర్ యాక్సిలరేటర్, హెచ్.డి.ఆర్. బ్రాకీథెరపీ, సిటీ సిమ్యులేటర్లను అందుబాటు లోకి తీసుకొచ్చామన్నారు. దీంతో సర్జికల్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ విభాగాలలో సేవలు అందుతాయని, ఇప్పటి వరకు ఇక్కడ సరైన సదుపాయాలు లేకపోవడం వల్ల, క్యాన్సర్ రోగులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సి >>2



సోమవారం కెజిహెచ్‌లో అత్యాధునిక కేన్సర్ వైద్యపరికరాలను ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్

# ఇక స్వచ్ఛాంధ్ర అవార్డులు ప్రదానం

## ప్రభుత్వం నిర్ణయం

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** పరిసరాల పరిశుభ్రత,చెత్త రీసైకిలింగ్ తదితరంశాల్లో ప్రజల్లో చైతన్యం పెంచేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధం అయ్యింది. స్వచ్ఛాంధ్ర పేరుతో ఇప్పటికే నగరాలు, పట్టణాలు, గ్రామాలను శుభ్రంగా మార్చే పనిలో ప్రభుత్వం ఉంది.ఈ క్రమంలో ఇప్పుడు స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలోస్వచ్ఛాంధ్ర ఆవార్డులు ప్రధానం చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యంపై శాఖల వారీగా తీసుకన్న రిపోర్టులు ఆధారంగా అవార్డుల ఎంపిక ఉటుందని ప్రభుత్వం ప్రకటించింది. 13 కేటగిరిలలో అవార్డులు ఇవ్వనున్నట్లు చెప్పుకొచ్చింది. ఎన్జీవోలు, స్వచ్ఛ రెసిడెన్సియల్ స్కూళ్లను గుర్తించి జిల్లా కలెక్టర్ నామినేషన్ మీద అవార్డులు అందజేస్తారని చెప్పింది. రాష్ట్ర స్థాయిలో 52అవార్డులు, జిల్లా స్థాయిలో 1421అవార్డులు అందించాలని భావిస్తున్నట్లు వివరించింది. స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను అక్టోబర్ 2న నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. అవార్డుల ప్రధానానికి, ఎంపికకు నోడల్ ఏజెన్సిగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఉంటుందని వెల్లడించారు.

# వ్యవసాయ పంపుసెట్లకు సౌర విద్యుత్తు

## పిఎం కుసుమ్ మొదటి దశలో 3లక్షల కనెక్షన్లు
## మినీ సౌర ప్రాజెక్టులతో రూ.81 కోట్లు ఆదా: సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయ పంపుసెట్లు సౌరవిద్యుత్తు కనెక్షన్లు ఇస్తామని ఏపీ చంద్రబాబు ప్రకటించారు. దీని వలన ఇంధన ఆదాతో పాటు మిగులు సౌరవిద్యుత్తును ఉత్పత్తి చేసారు.ఈ దిశలో రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలన్నది సీఎం చంద్రబాబు ఇంధన శాఖకు ఆదేశాలు ఇచ్చారు. సీఎం ఆదేశాలను అనుసరించి పీఎం కుసుమ్ పథకం రెండో దశను 4 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు అమలు చేయాలని ఇంధన శాఖ నిర్ణయించింది. దీని ప్రతిపాదనను అధికారులు కేంద్రానికి పంపారు. పీఎం కుసుమ్ మొదటి దశలో 3 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఫీడర్ స్థాయిలో మినీ సౌర ప్రాజెక్టుల ఏర్పాటుకు ఇప్పటికే అధికారులు టెండరు ప్రక్రియను పూర్తి చేశారు. సంప్రదింపుల తర్వాత యూనిట్ తక్కువ ధరకు ఇచ్చేందుకు అంగీకరించిన కాంట్రాక్టర్లుకు అధికారులు ఎల్‌వోఏ ఇచ్చారు. మూడు డిస్కంల పరిధిలో కలిపి ఒక యూనిట్‌కు సగటున >>2



సోమవారం టియాంగ్‌జిన్‌లో షాంఘై సదస్సుకు చైనా, రష్యా అధినేతలు జిన్‌పింగ్, పుతిన్‌తో కలిసి వస్తున్న ప్రధాని మోడీ

# ప్రపంచ పురోగతికి జిన్‌పింగ్ పంచ సూత్రాలు

## షాంఘై సదస్సుకు హాజరైన ప్రధాని మోడీ, రష్యా అధ్యక్షుడు పుతిన్
## మానవత్వ భవిష్యత్తుకోసం అన్ని దేశాలతో కలిసి పనిచేస్తామన్న చైనా అధ్యక్షుడు

**తియాంజిన్, సెప్టెంబరు 1:** షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ మాట్లాడారు. గ్లోబల్ గవర్నెన్స్ ఇన్సియేటివ్ కోసం ఆయన ప్రతిపాదన చేశారు. చైనాలోని తియాంజిన్‌లో ఎస్‌సిఒ సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా పరిపాలనా వ్యవస్థను సమాంతరంగా చేసేందుకు అన్ని దేశాలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు >>2

## తొలి ఐబిఎం క్వాంటం
# కంప్యూటర్‌కు గ్రీన్ సిగ్నల్

## ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ (ఏక్యూసీసీ)లో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (AP Government) ఉత్తర్వులు జారీచేసింది. అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుపై ఇప్పటికే 50 ఎకరాలు కేటాయించింది సీఆర్డీఏ. ప్రభుత్వ సంస్థగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ (ఏక్యూసీసీ) ఏర్పాటు చేసింది వివిధ రంగాల్లో పరిశోధనలు, యూనివర్సిటీలు, స్టార్టప్‌లు, పరిశ్రమలు వినియోగించుకునేందుకు వీలుగా క్వాంటం వ్యాలీ సేవలు ఉండనున్నాయి. 2 వేల చదరపు అడుగుల్లో 133 క్యూబిట్, 5కే గేట్స్ క్వాంటం కంప్యూటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది ఐబీఎం సంస్థ. భద్రమైన నెట్‌వర్కింగ్, అధునాతన కూలింగ్ వ్యవస్థ, నిరంతర విద్యుత్ సరఫరాను క్వాంటం వ్యాలీకి అందించనుంది ఏపీ ప్రభుత్వం. చదరపు అడుగుకు రూ.30కే అద్దె చెల్లించే ప్రాతిపదికన రాయితీపై ఐబీఎం సంస్థకు కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి బదులుగా నాలు >>2

# హైడ్రా తరహాలో ఆపరేషన్ 'స్వర్ణ'

## నదికి ఇరువైపులా అక్రమకట్టడాలు, కబ్జాలను తొలగిస్తాం
## తుడ నిధులు రూ.270కోట్లు ఎంపిడిఒ ఖాతాలకు మళ్లించి వైసిపి దోపిడీ
## వందరోజుల పాలనపై తుడ ఛైర్మన్ దివాకర్‌రెడ్డి




**తిరుపతి,సెప్టెంబరు 1ప్రభాత వార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ మహానగరం తరహాలో తిరుపతిజిల్లాలో ప్రధా నమైన 'స్వర్ణముఖినది' ప్రక్షాళనకు ఆపరేషన్ స్వర్ణ చేపడు తున్నామని తిరుపతి పట్టణా భివృద్ధి సంస్థ(తుడ)ఛైర్మన్ సి. దివాకర్‌రెడ్డి సంచలన నిర్ణయం వెల్లడించారు. తిరుపతి రూరల్ తొండవాడ నుండి శ్రీకాళహస్తి వరకు పవిత్రస్వర్ణముఖి నది పరిరక్షణకు కొత్త జిఒ తీసుకు వచ్చామన్నారు. ఆపరేషన్ స్వర్ణ తో నదికి పూర్వవైభవం తీసుకువస్తామని తెలిపారు. 130కిలోమీటర్లు పొడవున్న స్వర్ణముఖి వెంబడి గత వైసిపి హయాంలో భారీగా ఆక్రమణలు జరిగాయని వ్యాఖ్యానించారు. నదికి ఇరువైపులా భూములు కబ్జాచేసి అమ్మే శారని ఆరోపించారు. వంకలు, చెరువులను తప్పుడు పత్రాలు సృష్టించి దోచుకు న్నారన్నారు.గత వైసిపి పాలకమండలి ఐదేళ్ళలో తుడ నిధులు 270కోట్లు రూపాయలు ఎంపిడిఒ ఖాతాలకు మళ్ళించి దోచుకున్నారని పేర్కొన్నారు. 'ఆపరేషన్ స్వర్ణ' పేరుతో చేపడుతున్నప్రక్షాళన అభివృద్ధిపై,తుడ ఛైర్మన్‌గా వందరోజుల పరిపాలనపై సోమవారం ఉదయం ఛైర్మన్ సి.దివాకర్ రెడ్డి >>2



## విజయవాడ ట్రాఫిక్‌కు
# 'అస్త్రం' యాప్

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ వాసులునిత్యం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు చెక్‌ట్రాఫిక్ జామ్ పెట్టే దిశలో పోలీసు యంత్రాంగ చర్యలు చేపట్టింది. ట్రాఫిక్ చక్రంలో చిక్కుకున్నాక బయటకు వచ్చి వేరే మార్గంలో గమ్యస్థానం చేరాలన్నా సాధ్యంకాని పరిస్థితి. ఈ >>2

## ఎపి బార్ లైసెన్స్‌కు
# మరో నోటిఫికేషన్

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లాలో బార్ల కేటాయింపు తొలి దశ ముగిసింది. ఇటీవల నిర్వహించిన డ్రాలో అధికారులు మొత్తం 130 బార్లకు గాను 62 బార్లను కేటాయించారు. అధిక ఫీజులు, మద్యం దుకాణాలతో పోటీ కారణంగా తీసుకునేందుకు చాలా మంది వెనకడుగు వేశారు. కేవలం 62 బార్ల మాత్రమే లాటరీ ద్వారా డ్రా తీశారు. మద్యం వ్యాపారులు ఒకరితో ఒకరు చేతులు కలిపి సిండికేట్ అయ్యారు.దాంతో అనుకున్నంతగా బార్ లైసెన్స్ లాటరీ ప్రక్రియకు అనుకున్నంత స్పందన రాలేదు.గవర్నర్‌పేట కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డులోని ఒక హోటల్‌లో బార్ల మేనేజర్లు గతవారం సమావేశమై ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పోటీ చేయడం లాభ దాయకం కాదని వారు అంగీకరించారు. దీని కారణంగా 57 బార్లకు >>2

02-09pg2exHMNWJQE.qxd:02-09pg2exHMNWJQE.qxd 1/1/02 7:39 AM Page 1





సోమవారం గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజును మర్యాదపూర్వకంగా కలిసిన పోలీసు అధికారి

## పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు

**విజయనగరం, సెప్టెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారిని గోవా రాష్ట్ర గవర్నర్,ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు సోమవారం సందర్శించుకున్నారు. గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన అశోక్‌గజపతి, అమ్మవారిని సతీసమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అధికారులు అధికార లాంఛనాలతో స్వాగతం పలికారు. పూజారులు ప్రత్యేక ఆశీర్వచనం పలికి, అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం అశోక్ గజపతిరాజును పలువురు ఉన్నతాధికారులు కలిశారు.

# కేన్సర్ రహిత రాష్ట్రం చేస్తాం

>> వచ్చేదని, ఇక నుంచి కేజీహెచ్ లో ఆధునిక చికిత్సలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. కేజీహెచ్ తో పాటు రాష్ట్రంలోని కర్నూలులో కూడా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, దీనికిగాను కేంద్రం ఇప్పటికే నిధులు కూడా కేటా యించిందని వివరించారు. క్యాన్సర్ లక్షణాలున్న వారిని గుర్తించేందుకు తరలో ప్రత్యేక సర్వే చేస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ ఒక పెద్ద సవాలుగా మారిందని, 2022 ఐసీఎంఆర్ సర్వే ప్రకారం భారతదేశంలో 15 లక్షల కొత్త కేసులు నమోదయ్యాయని, 8.84 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని మంత్రి వెల్లడించారు. డబ్ల్యూ.హెచ్.వో. గణాంకాల (2022) ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 73వేల మంది క్యాన్సర్ బారిన పడ్డారని వివరించారు. దేశంలో రోజుకు 16వేల మంది క్యాన్సర్ వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని విచారం వ్యక్తం చేశారు. దీన్ని ఎదుర్కొనేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తరఫున క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేశామని, ప్రధాని మోదీ ఆధ్వర్యంలో కర్నూలులో సమగ్ర క్యాన్సర్ చికిత్సా కేంద్రం ఏర్పాటు చేసుందుకు గతంలో నిధులు కేటాయించామని ఉద్ఘాటించారు.

**క్యాన్సర్ వల్ల ముగ్గురు కుటుంబ సభ్యులను కోల్పోయాను:** క్యాన్సర్ మహమ్మారి వల్ల మా కుంటుంబంలో ముగ్గురు వ్యక్తులను కోల్పోయానని వైద్య కళాశాల సెంటినరీ భవనంలో వైద్య విద్యార్థులు, వైద్యులతో జరిగిన మీట్ గ్రీట్ సమావేశంలో మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. అమ్మ, సోదరుడు, అక్క వేరువేరు సమయాల్లో ప్రాణాలు విడిచారని వివరించారు. ఈ ఘటనలు నన్నెంతగానో కలచివేశాయని, అందుకే క్యాన్సర్ మహమ్మారిపై ప్రజా ప్రతినిధిగా పోరాటం చేస్తున్నాని అన్నారు. ఈ రంగంలో నిష్ణాతులను తయారు చేసుందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకెళ్తామని, వైద్యులు, సిబ్బందికి సర్వేపై ప్రత్యేక శిక్షణా తరగతుల్ని నిర్వహిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. అయితే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించటంలో క్యాన్సర్ను జయించటంలో వైద్యులు, విద్యార్థులు అంకితభావంతో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అలాగే వైద్యులు మైదాన ప్రాంతాలతో పాటు, గ్రామీణ, గిరిజన గ్రామాల్లో కూడా పని చేయడానికి సిద్ధంగా ఉండాలని హితవు పలికారు. రోజువారీ మార్పులు, ఆధునిక పరిజ్ఞానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, కొత్త విషయాలను నేర్చుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, విష్ణుకుమార్ రాజు, ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ వైద్య వృత్తి పవిత్రమని, ప్రజలకు నాణ్యమైన సేవ అందించడంలో అంకితభావం అవసరమని పేర్కొన్నారు.కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్ అప్పలరత్నం, ఆంకాలజీ విభాగం వైద్యాధికారులు పి. మాధురి, పవన్ కుమార్, పుష్ప, వైద్య కళాశాల పూర్వ విద్యార్థులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎపి బార్ లైసెన్స్‌కు మరో నోటిఫికేషన్

>>ఒక్కొక్కరే నాలుగేసి దరఖాస్తులు వేసి ఏకగ్రీవంగా పొందారు. అలాగే 5 బార్లకు మాత్రమే లాటరీ తీసి కేటాయించారు. బార్లను పొందిన మేనేజర్లు వెంటనే ప్రాథమిక రుసుములు చెల్లించాల్సి ఉంది. ఆదివారంతో గడువు ముగుస్తుండడంతో చాలా మంది వెంటనే డబ్బులు చెల్లించారు. అయితే 62 బార్లకు గాను 60 మంది ఒక్కొక్కరూ రూ.33 లక్షలు వరకు ప్రభుత్వానికి చెల్లించారు. బార్లు పొందిన వారు రూ.30 లక్షలు బ్యాంకు గ్యారంటీ ఇవ్వాల్సి ఉందని తెలిపారు. దీనికి ఇంకా 15 రోజులు మాత్రమే గడువు ఉండడంతో వాటిని సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.ఎన్టీఆర్ జిల్లాలో 55 బార్లకు ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. వీటికి మరోసారి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వనుంది. ఈ బార్లకు దరఖాస్తులు రాకపోవడంపై అధికారులు దృష్టి సారించారు.గత నెలాఖరులో నిర్వహించిన బార్ల కేటాయింపులో ఒక బార్‌కు రెండు మాత్రమే అప్లికేషన్‌లు రాగా ఒకే ఒక దరఖాస్తు వచ్చిన బార్లు 12 ఉన్నాయి. నిబంధనల ప్రకారం వీటికి లాటరీ తీయలేదు. వీటి కోసం దరఖాస్తుదారులకు మరికొంత గడువు ఇచ్చారు. రెండు దరఖాస్తులే వచ్చిన బార్‌కు మరో రెండు వచ్చాయి. దీంతో దీన్ని కేటాయించేందుకు మార్గం సుగమం అయింది. ఒకే దరఖాస్తు వచ్చిన మూడు బార్లకు కూడా నాలుగేసి దరఖాస్తులు రావడంతో వాటిని కూడా కేటాయిస్తారు. మిగిలిన 9 మందికి కూడా దరఖాస్తులు వస్తే వాటన్నింటినీ కేటాయిస్తామని అధికారులు ప్రకటించారు.

**ఆసక్తి చూపని వ్యాపారులు:** దీని ఫలితంగా సగానికి పైగా బార్లు తెరుచుకోవు. దీంతో లైసెన్స్ రూపంలో వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోతుంది.ఇకరాష్ట్రంలో నేటి నుంచి నూతన బార్ పాలసీ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ఉదయం 10.00 గంటల నుంచి అర్ధరాత్రి 12.00 గంటల వరకు బార్లు తెరచి ఉండనున్నాయి. ఈ విధానం సోమవారం నుంచి అంటే.. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. దీంతో దేశంలోని అన్ని ముఖ్య నగరాలలో దాదాపుగా ఇదే విధానం అమలు అవుతోంది. దాంతో ఆ యా నగరాల జాబితాలో ఆంధ్రప్రదేశ్ సైతం చేరినట్లు అయింది.

## విజయవాడ ట్రాఫిక్‌కు 'అస్త్రం' యాప్

>> ఇబ్బందులను తగ్గించేందుకు నగర పోలీసు కమిషనర్ రాజశేఖర్ బాబు ఏఐ ఆధారిత టెలిగ్రామ్ యాప్ ను రూపొందిస్తున్నారు. త్వరలో దీనిని లాంఛనంగా ప్రారంభించనున్నారు. విజయవాడలో రహదారులపై వాహనదారులకు కష్టాలు తప్పటం లేదు. రద్దీ సమయాల్లో రహదార్లపై ట్రాఫిక్ జామ్ తో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పెరిగిన ట్రాఫిక్ కు అనుగుణంగా రోడ్ల విస్తరణ జరగకపోవడం, రోడ్లపై చిరువ్యాపారులు షాపులు పెట్టడం, రోడ్లపైనే వాహనాలు పార్కింగ్ చేయడం వంటి సమస్యలతో విజయవాడ ప్రజలు నిత్యం నరకం చూస్తున్నారు. గంటల తరబడి ట్రాఫిక్‌లో ఇరుక్కొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చోదకుల కష్టాలను తీర్చేందుకు సిటీ పోలీసులు వినూత్న ప్రణాళికను సిద్ధం చేశారు. ఇప్పటివరకు పోలీసు సిబ్బంది మాత్రమే ఉపయోగిస్తున్న ఖిఅస్త్రంఖి అనే ఏఐ టూల్ ఇకపై పౌరులకూ యాప్ రూపంలో అందుబాటులోకి రానుంది.

# జిన్‌పింగ్ పంచ సూత్రాలు

>> జిన్‌పింగ్ తెలిపారు. మానవత్వ భవిష్యత్తు కోసం ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు ఆయన చెప్పారు. జిజిఐ ప్రతిపాదన కోసం ఆయన అయిదు సూత్రాలను తెలిపారు. సార్వభౌమ సమానత్వం కోసం కట్టుబడి ఉండాలన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. బహుళ జాతీయ వాతాన్ని అనుసరించాలన్నారు. ప్రజా కేంద్ర వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. వాస్తవమైన చర్యలను తీసుకోవడంపై ఫోకస్ పెట్టాలని జిన్‌పింగ్ అన్నారు. గ్లోబల్ గవర్నెన్స్ అంశంలో చైనా చేసిన ప్రతిపాదనకు రష్యా మద్దతు తెలిపింది. పక్షపాతం లేనటువంటి ప్రపంచ సుపరిపాలనా వ్యవస్థను రూపొందించే అంశంలో చైనాకు అండగా నిలవనున్నట్లు రష్యా చెప్పింది. ఈ ప్రయత్నంలో చైనాకు సహకరించనున్నట్లు పుతిన్ తెలిపారు. ఎస్‌సీవో సమావేశాలకు ప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరయ్యారని, దీని ఆధారంగా అందరికీ నిజమైన ఆసక్తి ఉన్నట్లు అర్థమవుతోందని పుతిన్ పేర్కొన్నారు. 2001లో ఎస్‌సీవో ఏర్పాటు తర్వాత యురేసియన్ దేశాల్లో శాంతి, సామరస్యం వెల్లువిరిసిందన్నారు. గ్లోబల్ గవర్నెన్స్ వ్యవస్థ ఏర్పాటులో ఎస్‌సీవో ముఖ్య భూమిక పోషిస్తుందని ఆశిస్తున్నట్లు పుతిన్ తెలిపారు.

**భారత్‌ను దుమ్మెత్తిపోసిన ట్రంప్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్‌తో తమ దేశ వాణిజ్య సంబంధాల నేపథ్యంలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం 'ఏకపక్ష విపత్తు'గా మారిందని ఆయన సోమవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా కంపెనీలపై భారత్ అత్యధిక సుంకాలు విధిస్తుండడం, రష్యా నుంచి చమురు, ఆయుధాలు కొనుగోలు చేయడం వంటి అంశాలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనాలోని తియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లతో భారత ప్రధాని నరేంద్ర మోడీ సమావేశమైన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్ వేదికగా ఆయం భారత్‌పై విరుచుకుపడ్డారు. దశాబ్దాలుగా ఇలాంటి ఒక వైపు వాణిజ్యం కొనసాగుతోందని ట్రంప్ ఆరోపించారు. భారత్ మనకు భారీగా సరుకులు అమ్ముతుంది, కానీ మనం వారికి చాలా తక్కువగా విక్రయిస్తున్నాం. ఇది పూర్తిగా ఒకవైపు బంధం అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలను భారత్ విధిస్తోందని, దీనివల్ల అమెరికా కంపెనీలు భారత మార్కెట్‌లో నిలదొక్కుకోలేకపోతున్నాయని ఆయన విమర్శించారు. అమెరికా నుంచి కాకుండా రష్యా నుంచి భారత్ తన చమురు, సైనిక అవసరాలను తీర్చుకోవడంపై కూడా ట్రంప్ మండిపడ్డారు.

# అఫ్ఘాన్‌లో తీవ్ర భూకంపం

>> 3000 మందికిపైగా గాయపడ్డారని తాలిబన్ ప్రభుత్వం ప్రకటించింది. భూకంపం ప్రభావం కునార్ ప్రావిన్స్‌లో అత్యధికంగా ఉన్నది. మృతుల్లో 610 మంది ఈ ప్రావిన్స్‌కు చెందినవారే ఉన్నారు. నంగర్హార్ ప్రావిన్స్‌లో 12 మంది ఉన్నారని అధికారులు తెలిపారు. ఎనిమిది కిలోమీటర్ల లోతున కేంద్రీకృతం అయి ఉంది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటలప్రాంతంలో భూకంపం సంభవించినట్లు అధికారులు తెలిపారు. ఎక్కువగా కునార్‌ప్రావిన్స్‌కే అపారనష్టం వాటిల్లింది. భూకంపం ధాటికి పలు గ్రామాల్లోని ఇండ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్డక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్ఫారీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. విపత్తు ధాటికి కునార్, నోరిస్థాన్, నంగర్హార్ ప్రావిన్సులు తీవ్రంగా నష్టపోయాయన్నారు. ఇండ్లు కూలిపోవడంతో పలు కుటుంబాలు వీధిన పడ్డాయని చెప్పారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర గాయాలపాలై ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉందని, కునార్ ప్రజలకు సహాయం అవసరమని వెల్లడించారు. ప్రతి ఐదు నిమిషాలకు ఒకరు చొప్పున బాధితులు దవాఖానలో చేరుతున్నారని డాక్టర్ ములాదాద్ తెలిపారు. ఆయన కునార్ ప్రావిన్స్ రాజధాని అసదాబాద్‌లో ఉన్న ప్రావిన్సియల్ దవాఖానలో సేవలు అందిస్తున్నారు. ఇప్పటివరకు మహిళలు, చిన్నారులు సహా 188 మంది క్షతగాత్రులు దవాఖానలో చేరారరని వెల్లడించారు. ఇలాంటి పరిస్థితిని గతంలో తామెప్పుడూ చూడలేదని, హాస్పిటల్‌లో అత్యవసర పరిస్థితి విధించామని తెలిపారు. ప్రస్తుతం భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని అధికారులు తెలిపారు. కాగా, గతేడాది అఫ్ఘానిస్థాన్‌లో వరుసగా సంభవించిన భారీ భూకంపాల వల్ల 1000 మందికిపైగా మరణించారు.

**అఫ్ఘాన్‌ను అన్నివిధాలా ఆదుకుంటాం: మోడీ:** తీవ్రస్థాయి భూకంపంతో అన్నివిధాలా నష్టపోయిన అఫ్ఘానిస్తాన్‌ను ఆదుకుంటామని ప్రధానిమోడీ స్పష్టంచేసారు. 800 మందికిపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. విపత్తులో కుటుంబసభ్యులు, సన్నిహితులను కోల్పోయిన వారికి శక్తినివ్వాలని, గాయపడిన వారు సత్వరమే కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. భూకంపధాటికి తీవ్రంగా నష్టపోయిన అఫ్ఘాన్‌కు అనినక్రాల మానవతాసాయం అందించి ఆదేశాన్ని ఆదుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు.

**వందలమంది మృతి ఎంతో కలిచివేసింది...క్రికెటర్ రహ్మనుల్లా:** భూకంపం కారణంగా తమ దేశంలో



భూకంపం ధాటికి కుప్పకూలిన ఇళ్లు

వందలమంది మరణించినట్లు వార్త తెలిసి తాను చలించిపోయానని క్రికెటర్ రహ్మనుల్లా గుర్బాజ్ పోస్టుపెట్టారు. బాధితులకుటుంబాల కోసం ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. గాయపడిన వారు సత్వరమే కోలుకోవాలని ఆకాక్షించారు. క్షతగాత్రులకు సత్వర సాయం అందించేందుకు ప్రభుత్వ ప్రైవేటు రంగాలు ముందుకురావాలని ఆయన కోరారు.

## వారం - వర్జ్యం

02-09-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
దశమి రా.3.51
మూల రా.9.47
వర్జ్యం : ఉ.7.54-ఉ.9.35
దు.ఉ.8.24-9.14, 2) రా.11.19-12.09
శుభసమయం:ఉ.6.15-7.00, సా.4.30-5.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఇంటాబయటా అనుకూల వాతావరణం నెలకొంటుంది. నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**వృషభం:** ఉద్యోగులు పదోన్నతులు పొందుతారు. అనుకోని ఆహ్వానాలు అందుకుంటారు.

**మిథునం:** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**సింహం:**భూములు, ఇల్లు కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి. భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కన్య :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. ఋణాలు తీరుస్తారు.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. చర్చా గోష్ఠులలో పాల్గొంటారు.

**వృశ్చికం:**సకుటుంబంగా వివాహాది శుభకార్యాలకు హాజరవుతారు. బంధువుల కలయిక.

**ధనుస్సు:** ఎక్కువ అనుకూల వాతావరణం నెలకొని ఉండటం ఆనందానికి కారణం అవుతుంది.

**మకరం:** ఉద్యోగంలో నూతన బాధ్యతలు స్వీకరిస్తారు. ఇంటా బయట ప్రోత్సాహం.

**కుంభం:**ఇంటి యందు జరిగే శుభకార్యాలలో స్వల్ప విభేదాలు తలెత్తే సూచన.

**మీనం :** ముఖ్య విషయాలలో పెద్దల సలహాలు తీసుకుంటారు. క్రీడారంగం యందు ఆసక్తి కలిగియుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వ్యవసాయ పంపుసెట్లకు సౌరవిద్యుత్తు

>> రూ.3.17 చొప్పున గుత్తేదారులు కోట్ చేశారు. ప్రస్తుతం ఆ కనెక్షన్లకు ఉచిత విద్యుత్ పథకం కింద ప్రభుత్వం రాయితీగా చెల్లించే మొత్తంతో పోలిస్తే మినీ సౌర ప్రాజెక్టుల ద్వారా వచ్చే విద్యుత్ తీసుకోవడం వల్ల ప్రతీ సంవత్సరం రూ.81 కోట్లు ఆదా అవుతుందని అధికారులు లెక్కించారు.

పీపీఏ వ్యవధిలో 25 సంవత్సరాల్లో రూ.2,035 కోట్లు ఆదా అవుతుందని అంచనా. మూడు డిస్కంలలోనూ కలిపి 1,162.80 మెగా వాట్ల విద్యుత్ అందుబాటులోకి రానుంది. రెండో దశ ప్రాజెక్టును 2026 నుంచి కేంద్రం అమలు చేయనుంది. వీటి ద్వారా 2027- 28 నుంచి విద్యుత్ అందుబాటులోకి రానుందని వెల్లడించారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందం అమలులో ఉండే 25 సంవత్సరాల్లో సుమారు రూ.6,351 కోట్లు ఆదా అవుతుందని అధికారులు లెక్కలు తేల్చారు. ఈ ప్రాజెక్టు ప్రతిపాదనను అధికారులు కేంద్రానికి పంపించారు. ఫీడర్ స్థాయిలో మినీ సౌర ప్రాజెక్టుల ఏర్పాటు వల్ల విద్యుత్ పంపిణీ, సరఫరా, టెక్నాలజీ నష్టాలు భారీగా తగ్గుతాయని వారు తెలుపుతున్నారుపీఎం కుసుమ్ కింద మొదటిదశలో 3 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు సరిపడా విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. దీని కోసం 1185 మెగావాట్ల ప్రాజెక్టుల ఏర్పాటుకు డీపీఆర్‌లను కేంద్రానికి సర్కార్ పంపింది. తర్వాత మరో 2 లక్షల కనెక్షన్లకు సరిపడా ప్రాజెక్టులకు అనుమతి తీసుకోవాలన్నది ప్రభుత్వ ఆలోచన. దశలవారీగా 3725 మెగావాట్ల మేర మినీ సౌర విద్యుత్ ప్రాజెక్టులు అందుబాటులోకి తేవాలని సర్కార్ భావిస్తోంది. మొదటిదశలో ప్రతిపాదించిన ప్రాజెక్టుల ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియ చేపట్టింది. ఈ పథకం కింద ఏర్పాటు చేసే ప్రాజెక్టులకు కేంద్రం మెగావాట్‌కు రూ.1.04 కోట్లు రాయితీ కింద అందించనుంది.

## హైడ్రా తరహాలో ఆపరేషన్ 'స్వర్ణ'

>> కార్యాలయంలో మీడియాప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై, గత తుడ పాలకమండలి దోపిడీ, అక్రమాలపై వ్యాఖ్యలు చేశారు. తుడ ఛైర్మన్‌గా వందరోజుల్లో అనేక సంస్కరణలు చేపట్టానన్నారు. ఎన్నోఏళ్ళుగా పరిష్కారంకాని తిరుపతి రూరల్ శెట్టిపల్లి భూములకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందన్నారు. అక్కడ ప్లాట్ యజమానులకు 50-50నిష్పత్తిలో ,రైతులకు 30-70 నిష్పత్తిలో పంపకాలు జరుగుతాయన్నారు. తుడ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా దాదాపు 850మంది పంచాయతి కార్యదర్శులకు, మండల ఎంపిడిఒలకు తుడ లేఔట్స్ అప్రూవల్ భవనాలు అనుమతులపై శిక్షణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని సగర్వంగా తెలిపారు. ఇప్పుడు ఆపరేషన్ స్వర్ణ పేరుతో నదిని ప్రక్షాళన చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు.ఈ సత్‌కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు, రాష్ట్రమంత్రి నారాలోకేశ్, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ సహకారం అందించడం సంతోషకరమన్నారు. రెండు పుణ్యక్షేత్ర పట్టణాల మధ్య ఉన్న పవిత్రస్వర్ణముఖినది పరిరక్షణకు చర్యలు తీసుకుం టున్నామన్నారు. గత వైసిపి నేతలు స్వర్ణముఖి బఫర్‌జోన్‌కూడా పట్టించుకోకుండా కబ్జాచేశారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా నదిని అభివృద్ధిచేయడానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ ప్రణాళికలతో డ్రోన్ల ద్వారా నదిపై సమగ్ర సర్వేచేసి నదికి ఇరువైపులా అక్రమకట్టడాలు, కబ్జాలను తొలగిస్తామని, ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని దివాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. నది బఫర్‌జోన్‌లో స్థలాలు విక్రయించనవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. గత వైసిపి నేతల పాపంతోనే స్వర్ణముఖికి కష్టాలు వచ్చాయన్నారు. తుడ,నగరపాలిక ,ఇరిగేషన్‌శాఖల అధికారులతో కమిటీ వేసి ఆక్రమణలను తొలగిస్తామని తుడ ఛైర్మన్ ప్రకటన చేశారు. తుడ నిధులతో 40కోట్ల రూపాయలతో తుమ్మలగుంటలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ కట్టారని,ఆ నిధులు పూర్తిగా వ్యర్థం అయ్యాయన్నారు. గత ఐదేళ్ళలో తుడలో జరిగిన నిధుల అక్రమాలపై విజిలెన్స్ విచారణ పూర్తయిందని,ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన మద్యం స్కామ్‌లో తుడ వాహనాలు వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. తుడలో జిరాక్స్‌కాపీల వద్దనుండి విమాన టిక్కెట్లు, వాహనాలు వినియోగం అంతా కుంభకోణమేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం తుడను నాశనం చేసిందని, ఒక్కపైసా కూడా నిధులు లేదన్నారు. ప్రభుత్వం నుండి నిధులు ఆశించకుండా తుడ స్వయంప్రతిపత్తిగా నిధుల సమీకరణకు ప్రయత్నాలు చేస్తున్నామని, తిరుపతి నగరంలో స్టార్ హోటళ్ళ నిర్మాణాలకు అనుమతులిచ్చామని దివాకర్‌రెడ్డి చెప్పారు. తిరుపతిలో పెట్టుబడులు పెట్టమని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. సూరప్పకశంలో తుడ ప్లాట్ల ధరలు తగ్గించి అమ్మకానికి వేలం నిర్వ హిస్తున్నామని ఛైర్మన్ చెప్పారు. తుడను రాబోయే రోజుల్లో మరింతగా అభివృద్ధిచేసేందుకు కృషి చేస్తున్నట్లు దివాకర్‌రెడ్డి తెలిపారు.



సోమవారం బోయినపల్లిలో లబ్ధిదారుని ఇంటి వద్ద పింఛను అందిస్తున్న సిఎం చంద్రబాబు

# ప్రజారోగ్యానికి 'సంజీవని'

>>మీదుగా కోదూరుకు నీళ్లు తీసుకెళ్తాం. రాజంపేటలో వ్యవసాయం తగ్గింది.తాను సీఎంగా బాధ్యత స్వీకరించి నేటికి 30సంవత్సరాలు అయిందని, ఈరోజు రాజంపేటలో ప్రజల మధ్యన గడపడం జీవితంలో మర్చిపోనని పేర్కొన్నారు. రాజంపేట అభివృద్ధి బాధ్యత తనదేనన్నారు. ఉద్యానపంటలు పెరిగాయి. ప్రపంచంలోనే రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. మొన్నటివరకు సిద్ధం.. సిద్ధం.. అని వైసీపీ నేతలు ఎగిరిపడ్డారు.అసెంబ్లీకి వచ్చేందుకు, అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? మొన్న జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలపై చర్చకు సిద్ధమా? వివేకా హత్య, కోడికత్తి డ్రామా, గులకరాయి నాటకాలపై చర్చకు సిద్ధమా. అసెంబ్లీకి రండి ఏ విషయమైనా తేల్చుకుందాం అంటూ సీఎం సవాల్ విసిరారు. అంతరం పి4 పథకం కింద దత్తత తీసుకున్న వారిని అభినందించి జ్ఞాపికలతో సత్కరించారు. అంతకుముందు రాజంపేట మండల పర్యటనకు వచ్చిన సీఎంకు హెలీపాడ్ వద్ద రాష్ట్ర మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,బీసీ జనార్దన్ రెడ్డి, అసెంబ్లీ ఇన్చార్జి జగన్మోహన్ రాజు, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి, రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమర వెంకట నర్సయ్య, రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త జనసేన నేత ఎల్లటూరు శ్రీనివాసరాజు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి తదితరులు స్వాగతం పలికారు.

## తొలి ఐబిఎం క్వాంటం కంప్యూటర్

>>గేళ్ల పాటు ఏడాదికి 365 గంటల ఫ్రీ కంప్యూటింగ్ టైమ్‌ను ప్రభుత్వానికి కేటాయించనుంది ఐబీఎం సంస్థ. ప్రభుత్వ సంస్థలు, విద్య పరమైన అంశాలకుగానూ ఈ కంప్యూటింగ్ టైమ్‌ను కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. విట్ యూనివర్సిటీ క్యాంపస్‌లో రూ.6 కోట్ల వ్యయంతో మరో చిన్న క్వాంటం కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనుంది బెంగుళూరుకు చెందిన స్టార్టప్ సంస్థ క్యూపై ఏఐ. ఈ మేరకు ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఐపిఎస్ సంజయ్‌కి 3 రోజుల ఎసిబి కస్టడీ

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** పలు నేరాల్లో నిందితునిగా ఉన్న ఐపిఎస్ అధికారి సంజయ్‌ను 3 రోజుల ఏసీబీ కస్టడీకి ఏసీబీ కోర్టు అనుమతించింది.సంజయ్‌పై నేరాభియోగాల రీత్యా ఆయన వెంటనే ఏసీబీ కోర్టులో లొంగిపోవాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.ఈ క్రమంలో ఆయన ఇటీవల విజయవాడ ఏసీబీ కోర్టులో లొంగిపోయారు.ఆయనకు ఏసీబి కోర్టు రెండు వారాలు రిమాండ్ విధించింది.ఈ క్రమంలో ఆయనను కస్టడీ అప్పగించాలని విచారణాధికారులు ఏసీబీ కోర్టును కోరారు.

### ప్రభుత్వ రహదారుల్లో నడపకపోతే మోటారు వాహనాల

# పన్ను చెల్లించక్కర్లేదు : సుప్రీం కోర్టు కీలక తీర్పు

**విజయవాడ.సెప్టెంరు 1,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ మోటారు వెహికల్ ట్యాక్సేషన్ చట్టం-1963 కింద మోటారు వాహనాల పన్నుపై సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువరించింది. పబ్లిక్ ప్లేసెస్ (ప్రభుత్వ మౌలిక సదుపాయాలైన)రహదారులు,జాతీయరహదారులు)లో వాహనాం నడపకుండా కేవలం ప్రైవేటు స్థలాలకు పరిమితమైతే సదరు వాహన యజమాని పన్ను చెల్లించనక్కర్లేదని పేర్కొంది.ఆంధ్రప్రదేశ్ లోని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్(ఆర్‌ఐఎన్‌ఎల్)కు రవాణా సేవలు అందిస్తున్న సంస్థకు సంబంధించిన కేసిది.ఇందులో సదరు సంస్థ ఆర్‌ఎన్‌ఎల్ స్థలంలోనే వాహనాలను నడుపుతున్నామని, పబ్లిక్ పే ్లసెస్‌లో వినియోగించడం లేదని, కాబట్టి మోటారు వాహనాల పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని సంబంధిత ఆంధ్రప్రదేశ్ అధికారులను కోరింది. అనంతరం కేసు ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు చేరింది. పబ్లిక్ ప్లేసెస్‌లో వాహనాలు నడపడం లేదన్న సంస్థ వాదనతో న్యాయస్థానం కూడ ఏకీభవించింది. సంస్థ కట్టిన రూ.22,71,700 పన్నును తిరిగి చెల్లించాలని ఆదేశించింది. దీంతో అధికారులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు.సర్వోన్నత న్యాయస్థానం కూడ హైకోర్టు తీర్పుతో ఏకీభవించింది. ప్రభుత్వ స్థలాల్లో వాహనాన్ని నడపకపోతే,ఆ కాలానికి సదరు వాహన యజమానిపై మోటారు వాహనాల పన్ను భారం మోపడం సరికాదంది. రోడ్లు,జాతీయ రహదారులు తదితర మౌలిక సదుపాయాలు వాడుకుంటేనే పన్ను చెల్లించాలని జస్టిస్ మనోజ్ మిశ్ర,జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఏపీ మోటార్ వెహికల్ ట్యాక్సేషన్ చట్టం 1963 లోని పబ్లిక్ ప్లేసెస్‌ను నిర్వచించే నిబంధన 3ను ఉటంకిస్తూ ఈ పదాన్ని ఆలోచించే చట్టంలో ఉంచారని ధర్మాసనం తెలిపింది.

## సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్

### 10న అనంతపురంలో మహాసభ

### రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి



**అనంతపురం, సెప్టెంబరు 1 ప్రభాత వార్త బ్యూరో :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అవుతున్నాయని, హామీ ఇవ్వకున్నా మత్స్యకార భరోసా పథకాన్ని అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పయ్యా వుల కేశవ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు విజయవంతం అవుతున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఆధ్వ ర్యంలో ఈనెల పదో తేదీన అనంతపురంలో పెద్ద బహిరంగ సభలో నిర్వహి స్తున్నట్లు, ఈ సభకు రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజర వుతున్నట్లు ఆయన వెల్లడించారు. సోమవారం అనంతపురంలోని రహదారుల భవనాలు శాఖ అతిథి గృహంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నాయకులతో పదో తేదీ నిర్వహించబోయే సభ, ఇతర ఏర్పాట్ల గురించి సమీక్ష జరిగింది. సమీక్ష తర్వాత అనంతపురం జిల్లా ఇన్చార్జి టీజీ భరత్ , ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ విలేకరులతో మాట్లా డుతూ గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం నుంచి రాష్ట్రం కొలుకుంటుంది ప్రజలు తెలివైన నిర్ణయం తీసుకొని కూటమిని గెలిపించడమే ఇందుకు కారణం అన్నారు. రాష్ట్రంలో పింఛన్‌లు గత ప్రభుత్వంలో 42 లక్షల మందికి ఇస్తుంటే మేము 62 లక్షలకి ఇస్తున్నాం అని వెల్లడించారు. అనంతపురంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన జరిగే మహాసభ అనంతపురం లో రాంనగర్ 80 ఫీట్ రోడ్ ఎక్స్టెన్షన్లో జిఎంఆర్ ఇంద్రప్రస్తా వద్ద జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మంత్రి సవిత, ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బికె పార్థసారథి, ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, పరిటాల సునీత, సురేంద్రబాబు, గుమ్మనూరు జయరాం, కందికుంట వెంకటప్రసాద్, దగ్గుబాటి ప్రసాద్ ,టిడిపి జిల్లా నేతలు వెంకట శివుడు యాదవ్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పరిటాల శ్రీరామ్, జనసేన జిల్లా అధ్యక్షులు అయిన అహుడా చైర్మన్ టీసీ వరుణ్, బిజెపి జిల్లా నేతలు సంధింటి శ్రీనివాసులు, తదితర కూటమి నేతలు పాల్గొన్నారు.

02-09Pg3exHMNWJQEV.qxd:02-09Pg3exHMNWJQEV.qxd 1/1/02 7:17 AM Page 1



# ఏడుకొండలస్వామికి సాలకట్ల బ్రహ్మోత్సవాలు - 23న అంకురార్పణ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఈ ఏడాది సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మాత్రమే నిర్వహిస్తున్నారు. ఏడుకొండలస్వామికి ప్రతిరోజూ అనేక రకాల సేవలు, కైంకర్యాలు జరుగుతుంటాయి. వీటిల్లో సంవత్సరానికోసారి జరిగే తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత వుంది. సాక్షాత్తు బ్రహ్మదేవుడే కలియుగానికి విచ్చేసి దేవదేవునికి ఉత్సవాలు నిర్వహిస్తాడని ప్రతీతి. భక్తులు కూడా లక్షలాదిమంది ఈ తొమ్మిదిరోజులు తిరుమలలోనే వుండి తమ ఇష్టదైవం వాహన సేవల్లో పాల్గొంటూ ముక్తికోసం తపిస్తుంటారు. కన్యా మాసం (భాద్రపదంలో) సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 24వతేదీ నుండి అక్టోబర్ 2వతేద వరకు జరిపించేలా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి, ఆగమ నలహామండలి, అర్చకులు నిర్ణయించారు. సాలకట్ల బ్రహ్మోత్సవాలకు 23వతేదీ మంగళవారం సాయంత్రం అంకురార్పణం, 24న బుధవారం సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు.. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు అరంభమవుతుంది. తొలివాహనసేవగా 24వతేదీ రాత్రి పెద్దశేషవాహన సేవ ,అదేరోజురాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. వాహనసేవల్లో తొలిరోజు రాత్రి పెద్దశేషవాహనం, ఐదవరోజు రాత్రి గరుడవాహనం, 29న స్వర్ణరథం, అక్టోబర్ 2న చక్రస్నానం ప్రధాన ఘట్టాలు



| తేదీ | ఉదయం | రాత్రి |
|---|---|---|
| 24 బుధవారం | ధ్వజారోహణం | పెద్దశేషవాహనం |
| 25 గురువారం | చిన్నశేషవాహనం | హంస వాహనం |
| 26 శుక్రవారం | సింహవాహనం | ముత్యపుపందిరివాహనం |
| 27 శనివారం | కల్పవృక్షవాహనం | సర్వభూపాలవాహనం |
| 28 ఆదివారం | మోహనీఅవతారం | గరుడవాహనం |
| 29 సోమవారం | హనుమంతవాహనం, | స్వర్ణరథం గజవాహనం |
| 30 మంగళవారం | సూర్యప్రభవాహనం | చంద్రప్రభ వాహనం |
| అక్టోబర్ 1 బుధవారం | రథోత్సవం | అశ్వవాహనం |
| 2 గురువారం | పల్లకీ ఉత్సవం, | చక్రస్నానం ధ్వజావరోహణం |

## ఆంధ్ర ప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్డీఏ)

లెనిన్ సెంటర్, గవర్నరుపేట్, విజయవాడ - 520002

### నోటీసు

ఫైల్ నెంబర్: MAU61-DPOAMRV(OTH)/39/2025-DP:

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టం 2014 నందు సెక్షన్ 39(1) మరియు 41(3) అధికారముల ప్రకారం, విజయవాడలో ఉన్న APCRDA కార్యాలయం, ప్రస్తుతం ఈ క్రింది గౌరవనీయులైన ఎన్. జి. టి. కి సంబంధించి పర్యావరణ క్లియరెన్స్, సి. ఎఫ్. ఇ. యొక్క షరతులను క్యాపిటల్ సిటీ ఉప చట్టాలలో చేర్చాలని ప్రతిపాదించింది. ప్రతిపాదిత ఈ ప్రకటన పబ్లిష్ అయిన తేదీ నుండి 30 రోజుల వ్యవధిలోగా ఏవైనా అభ్యంతరాలు/సూచనలు ఉన్న వ్యక్తులు లేదా సంస్థలు వాటిని రాతపూర్వకంగా క్రింది చిరునామాకు పంపవచ్చు:కమిషనర్, APCRDA, లెనిన్ సెంటర్, గవర్నర్ పేట్, విజయవాడ - 520002. అభ్యంతరాలు లేదా సూచనలు పంపే వారు వారి పేరు, చిరునామా, టెలిఫోన్/ఫ్యాక్స్ నంబరు మరియు ఈమెయిల్ చిరునామా తప్పనిసరిగా ఇవ్వాలి. సంప్రదించడానికి అవసరమైన వివరాలు లేకపోతే, అభ్యంతరాలు లేదా సూచనలు పరిగణనలోకి తీసుకోబడవు. ఈ క్రింది వివరములు క్యాపిటల్ సిటీ ఉప చట్టాలలో చేర్చాలని ప్రతిపాదించిడమైనది.

**పర్యావరణ క్లియరెన్స్ పరిస్థితి-:**

| పరిమితి | పరిస్థితి | అమరావతి క్యాపిటల్ సిటీ జోనింగ్ రెగ్యులేషన్లకు ప్రతిపాదిత సవరణ |
|---|---|---|
| నీటి నిర్వహణ | ఇసీ యొక్క షరతు 6-ప్రతిపాదకుడు వర్షపునీటి సేకరణ నిర్మాణాల నిర్మాణాన్ని నిర్ధారించాలి మరియు ఆ ప్రాంతంలో భారీ వర్షాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా వర్షపునీటి నిల్వ మరియు వినియోగ వ్యవస్థను ప్రోత్సహించాలి. AP-CRDA & CA యొక్క ఉప చట్టాలలో చేర్చడం ద్వారా ప్రతిపాదకులు వీటిని తప్పనిసరి చేస్తారు. | రూల్ 606 (1) AP బిల్డింగ్ రూల్స్ 2017 తో సర్దుబాటు చేయండి. రూల్ 606 (1) ను ఈ క్రింది విధంగా చదవవచ్చు "1. జల వనరులు, రైల్వేలు, విద్యుత్ లైన్లు, విమానాశ్రయం, చమురు/గ్యాస్ పైప్లైన్లు, వారసత్వ నిర్మాణాలు, మతపరమైన నిర్మాణాలు మరియు ఈఐఏ నోటిఫికేషన్ సమీపంలో అభివృద్ధి కార్య కలాపాలను పరిమితం చేస్తూ ఎన్జీటీ జారీ చేసిన అన్ని ప్రస్తుత చట్టాలు/నియమాలు మరియు ఆదేశాలు అన్ని జోన్లలో అనుసరించబడతాయి, ఉదాహరణకు ఎ) వర్షపునీటి సేకరణ నిర్మాణం వినియోగం మరియు ప్లాట్ పరిమాణంతో సంబంధం లేకుండా అన్ని భవనాలకు అందించ బడుతుంది. G.O.Ms. No.119, dt: 28/03/2017 మరియు దాని ఉప-తదుపరి సవరణల ద్వారా జారీ చేయబడిన AP బిల్డింగ్ రూల్స్, 2017 ను చూడండి. బి) ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి మరియు చెట్ల చట్టం, 2002 లోని నిబంధనలు వర్తించే చోట అటువంటి సైట్లు మరియు పథకాలలో పాటించబడతాయి. సి)రాజధాని నగరం మరియు AGC ప్రాంతంలో అభివృద్ధి అనుమతి దరఖాస్తులు IGBC/ECBC/GRIHA/EDGE నిబంధనలకు అనుగుణంగా ఉండాలి, ఇది శక్తి సామర్థ్యం, వనరులను సముచితంగా వినియోగించుకోవడంలో సహాయపడుతుంది మరియు MAU61-DPOAMRV(OTH)/39/2025-DP I/4275324/2025 స్థిరమైన పునరుత్పాదక శక్తిని ప్రోత్సహిస్తుంది. దీనికి సంబంధించి ఒక సర్టిఫికెట్ దరఖాస్తు సమర్పణ సమయంలో సర్టిఫైడ్ నిపుణుడి నుండి అధికారానికి సమర్పించబడుతుంది. d) 200 చదరపు మీటర్లు మరియు అంతకంటే ఎక్కువ వర్షపాతం ఉన్న ప్లాట్లోని అన్ని నివాస, వాణిజ్య, సంస్థాగత అభివృద్ధి. పునర్వినియోగం కోసం నీటి నిల్వ ట్యాంకులు, G.O.Ms.No.119, dt:28/03/2017 ద్వారా జారీ చేయబడిన AP భవన నియమాలు, 2017 మరియు దాని తదుపరి సవరణలను చూడండి. రోజుకు కనీసం 15,000 లీటర్లు మరియు అంతకంటే ఎక్కువ నీటిని విడుదల చేసే అన్ని భవనాలు లేదా 25 నివాస యూనిట్లు మరియు అంతకంటే ఎక్కువ ఉన్న ప్రాంగణాలు వ్యర్థ జలాల రీసైక్లింగ్ వ్యవస్థను కలిగి ఉండాలి. రీసైకిల్ చేసిన నీటిని ఉద్యానవన ప్రయోజనాల కోసం మరియు ఫ్లషింగ్ ప్రయోజనాల కోసం ఉపయోగించాలి. దీనికి సంబంధించి ఒక సర్టిఫికెట్ను ఎంప్యానెల్డ్ సర్టిఫైడ్ నిపుణుడు సమర్పించాలి. |
| | EC యొక్క 8వ నిబంధన - ప్రతిపాదకుడు తక్కువ ప్రవాహ ప్లంబింగ్ను ప్రోత్సహించాలి సమర్థ వంతమైన ఫిక్చర్లు, సెన్సార్లు, ఆటో వాల్వ్లు, పీడనాన్ని తగ్గించే పరికరాలు టాయిలెట్లు, కుళాయిలు ఎరేటర్లు మరియు నీటిని సంరక్షించడానికి షవర్ హెడ్లు ఇవి. ప్రతిపాదకుడు ఈ మార్గదర్శకాలను బైలాస్లో చేర్చాలి. | నియమం 606 (2) కు జోడించు: NBC మరియు AP భవన నియమాలతో సమ్మతి నియమం 606 (2) ని ఇలా చదవవచ్చు "2. ఈ నిబంధనలలో చేర్చబడని భవనం అవశ్యకతలు మరియు ప్రమాణాలు ఆంధ్ర ప్రదేశ్ వన నియమాలు, 2017 ద్వారా నిర్వహించబడతాయి మరియు జాతీయ భవన నియమావళికి అనుగుణంగా ఉండాలి. "3. డెవలపర్ వాష్ బేసిన్ కుళాయిలు, బాత్ మరియు ఇతర కుళాయిలు, షవర్ హెడ్లు మొదలైన వాటిలో తక్కువ ప్రవాహ ప్లంబింగ్ సమర్థవంతమైన ఫిక్చర్లు,సెన్సార్లు,పీడనం తగ్గించేవి స్థాపించాలి. ఈ విషయంలో సర్టిఫికెట్ను ఎంప్యానెల్డ్ సర్టిఫైడ్ నిపుణుడు సమర్పించాలి. |
| గాలి & శక్తి | EC యొక్క షరతు 11 - ప్రతిపాదకుడు DG సెట్లు MoEF & CC ద్వారా పర్యావరణం (రక్షణ) నియమాలలో సూచించబడిన శబ్దం మరియు ఉద్గార నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలి. | నియమం 606: EP నిబంధనల ప్రకారం MoEFCC నిబంధనలకు కట్టుబడి ఉండటం ఇన్కార్పొరేషన్ నియమం 606.10ని ఈ క్రింది విధంగా చదవవచ్చు "DG సెట్లు ఇన్స్టాల్ చేయబడినవి పర్యావరణంలో (రక్షణ) నియమాలు లో MoEF & CC సూచించిన శబ్దం మరియు ఉద్గార నిబంధనలకు అనుగుణంగా ఉండాలి. OC కోసం దరఖాస్తు చేస్తున్నప్పుడు GoI యొక్క అధీకృత ఏజెన్సీలచే ఆమోదించబడిన DG సెట్లను సమర్పించాలి. |
| | EC యొక్క షరతు 13 - ప్రతిపాదకుడు అన్ని భవనాల ద్వారా సౌర ఫలకాలను ఏర్పాటు చేయాలని నిర్ధారించుకోవాలి, దీని కోసం పైకప్పు పైభాగంలో కనీసం 1/3 వంతు కేటాయించాలి. ఇది సౌర హీటర్ల సంస్థాపనకు అదనంగా ఉంటుంది. ప్రతిపాదకుడు ఈ మార్గదర్శకాలను ఉప-చట్టాలలో చేర్చాలి. | నియమం 606: EP నిబంధనల ప్రకారం MoEFCC నిబంధనలకు కట్టుబడి ఉండటం ఇన్కార్పొరేషన్ నియమం 606.11ని ఈ క్రింది విధంగా చదవవచ్చు "సోలార్హీటర్ల సంస్థాపనతో పాటు భవనాల పైకప్పులో కనీసం 1/3 వంతు కేటాయించడం ద్వారా డెవలపర్ సౌర ప్యానెల్లను ఇన్స్టాల్ చేయాలి" అనేది 300 చదరపు మీటర్ల కంటే తక్కువ విస్తీర్ణంలో ఉన్న వ్యక్తిగత నివాస భవనాలు తప్ప అన్ని భవనాలకు తప్పనిసరి. |
| | EC యొక్క షరతు 14 – ప్రతిపాదకుడు శక్తి సామర్థ్య మార్గదర్శకాలను (శక్తి పరిరక్షణ నిర్మాణ కోడ్) చేర్చాలి. అన్ని మూలధన సముదాయాలు, వాణిజ్య, సంస్థాగత మరియు ప్రధాన నివాస సముదాయాలు గ్రీన్ భవన భావనలను అనుసరించి నిర్మించాలి మరియు శక్తి సామర్థ్యం, తక్కువ కార్బన్ పాదముద్ర, వనరుల పరిరక్షణ మొదలైన వాటిని నిర్ధారించాలి. ప్రతిపాదకుడు శక్తి యొక్క అన్ని పెద్ద వినియోగదారులు పునరుత్పాదక శక్తి ద్వారా వారి డిమాండ్లో ఎక్కువ భాగాన్ని తీర్చాలని మరియు శిలాజ ఇంధనాల వాడకాన్ని నివారించాలని నిర్ధారించుకోవాలి; ప్రతిపాదకుడు వీటిని ఉప-చట్టాలలో చేర్చాలి. | నియమం 606(1)లో ప్రతిపాదించబడిన సవరణ మరియు ఈ క్రింది విధంగా చదవబడింది "CC మరియు AGC ప్రాంతంలోని అభివృద్ధి అనుమతి దరఖాస్తులు IGBC/ECBC/GRIHA/EDGE ని పాటించాలి ఇది శక్తి సామర్థ్యంసామర్థ్యం, వనరుల యొక్క వాంఛనీయ వినియోగం మరియు స్థిరమైన పునరుత్పాదక శక్తిని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. భవన నిర్మాణ అనుమతిని ఆమోదించే సమయంలో ధృవీకరించబడిన నిపుణుడి నుండి ఈ విషయంలో ఒక సర్టిఫికెట్ను అధికారానికి సమర్పించాలి." నియమం 606: MoEF పై యాష్ నోటిఫికేషన్లకు అనుగుణంగా నిర్మాణం. ఈ విషయంలో దరఖాస్తుదారుడు OC సమయంలో దరఖాస్తుదారుడు దీనికి సంబంధించిన సర్టిఫికెట్ను సమర్పించాలి |
| ఘన వ్యర్థాలు | EC యొక్క షరతు 20 ప్రతిపాదకుడు ఫ్లై యాష్ను ఉపయోగించాలని నిర్ధారించుకోవాలి. నిర్మాణ ప్రయోజనాల కోసం ఫ్లై యాష్ ఇటుకలు, PPC సిమెంట్, కాంక్రీట్ మొదలైన వాటితో సహా లోతట్టు ప్రాంతాలు, రోడ్డు కట్టలను సమం చేయడం / పునరుద్ధరించడం, వరదలు పడిన ప్రాంతాలలో ప్లాట్ఫారమ్లను పెంచడం మరియు ఫ్లై యాష్ ఆధారిత ఉత్పత్తులను ఉపయోగించడం వంటివి ఫ్లై యాష్కు అనుగుణంగా ఉండాలి. పర్యావరణం (రక్షణ) చట్టం కింద MoEF జారీ చేసిన నోటిఫికేషన్. ప్రతిపాదకుడు నిర్మాణ సంస్థలు బై-చట్టాలలో ఫ్లై యాష్ వాడకాన్ని చేర్చాలి. | నియమం 606: MoEF పై యాష్ నోటిఫికేషన్లకు అనుగుణంగా నిర్మాణం. ఈ విషయంలో దరఖాస్తు దారుడు OC సమయంలో దరఖాస్తుదారుడు దీనికి సంబంధించిన సర్టిఫికెట్ను సమర్పించాలి. |
| జీవావరణ శాస్త్రం & వారసత్వం | EC యొక్క షరతు 13 - అమరావతి రాజధాని నగరం మరియు చుట్టుపక్కల ఉన్న అన్ని పురావస్తు, సాంస్కృతిక మరియు పర్యావరణపరంగా సున్నితమైన ప్రాంతాలు (అనగా నదీముఖద్వారాలు, మడ అడవులు, రాతి తీరాలు, గుహలు మొదలైనవి) తగినంతగా రక్షించబడి సంరక్షించబడాలి. ఉండవల్లి గుహల రక్షణ కోసం ప్రతిపాదకుడు తగిన చర్యలు తీసుకోవాలి. ASI నిబంధనల ప్రకారం ఉండవల్లి గుహల చుట్టూ 100 నుండి 300 మీటర్ల వరకు అభివృద్ధి కార్యకలాపాలు లేని జోన్గా ప్రతిపాదకుడు ప్రకటించాలి. | నియమం 606: ASI నోటిఫికేషన్ AMASR చట్టం కింద సమ్మతి విలీన నియమం 606.13 ను ఈ క్రింది విధంగా చదవవచ్చు పురాతన స్మారక చిహ్నాలు మరియు పురావస్తు ప్రదేశాలు మరియు అవశేషాలు చట్టం, 1958 కు విరుద్ధంగా ఎటువంటి అభివృద్ధి కార్యకలాపాలు జరగకూడదు |
| | EC యొక్క షరతు 15 & 26 - గ్రీన్ బెల్టుల అభివృద్ధి, గ్రీన్ కారిడార్లు, అవెన్యూ ప్లాంటేషన్లు మొదలైనవి బహుళ ఉపయోగాలు కలిగిన స్థానిక జాతులతో మాత్రమే చేయాలి మరియు నాటకంస్థానిక జాతుల వైవిధ్యాన్ని ప్రభావితం చేయకూడదు మరియు కార్బన్ నిల్వలను పెంచడానికి సహాయపడుతుంది రోడ్ల పక్కన మరియు బహిరంగ ప్రదేశాలలో లోతుగా పాతుకుపోయిన పెద్ద ఆకులను నాటడం వాయు కాలుష్య కారకాలను సింక్లుగా పనిచేసేలా అభివృద్ధి చేయాలి. | నియమం 606: తోటల పెంపకం పచ్చదనంపై APCRDA సలహా కమిటీ మార్గదర్శకాల ప్రకారం లక్షణాలు ఇన్కార్పొరేషన్ నియమం 606.14 ను ఈ క్రింది విధంగా చదవవచ్చు "పచ్చదనంపై APCRDA సలహా కమిటీ మార్గదర్శకాల ప్రకారం డెవలపర్లు బహిరంగ ప్రదేశాలలో స్థానిక మరియు లోతుగా పాతుకుపోయిన చెట్లతో పచ్చదనాన్ని అభివృద్ధి చేయాలి. |
| విపత్తు నిర్వహణ | EC యొక్క షరతు 2 - ప్రతిపాదకుడు నగరం యొక్క స్థానం (క్లాస్ III భూకంప జోన్) ను పరిగణనలోకి తీసుకొని భూకంప ప్రతిస్పందన నిర్వహణ ప్రణాళికను సిద్ధం చేయాలి. ప్రతిపాదకుడు ఉప-చట్టాలలో (సైస్మిక్ జోన్ III) భవనాల నిర్మాణ రూపకల్పన అవసరాలను చేర్చాలి | నియమం 606: రాజధాని నగర జోన్ను భూకంప నిరోధక జోన్ IIIగా పరిగణించడం నిర్మాణ విశ్లేషణ. నియమం 606.4ని ఇలా చదవవచ్చు "భవనం మరియు నిర్మాణాలు భూకంప నిరోధకతకు అనుగుణంగా రూపొందించబడాలి రాజధాని నగరాన్ని భూకంప నిరోధక జోన్ III మరియు గాలి భారంగా పరిగణించాలి. నిర్మాణ ఇంజనీర్ ఇచ్చిన నిర్మాణ స్థిరత్వ ధృవీకరణ పత్రం భవనాలను భూకంపం మరియు గాలి భారాలకు నిరోధకతను కలిగి ఉండేలా చేయడానికి భవనాల రూపకల్పన మరియు నిర్మాణంలో నిబంధనలను పాటించారని పేర్కొనాలి (వర్తించే నిర్మాణాల విషయంలో)". |
| నిర్మాణం దశ యంత్రాలు | EC యొక్క షరతు 2 - ప్రతిపాదకుడు నిర్మాణ దశలో కాలుష్య సమస్యలను తగ్గించడానికి కట్టుబడి ఉన్న విధంగా కింద ఉపశమన చర్యలను నిర్ధారించాలి. పేర్చబడిన లేదా రవాణా చేయబడిన అన్ని వదులుగా ఉన్న పదార్థాలకు టార్పాలిన్లు వంటి తగిన కవరింగ్ అందించాలి. దుమ్ము ఉత్పత్తి అయ్యే అవకాశం ఉన్న ప్రదేశంలో నీటిని చల్లాలి. ఈ పరికరాల నుండి వాయు ఉద్గారాలు డిజైన్ స్పెసిఫికేషన్లలో నిర్వహించబడేలా నిర్మాణ పరికరాలను క్రమం తప్పకుండా నిర్వహించాలి మరియు సర్వీస్ చేయాలి. యంత్రాలపై ఇన్సులేటింగ్ క్యాప్లు మరియు శబ్ద మూలం నుండి నిష్క్రమణ వద్ద సహాయాలు. కంప్రెసర్లు, జనరేటర్ మొదలైన పని ప్రదేశాలను చుట్టడానికి సన్నని రబ్బరు / సీసం షీట్ వంటి డంపింగ్ పదార్థాలను ఉపయోగించడం. ఇన్లెట్ మరియు అవుట్లెట్ మఫ్లర్లను అందించాలి. ఇయర్మఫ్లు కార్మికులకు అందించాలి మరియు కార్మికులు వాటిని ఉపయోగించుకునేలా చేయాలి. రాత్రి సమయంలో శబ్దం కలిగించే కార్యకలాపాలను సాధ్యమైనంత వరకు పరిమితం చేయాలి, దీనివల్ల కార్మికులపై మరియు పొరుగువారిపై పర్యావరణ ప్రభావం తక్కువగా ఉంటుంది | నియమం 606: పర్యావరణ నిర్వహణ చర్యలు నియమం 606.15 ని ఇలా చదవవచ్చు నిర్మాణ దశలో కాలుష్యాన్ని డెవలపర్ తగ్గించాలి ధూళి అణచివేత మరియు పలాయన ఉద్గార నియంత్రణ చర్యలు, శబ్ద నియంత్రణ అడ్డంకులను ఉపయోగించి చర్యలు, మఫ్లర్లు, నీటి కాలుష్య నియంత్రణ తాత్కాలిక మురుగునీటి శుద్ధి కోసం STP లను ఏర్పాటు చేయడం ద్వారా చర్యలు కార్మిక శిబిరం మరియు బురద నుండి అధీకృత సౌకర్యం వద్ద పారవేయడం, సంబంధిత నిర్వహణ నియమాల ప్రకారం ఘన వ్యర్థాల నిర్వహణ మరియు నీటిని అధీకృత సౌకర్యాలకు అప్పగించడం, భద్రత మరియు సైట్లోని కార్మికులకు ప్రాథమిక సౌకర్యాల కోసం పని-నిర్దిష్ట PPE అనుసరించి, పూర్తి చేసిన ధృవీకరణ పత్రంతో పాటు ఆధారాలతో నివేదించాలి. దీనికి సంబంధించి ఒక సర్టిఫికెట్ను ఎంపానెల్డ్ సర్టిఫైడ్ పునుడు సమర్పించాలి. |
| జనరల్ EC షరతులు | EC యొక్క సాధారణ షరతు 2 - పర్యావరణ సమస్యల ఉల్లంఘనకు ప్రతిపాదకుడు ఉప-చట్టాలు/ నిబంధనలలో శిక్షా నిబంధనను చేర్చాలి. అన్ని వాటాదారులలో నిరంతర పర్యావరణ అవగాహనను నిర్ధారించడానికి ప్రతిపాదకుడు సరైన అంతర్ దృష్టి యంత్రాంగాన్ని కూడా సృష్టించాలి. | నియమం 606: EC వయొలేషన్లకు చట్టపరమైన అమలు సామర్థ్యం నియమం 606.17 ను క్రింది విధంగా చదవవచ్చు పర్యావరణ పరిస్థితులను ఉల్లంఘించినందుకు శిక్షా నిబంధనలు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేయబడకపోవడానికి దారితీస్తుంది |

**నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ షరతులు**

| పరామితి | NGT షరతు | ప్రతిపాదిత సవరణ |
|---|---|---|
| ఘన వ్యర్థాలు | షరతు సంఖ్య 5: ప్రతిపాదిత నిర్మాణాలలోని అన్ని బల్క్ మున్సిపల్ ఘన వ్యర్థాల జనరేటర్లు, నివాస మరియు నివాసేతర నిర్మాణాలు, తప్పనిసరిగా వ్యర్థాలను మూలం వద్దే వేరు చేసి, ప్రాంగణంలో కంపోస్టింగ్ లేదా బయో-మీథనేషన్ ద్వారా మొత్తం బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను ప్రాసెస్ చేయాలి. | నియమం 606: ఘన వ్యర్థాల నిర్వహణ బల్క్ జనరేటర్ల ద్వారా నియమం 606.16 ని ఇలా చదవవచ్చు బల్క్ జనరేటర్లు (రోజుకు 100 కిలోల ఉత్పత్తి చేసేవి) - వాణిజ్య సముదాయాలు, సంస్థలు మరియు నివాస సముదాయాలు 50 కుటుంబాలు ప్రాంగణంలో ప్రాసెస్ చేయడానికి తగిన సేంద్రీయ వ్యర్థాల ప్రాసెసింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలి |
| **CFE షరతులు** | | |
| ద్యూయల్ ప్లంబింగ్ వ్యవస్థ | షరతు సంఖ్య 4: ద్యూయల్ ప్లంబింగ్ వ్యవస్థను అవలంబించాలి మరియు మంచినీటిని నిల్వ చేయడానికి మరియు శుద్ధి చేసిన వ్యర్థ జలాలను నిల్వ చేయడానికి ప్రత్యేక ట్యాంకులు అందించాలి. | నియమం 606: ద్వంద్వ ప్లంబింగ్ వ్యవస్థ నియమం 606.18ని ఇలా చదవవచ్చు 50 నివాస యూనిట్లు, సంస్థాగత మరియు వాణిజ్య ప్రాజెక్టులు కలిగిన అన్ని నివాస భవనాలలో ద్వంద్వ ప్లంబింగ్ మంచినీరు మరియు శుద్ధి చేసిన వ్యర్థ జలాల సరఫరా కోసం వ్యవస్థను డెవలపర్ ప్రత్యేక నిల్వ ట్యాంకులతో పాటు ఏర్పాటు చేయాలి. డెవలపర్ NBC నిబంధనలు మరియు CPHEEO మాన్యువల్ ప్రకారం ద్వంద్వ ప్లంబింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి |
| గృహ నీటి నియోగాన్ని అంచనా వేయడానికి మరియు ఫ్లషింగ్ కోసం ప్రత్యేక మీటర్లు | షరతు నెం.6: గృహ మరియు ఫ్లషింగ్ ప్రయోజనాల కోసం ఉపయోగించే నీటి పరిమాణాన్ని అంచనా వేయడానికి అవసరమైన పైప్లైన్తో ప్రత్యేక మీటర్లు అందించబడతాయి. | నియమం 606.18(i)ని ఇలా చదవవచ్చు గృహ మరియు ఫ్లషింగ్ ప్రయోజనాల కోసం నీటి వినియోగాన్ని అంచనా వేయడానికి ద్వంద్వ ప్లంబింగ్ వ్యవస్థలో ఫ్లో మీటర్లను ఏర్పాటు చేయాలి. |
| మురుగు నీటి శుద్ధి పునర్వి నియోగం నిబంధనలు | షరతు సంఖ్య 8: ఆన్సైట్ మురుగునీటి శుద్ధి వ్యవస్థలు పునర్వినియోగ నిబంధనలకు అనుగుణంగా తాజా CPHEEO నిబంధనల ప్రకారం శుద్ధిని నిర్ధారించాలి మరియు శుద్ధి చేయబడిన వ్యర్థ జలాలను ప్రాంగణంలోనే తిరిగి ఉపయోగించాలి. | నియమం 606.18 (ii)ని ఇలా చదవవచ్చు స్థాపించబడిన అన్ని STPలు తాజా CPHEEO పునర్వినియోగ నిబంధనలకు అనుగుణంగా తగిన ద్వితీయ మరియు తృతీయ శుద్ధి వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. శుద్ధి చేయబడిన వ్యర్థ నీటిని ప్రాంగణంలో ఫ్లషింగ్, ఉద్యానవనం మరియు ఇతర ప్రయోజనాల కోసం తిరిగి ఉపయోగించాలి. |
| టాప్ నేల సంరక్షణ | షరతు సంఖ్య 20: నిర్మాణ కార్యకలాపాల సమయంలో తవ్విన అన్ని పై మట్టిని ప్రాజెక్ట్ సైట్లోని ఉద్యానవన/ప్రకృతి దృశ్యం అభివృద్ధిలో ఉపయోగించడానికి నిల్వ చేయాలి. | నియమం 606: పైన నేల సంరక్షణ నియమం 606.19 ని ఈ క్రింది విధంగా చదవవచ్చు డెవలపర్ పై మట్టిని 30 సెం.మీ లోతు వరకు సంరక్షించి, తోటపని ప్రయోజనాల కోసం తిరిగి ఉపయోగించుకోవాలి. దరఖాస్తుదారు సమర్పించిన సమయంలో దరఖాస్తుదారు నుండి ఒక సర్టిఫికేట్ సమర్పించాలి |
| సందర్శకుల వాహనాల పార్కింగ్ | షరతు సంఖ్య 49: ప్రతిపాదకుడు సందర్శకుల వాహనాలకు తగినంత పార్కింగ్ స్థలాన్ని అందించాలి. | షరతు సంఖ్య 49: ప్రతిపాదకుడు సందర్శకుల వాహనాలకు తగినంత పార్కింగ్ స్థలాన్ని అందించాలి. |

Sd/- **కమీషనర్, ఏ.పి.సి.ఆర్.డి.ఏ.**, విజయవాడ.

## లోక కళ్యాణానికి వినాయక హోమాలు-పూజలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

లోక కళ్యాణార్థం ప్రతి ఏడాది ఇక్కడి బేరివారి మండపం వద్ద నిర్వహించే వినాయక చవితి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వినాయక హోమాలు సోమవారం భక్తి శ్రద్దలతో నిర్వహించారు. రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు, వాజీ శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కోలా ఆనంద్ కుమార్ సారథ్యంలో ఇక్కడ భారీ ఎత్తున నవగ్రహ హోమాల్ని ఏర్పాటు చేశారు. 1994 నుంచి ఇక్కడి బేరివారి మండపం వద్ద హోమాలు నిర్వహించటం ఆనవాయితి. పంటలకు నిలయమైన జిల్లాలోని తూర్పు మండలాల్లో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు పండాలని గాదులు నిండాలని, ప్రజలు అభివృద్ధి పథంలో నడవాలని హోమాలు నిర్వహించినట్లు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, కోలా ఆనంద్ కుమార్ వివరించారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి బేరి వారి మండపం వద్ద భారీ ఎత్తున రెండు హోమ గుండాలను ఏర్పాటు చేసి వేదపండితులు పర్యవేక్షణలో ప్రత్యేకంగా రప్పించిన వేదపండితుల వేదఘోషతో పట్టణం దద్దరిల్లింది. హోమాల పొగతో పునీతమైంది. ఈ ప్రాంతాల్లో ఓ వైపు వర్షాభావం మరో వైపు రైతులకు గిట్టుబాటు ధరల్లేక తల్లడిల్లుతున్నారు. ఈ పరిస్థితిల్లో ప్రకృతిని పూజించటమే శరణ్యంగా హోమాలు నిర్వహిస్తున్నారు. సాధారణంగా వర్షాల కోసం శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వరుణ జపం నిర్వహించటం ఆనవాయితీ. సాంప్రదాయబద్దంగా ఈ జపాన్ని నిర్వహించటం మృత్యుంజయ ఆలయం వద్ద అభిషేకం నిర్వహిస్తే వర్షాలుసమృద్ధిగా కురుస్తాయనే నమ్మకం ఈ ప్రాంతాల్లో ఉంది. సోమవారం పట్టణ నడిబొడ్డులోని బేరివారి మండపం వద్ద వినాయక హోమాల్ని నిర్వహించారు. వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు, హోమాలు జరిపి వినాయకుని ప్రార్థించారు. రాష్ట్ర బిజెపి నాయకుడు కోలా ఆనంద్ సారథ్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు బిజెపి నాయకులు కార్యకర్తలతో పాటు కూటమి నాయకులు సహకరించారు. పట్టణ ప్రముఖులు హాజరై వినాయకుని ప్రార్థించారు. ఉదయం నుంచి హోమాలు నిర్వహించి మధ్యాహ్నం పూర్ణాహుతి గావించారు. నిలువెత్తు వినాయకునికి పూజలు జరిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు, తెలుగుదేశం నాయకులు విజయకుమార్, దుర్గా ప్రసాద్ బిజెపి నాయకులు పట్టణ ప్రముఖులు హాజరయ్యారు. వినాయక హోమాల సందర్భంగా బేరివారి మండపం వద్ద కోలా ఆనంద్ సారథ్యంలో భారీ ఎత్తున సహాపంక్తి భోజనాల్ని ఏర్పాటు చేశారు. వేలాది మందికి ఇక్కడ భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు ట్రాఫిక్‌ను మధ్యాహ్నం వరకు వివంసి సర్కిల్ నుంచి అనుమతించలేదు.

ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించటంలో పట్టణ సిఐడి.గోపి, ట్రాపిక్ నిర్వాహకులు వారి సహాచరులు పర్యవేక్షించారు.

పట్టణంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ప్రతిరోజూ అన్నదానాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం 150 చోట్ల నిమజ్జనం కార్యక్రమాలు జరిపారు.

తెలుగుగంగ కాలువలో నిమజ్జనానికి సంబంధించి సిఐలు నాగార్జున్‌రెడ్డి, తిమ్మయ్య, డి.గోపిలు ప్రణాళికా బద్ధంగా వ్యవహారించారు.


BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డిఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా" మరియు "ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(08-10-25) అక్కయ్యపాలెం జీఎల్; PI90SGL13040063, 13075299, 13181375, 13209284, 13394299. అనకపల్లి భార్గవి ప్లాజా జీఎల్: PBV8SGL12851211, 12879964, 12912650, 13040643, 13169663, 13159200, 13161805, 13160365, 13344117, 13370295, 13387859. అనంతపుర్ కల్యాణ్‌దుర్గ్ రోడ్ I; PIV9SGL12909280, 13229396, 13270710, 13292384. అనంతపుర్ సుభాష్ రోడ్ I; PGA7SGL12601431, 12860782, 12859890, 12939330, 12936017, 12996536, 13158520, 13162316, 13181590, 13253418, 13246075, 13272637, 13356650. బద్వేల్ ఫోర్ రోడ్ సర్కల్ I; PJU6SGL12490693, 13031877, 13343050. బొబ్బిలి పెద్ద బజార్ మైన్ రోడ్ I; PKI4SGL12906083, 13068162, 13268882, 13269366. చిరాల సంత బజార్ I; PEJ9SGL13058146, 13179683, 13254450. డాబాగార్డెన్స్ జీఎల్; PI55SGL13299516. (09-10-25) ద్వారకానగర్ జీఎల్; PI52SGL12898394, 12954574, 13016941, 13066305, 13104983, 13104573, 13165249, 13258391, 13300295, 13290595, 13315917, 13325245, 13353854. ఏలూరు వసంత్ మహల్ స్ట్రీట్ జీఎల్; PEG8SGL13347830. గుడివాడ విజీఎల్; P563SGL13337796. గూడూర్; P5N7GOL5498224, 11077555. గుంటూర్ అరుండేల్ పేట్ జీఎల్; PEK1SGL13344997. హెచ్‌బీ కాలోనీ జీఎల్; PI58SGL12852671, 13162467, 13210345, 13311269. హిందూపూర్ లక్ష్మి ఎన్‌క్లేవ్ జీఎల్; PEG4SGL12932577, 12960028, 12951259, 12998117, 13012179, 13035476, 13101846, 13182913, 13225217, 13321570. జంగారెడ్డిగూడెమ్ ఏలూరు మైన్ రోడ్ జీఎల్; PGH1SGL13010784, 13143850, 13289348, 13392092. కదిరి ఎన్‌టీఆర్ సర్కల్ I; PIW8SGL12859767, 13159411, 13167173, 13338781, 13363840, 13370520, 13370276. (10-10-25) కాకినాడ జగన్నాయిక్‌పూర్ జీఎల్; PBW1SGL13034276, 13128283. కంచర పాలెం జీఎల్; PI54SGL12912628, 12910063, 12955734, 12987786, 13141503, 13158353, 13272750, 13288398, 13379798. కాశీబుగ్గ కేటీ రోడ్ జీఎల్; PEG5SGL12646890, 12833220, 12892596. కొత్తపేట గుంటూర్; P73FSGL12853276, 13031588, 13229816. కూర్మన్నపాలెం జీఎల్; PI57SGL12908622, 13083048, 13093596, 13126417, 13116525, 13116243, 13281039, 13335379, 13355859, 13362350. కర్నూల్ గాంధీ నగర్ జీఎల్; PBW2SGL13208313, 13255371. మదనపల్లె ఎన్‌టీఆర్ సర్కల్ I; PEG6SGL11857664, 12961411, 12979701, 13000344, 13000536, 13068931, 13068448, 13167442, 13181826, 13257462, 13259250, 13296645, 13335311. మధురవాడ జీఎల్; PI93SGL13076828, 13145850, 13211270. (13-10-25): మర్రిపాలెం జీఎల్; PI94SGL12970477. నంద్యాల్ శ్రీనివాస్ నగర్ జీఎల్; PEO1SGL13000476, 13206190, 13229880, 13374245. నరసారావుపేట్ అరుండేల్ పేట్ జీఎల్; PEO2SGL13190099, 13288322, 13369931. నర్సీపట్నం మైన్ రోడ్ I; PIW7SGL12941386, 13063733, 13117207, 13249680. నెల్లూర్ బీజీఎల్; P468SGL13158528, 13157677, 13321695. నెల్లూర్ జీఎల్; P19ISGL12859085, 12932978, 13076797, 13391950. నెల్లూర్ స్టోన్‌హౌస్‌పేట్ జీఎల్; PXB4SGL12939992, 12974312, 13084664, 13085954, 13315207, 13358061. నెల్లూర్ వేదయపాలెం జీఎల్; PXB5SGL12430358, 12430770, 12953871, 12994794, 13123172, 13124676, 13270526. కొత్త గాజువాక జీఎల్; PI53SGL12889537, 12890462, 13098964, 13122964, 13122657, 13135230, 13162415, 13225195, 13345111. (14-10-25) పాత గాజువాక జీఎల్; PB47SGL13059359, 13159002, 13185919, 13357745. ఒంగోలె కర్నూల్ రోడ్ జీఎల్; PEJ8SGL11930110, 12853886, 12873178, 12890373, 12896817, 13054126, 13096076, 13158045, 13177588, 13182919, 13257286, 13354160, 13373376. పెద్దవాల్తైర్ జీఎల్; PI56SGL12936985, 13029094, 13103190, 13205441, 13360660, 13389584. పెందుర్తి జీఎల్; PI92SGL12861205, 12872567, 12870809, 12881330, 12936970, 12928070, 13228340, 13313358, 13370402. పీలేరు కడప రోడ్ జీఎల్; PEG3SGL12374557, 12382044, 12673275, 12669504, 12875942. రైల్వే కోడూరు నేతాజీ రోడ్ జీఎల్; PGC5SGL12853957, 12853457, 12870542, 12890785, 12904880, 13029368, 13026007, 13080783, 13093926, 13100529, 13205535, 13200980, 13229649, 13249427, 13248907, 13290823, 13313798. రాజమండ్రి దేవీ చౌక్ జీఎల్; PBW3SGL13145020. రవీంద్ర నగర్ జీఎల్; PI95SGL12889910, 12911642, 12993672, 12997703, 13122837, 13161230, 13189940, 13294690, 13374456. (15-10-25) రాయచోటి బంగ్లో రోడ్ జీఎల్; PBW4SGL12663024, 12716834, 12834504, 12970338, 12996691, 12994769, 13041762, 13057275, 13073201, 13073150, 13183016, 13225529, 13296202, 13324548, 13341902, 13360848, 13372849, 13371472. శ్రీకాకుళం రాము లక్ష్మణ జీఎల్; PBW5SGL13205070, 13361051. శ్రీకాళహస్తి మైన్ రోడ్ I; PGC6SGL12854963, 12874090, 12932440, 13268081, 13359762, 13395358. శృంగవరపు కోట కస్పా వీధి జీఎల్; PBW6SGL12547455, 13095248. సూళ్లూర్‌పేట పాండు రంగ స్ట్రీట్ జీఎల్; PBW7SGL12855012, 12853789, 12977183, 13010450, 13038918, 13064298, 13073455, 13159573, 13318625, 13317193, 13317766, 13314321, 13353780, 13360925. తాడిపత్రి కృష్ణ పురం జీఎల్; PBW8SGL12940338, 12933578, 12949647, 12978201, 12979614, 12992748, 13059273, 13097622, 13124359, 13138500, 13143074, 13186858, 13182734, 13271578, 13377692. తణుకు వేలుపురు రోడ్; PLH8SGL13014776, 13158164. తగరపువలస భీమిలి రోడ్ I; PIW6SGL13107045. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్; PMB8SGL12804645. (16-10-25) తిరుపతి బీజీఎల్; P442SGL12960389, 13018377, 13117979, 13185582, 13205702, 13206791, 13206184, 13207079, 13206470. తిరుపతి లీలమహల్ జీఎల్; PNB1SGL12853666, 12928975, 12980860. తిరుపతి ఆర్‌సీ రోడ్ జీఎల్; PNB2SGL13123747. తిరుపతి తిలక్ రోడ్ జీఎల్; PMB9SGL12909940. తుని సినిమా రోడ్ జీఎల్; PBW9SGL12914315, 13191276. విజయవాడ అజిత్ సింహ్ నగర్ జీఎల్; PLB9SGL12856541, 12872565, 12935412, 13097905, 13189156, 13238095, 13235799, 13271079. విజయవాడ భవానీపురం జీఎల్; PMB1SGL12898331, 12898875, 12958332, 12958299, 13036877, 13062021, 13093782, 13227566, 13280197. విజయవాడ ఎలూరు రోడ్ జీఎల్; PMB2SGL12794290. విజయవాడ గవర్నర్‌పేట్ జీఎల్; PMB7SGL13254171. (17-10-25) విజయవాడ ఇబ్రాహింపట్నం జీఎల్; PMB6SGL12853932, 12858228, 12906067, 12939225, 12931843, 12949652, 13012405, 13105218, 13237365. విజయవాడ లబ్బిపేట్ జీఎల్; PGA8SGL12860336, 12888128, 13100517, 13156704, 13279639, 13274608, 13271182, 13369177. విజయవాడ వన్ టౌన్ జీఎల్; PMB3SGL12868502, 12914314, 13077702, 13184505, 13253672. విజయవాడ రామవరపాడు జీఎల్; PMB5SGL13097094. విజయవాడ సత్యనారాయణపురం జీఎల్; PMB4SGL12780406, 12956171, 12972068, 13142489, 13163807, 13163330, 13238094. వైజాగ్ బీజీఎల్; P408SGL12858104, 12857728. వైజాగ్ గోపాల్పట్నం జీఎల్; PB91SGL12529939, 12552004, 12609386, 12689404, 12879067, 13035689, 13093507, 13122397, 13166540, 13187084, 13187526, 13278941, 13341300, 13394388. విజయనగరం ఏ జీ రోడ్ జీఎల్; PBX1SGL12876766, 13138303, 13192903, 13214871, 13215527, 13236265, 13295983, 13317944, 13317807, 13318192, 13316528, 13316842, 13317392, 13335062, 13374039. విజయనగరం ఎంజీ రోడ్ జీఎల్; PCZ4SGL12892579, 12990234, 13063406, 13086183, 13246581, 13316357.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

02-09pg6exHMNWJQEP.qxdo/p:02-09pg6exHMNWJQEP.qxd 1/1/02 7:40 AM Page 1





ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న చంద్రబాబు

# సీఎంగా చంద్రబాబుకు 30 యేళ్లు

## మూడు దశాబ్దాల క్రితం తొలిసారి ఉమ్మడి ఏపికి సీఎంగా ప్రమాణం చేసిన వైనం - దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖుల అభినందనలు

**విజయవాడ, సెప్టెంబరు 1, ప్రభాత వార్త ప్రతినిధి:** ఏ పీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికి ముప్పై ఏళ్ల పూర్తయ్యాయి. ఈ సందర్భంగా చంద్రబాబుకి దేశ వ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, దేశవ్యాప్తంగా ప్రజలు, నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 30 ఏళ్ల క్రితం సీఎంగా చంద్రబాబు నాయుడు తొలి సారి ప్రమాణ స్వీకారం చేస్తున్న ఫొటో ఇది అంటూ "ఎక్స్" వేదికగా పోస్టుచేసారు. దీన్ని కేవలం ఫొటోగానే చూడకూడదు.. ఇదొక చరిత్ర. తెలుగు ప్రజల తలరాతలను మార్చిన అద్భుత ఘట్టమని వ్యాఖ్యానించారు. తెలుగు జాతి ఖ్యాతి దశదిశలా ప్రపంచం మొత్తం వ్యాప్తి చెందడానికి కారణ భూతమైన మహత్తర సన్నివేశం. నాయకుడంటే అధికారాన్ని అనుభవించే వాడు కాదన్నారు.ముందుండి నడిపించే వాడని నిరూపించిన సందర్భం అన్నారు.ఈ 30 ఏళ్లల్లో చంద్రబాబు గారు ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు. నాలుగు సార్లు సీఎం అయ్యారన్నారు. 3 సార్లు ప్రతిపక్ష నేతగా వ్యవహరించారన్నారు. 30 ఏళ్ల ప్రస్థానంలో ఆయన రాజకీయాల పైనే కాదు... తెలుగు రాష్ట్రాల ప్రజలపై చెరగని ముద్ర వేశారు. ఐటీ విప్లవం తెచ్చినా, విద్యుత్ సంస్కరణలు చేసినా ప్రజల కోసమేనన్నారు. డ్రిప్ ఇరిగేషన్ తెచ్చినా, హంద్రీ నీవా వంటి ప్రాజెక్టులు చేపట్టినా... ప్రజల కోసమేనన్నారు. టెక్నాలజీ గురించి మాట్లాడేది ప్రజల కోసమే... టెక్నాలజీని ప్రభుత్వ శాఖలతో అనుసంధానం చేసేది ప్రజల కోసమే. 30 ఏళ్ల క్రితం చంద్రబాబు గారు తొలిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టి ఉమ్మడి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు కొత్త లుక్ తెచ్చారు. రాజధాని ప్రాంతాన్ని కేవలం నగరంగా చూడకుండా... రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి గ్రోత్ ఇంజన్ లా మార్చారు. ఇప్పుడు అదే తరహాలో విభజిత రాష్ట్రానికి సారథ్యం వహిస్తున్నారు.పాలనా అంటే పెత్తనం కాదు... పోషణ అని చెప్పిన దార్శనికుడు చంద్రబాబు అన్నారు. కుటుంబ పోషణ కోసం ఇంటి పెద్ద ఎలా కష్టపడతాడో... రాష్ట్రం కోసం చంద్రబాబు గారు అదే విధంగా కష్టపడ్డారు... పడుతున్నారు. 30 ఏళ్లుగా ఆయన అడుగులో అడుగు వేస్తూ ఆయన మార్గాన్ని ఆచరిస్తున్నా. చంద్రబాబు గారు ప్రతి రోజూ కొత్తగా కన్పిస్తారు. కొత్త ఆలోచనలతో వస్తారు... కొత్త ఆవిష్కరణలతో నిర్ణయాలు తీసకుంటారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. 70 ఏళ్లు దాటినా... చంద్రబాబు గారు చేసే ఆలోచనలు నిత్య నూతనం... సదా ఆచరణీయమని మంత్రులు సత్యకుమార్ యాదవ్,వంగలపూడి అనిత,.సవిత,బీసీ జనార్దన్‌రెడ్డి,మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,వాసంశెట్టి సుభాష్,కొల్లు రవీంద్ర,కొలుసు పార్థసారధిలు వేర్వేరు సీఎం చంద్రబాబుకు అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆశయాలను తిరిగి ట్రాక్ పైకి తెచ్చుకుని, రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేసిన యుగం చంద్రబాబుతో ప్రారంభమైందని ఏపీ మంత్రి నారా లోకేష్ అన్నారు. పాలనను సాంకేతికతతో పునర్నిర్మించడం నుండి నదుల అనుసంధానం, పెట్టుబడులు, హైటెక్ సిటీ, జీనోమ్ వ్యాలీ,

అమరావతి వరకు ఆయన నాయకత్వం ఒక అపూర్వ ప్రయాణమని లోకేష్ అన్నారు. ఈ శుభదినాన హృదయపూర్వక శుభాకాంక్షలు సార్,

ఇంట్లో నాన్నఖీ పనిలో బాస్‌అని పిలిచే అదృష్టం నాకు కలిగింది. అంటూ లోకేష్ తన ఎక్స్ ఖాతాలో తండ్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. 1995 సెప్టెంబర్ 1న చంద్రబాబు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మొదటిసారి బాధ్యతలు స్వీకరించారు. 30 ఏళ్లుగా సంపద సృష్టి, సంస్కరణలు, దార్శనికత, అభివృద్ధి, ఆత్మవిశ్వాసం అనే పదాలకు నిర్వచనంగా నిలిచారు.



# రాష్ట్రానికి 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాక

## - వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రస్తుతం 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు 6.22 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, ప్రారంభ నిల్వతో కలిపి 6.57 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వివిధ ఏజెన్సీల నుంచి రైతులకు అందుబాటులో ఉంచగా, 5.48 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఇప్పటి వరకూ విక్రయించినట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంపెనీ గోదాముల్లో 4,880 మెట్రిక్ టన్నులు, హోల్ సేల్ వ్యాపారుల వద్ద 2,774 మెట్రిక్ టన్నులు, మార్క్‌ఫెడ్ గోదాముల్లో 25,523 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు రిటైలర్స్ వద్ద 27,595 మెట్రిక్ టన్నులు, పిఎసిఎస్‌ల వద్ద 7,815 మెట్రిక్ టన్నులు, రైతు సేవా కేంద్రాల్లో 18,082 మెట్రిక్ టన్నులు, రవాణాలో 22,083 మెట్రిక్ టన్నులు చొప్పున మొత్తంగా 1,08,652 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత సీజన్‌లో 84,526 మెట్రిక్ టన్నుల యూరియా అధనంగా రాష్ట్రానికి కేటాయించినట్లు తెలిపారు. ఆగస్టుకు 1.65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాకు గాను 83 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్రానికి సరఫరా చేశారని, ఇంకా 82 వేల మెట్రిక్ టన్నులు సరఫరా చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం కరైకల్ ఓడరేవు నుంచి 8,100 మెట్రిక్ టన్నులు కేటాయించగా, కృష్ణా, ఏలూరు, ఎన్‌టిఆర్, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ఆగస్టు 30 నుంచి సెప్టెంబరు 7 వరకూ సరఫరాకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

# తిరుమల సమాచారం

## అంచనాలకు తగ్గని వెంకన్న హుండీ ఆదాయం!

### - ఆగస్టునెల కానుకల రాబడి రూ.123.43కోట్లు



**తిరుమల,సెప్టెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని సంతృప్తికరంగా దర్శించుకుంటున్న భక్తుల సంఖ్యకుట్టింపుగా,స్వామివారికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డుసృష్టిస్తోంది. జులైనెలలో హుండీ కానుకలు 129 కోట్లు రూపాయలు, ఈ ఆగస్టునెలలో 123.43కోట్లు రూపాయలు ఆదాయం లభించింది,. నెలనెలకో ప్రత్యేకత సంతరించుకుంటోంది. ఆగస్టునెలలో 31రోజుల హుండీ ఆదాయమే 123కోట్లరూపాయలు చేరుకోవడం రికార్డు. ఆగస్టు నెలకు సంబంధించి హుండీ ఆదాయం గణాంకాలు పరిశీలిస్తే 19వతేదీ హుండీ ఆదాయం 5.30కోట్లు రూపాయలు, 18న హుండీ ద్వారా 4.88కోట్లు రూపాయలు, 17న 4.46కోట్లు ,2న 4.28కోట్లు, 3న 4.25కోట్లు, 4న 4.21కోట్లు ,22, 4.75కోట్లు ఇలా వరుసగా మిగిలిన రోజుల్లో 3.50కోట్లు రూపాయలు ఆదాయం దాటింది. నెలవారీగా ఏడుకొండలకు చేరుకుంటున్న భక్తుల సంఖ్య సరాసరి 23లక్షలమంది వరకు ఉంటుండగా, ఆ భక్తులు సమర్పించుకుంటున్న మొక్కుల ద్వారా వడ్డీకాసులవాడి ఖజానాకు కాసుల వరద వెల్లువెత్తుతోంది.

## అందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నాం: ప్రముఖులు



**తిరుమల,సెప్టెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే అందరికీ మంచి జరుగుతుందని ,ప్రజలు సుఖసంతోషాలతోఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల ప్రారంభసమయంలో సినీనటులు అమితాష్‌ప్రదాన్, ప్రియాంకజైన్, బుల్లితెర నటుడు శివకుమార్‌లకు ఆలయ అధికారులు స్వామివారం దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

## చిలుకవాహనంపై గణనాధుని చిద్విలాసం



ఉత్సవమూర్తులను మోసుకొస్తున్న ఆర్యవైశ్య ఉభయదారులు

**కాణిపాకం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం ఉభయదేవేరులతో కలసి స్వామివారు చిలుకవాహనంపై కాణిపాకం పురవీదుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.ఉభయదారులైన కాణిపాకం ఆర్యవైశ్యులచే స్వామివారికి చిలుకవాహనసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉభయదారులు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా...ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్ ఆధ్వర్యంలో అర్చకులు తొలుత స్వామివారి మూలవిరాట్‌కు శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకాలు, పూజలు నిర్వహించి ధూపదీపనైవేద్యాలను సమర్పించారు. అనంతరం సిద్ధిబుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి వేదపండితుల మంత్రోచ్చరణ నడుమ అలంకరించి ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం శోభాయమానంగా అలంకరించిన చిలుకవాహనంపై స్వామి అమ్మవార్లను వుంచి గ్రామ పురవీధుల గుండా మంగళవాయిద్యాలు నడుమ ఘనంగా ఊరేగించారు. అనంతరం స్వామివారికి ఊంజల్‌సేవ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్,డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, ఏఈఓ రవీంద్రబాబు, ఆలయ సూపరెండెంట్‌లు వాసు,కోడండపాణి,టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబు లతో పాటు ఉత్సవ ఉభయదారులు పాల్గొన్నారు.

## సీమలో రైల్వే భద్రతా కమిషనర్ తనిఖీలు



**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 1,ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్,విద్యుత్ రైలు మార్గం ప్రాజెక్టులను రైల్వే భద్రతా కమీషనర్ మాధవి తనిఖీలు నిర్వహించారు. గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గం ప్రాజెక్టులో భాగంగా గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని పాణ్యం-నంద్యాల మధ్య కొత్తగా నిర్మించిన 14.53కి.మీల నూతన అప్ లైన్ రైలు మార్గాన్ని అందుబాటులో తెచ్చేముందు కేంద్ర పౌరవిమానయాన శాఖకు చెందిన రైల్వే భద్రతా కమిషనర్ మాధవి, డిప్యూటీ సిఆర్ఎస్ జి శ్రీనివాసరావు, నిర్మాణాల విభాగం సిపిఓ రణధీర్ రెడ్డి, జోన్‌కు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు సాయి ప్రసాద్, సిహెచ్ఎస్‌రెడ్డి,విఎస్ఎం రావు,డిఆర్ఎంలు చంద్రశేఖర్ గుప్తా,సుదేశేషణ సేన్,డివిజనల్ అధికారులు అనిల్ కుమార్, సూర్యప్రకాష్,శ్రీనివాస్,శ్రావణ్ కుమార్,సుదర్శన్ రెడ్డి,చంద్రశేఖర్,విఎస్‌రావు,పి శ్రీనివాసరావు, కె శ్రీనివాస్‌లు ఈ తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మోటర్ ట్రాలీ,పాణ్యం, నంద్యాల స్టేషన్‌లలో మేనేజర్ రూం, రూట్ రిలే రూం,ఎల్‌సి గేట్లు నెంబర్ 176,180,181లను, వంతెనలు 210,215,221,223,రైలు మార్గం ఎత్తులు, మలుపులు, ప్లాంట్లను తనిఖీలు చేయడంతో పాటు గంటకు 130కి.మీల వేగంతో వేగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

## పలు రైళ్లకు అత్యాధునిక బోగీలు

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రైలు ప్రయాణికులకు రైల్వే శాఖ తీపి కబురు తెలిపింది.ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించాలనే ఉద్దేశంతో జర్మన్ టెక్నాలజీతో కూడిన అత్యాధునిక బోగీలను రైల్వే శాఖ ప్రవేశ పెట్టింది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని రైల్వే శాఖ కొత్తగా లింక్డ్ హాఫ్‌మన్ బుష్ (లిబీతీ) బోగీలను నడుపుతోంది. చెన్నై, రాయ్‌బరేలి, కపుర్తనాలో ఉన్న రైల్ కోచ్ పరిశ్రమల్లో ఈ బోగీలను తయారు చేస్తున్నారు. ఈ బోగీలతో భద్రతతో పాటు సాఫీగా ప్రయాణం సాగించవచ్చు.

# ప్రజారంజక పాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

## రాష్ట్రవ్యాప్తంగా 63.61 లక్షల మందికి పింఛన్ల అందజేత : మంత్రి నారాయణ



**నెల్లూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త -వైద్యం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ పండుగ వాతావరణంలో జరుగుతుందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు నాలుగో డివిజన్‌లోని దీన దయాల్ నగర్‌లో సోమవారం ఉదయాన్నే పలువురు పింఛన్ లబ్ధిదారులకు మంత్రి నారాయణ సామాజిక పింఛన్లను అందజేశారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రికి పెన్షన్ దారులు, టీడీపీ శ్రేణులు, స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ మంత్రి ముందుకు సాగారు. పెన్షన్ దారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్న తనతో నేరుగా సంప్రదించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో 63,61,380 మందికి నేడు సుమారు రూ.2746.42 కోట్ల పై చిలుకు పెన్షన్ నగదును అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా తొలి రోజునే 99శాతం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఈ పరిస్థితి లేదని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్ ఉన్న నాయకుడు అని మంత్రి కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలన దిశగా అడుగులు వేస్తుందని హామీలను పూర్తి చేయడం జరుగుతుందని, సూపర్ సిక్స్ పథకాలు పూర్తి చేశామని మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే సామాజిక పింఛన్లను 4వేలకు పెంచి మూడు నెలల ఎరియర్స్‌తో కలిపి ఒకే సారి 7వేలు రూపాయలు నగదు చెల్లించడం జరిగిందన్నారు. అంతే కాకుండా మహిళల అభ్యున్నతికి సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు, ఉచిత బస్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతు సోదరులకు 20వేలు రూపాయలు వంతున జమ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా తల్లికి వందనం కార్యక్రమం కింద ఎంత మంది పిల్లలు చదువుకుంటుంటే అంత మందికి సుమారు 67 లక్షల మంది లబ్దిదారులకు 15 వేలు రూపాయలు వంతున చెల్లించడం జరిగిందన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన నటుడు శివాజీ



**విజయవాడ,సెప్టెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** టాలీవుడ్ నటుడు శివాజీ సోమవారం నాడు ఏపీ మంత్రి నారా లోకేశ్ ను కలిశారు. హైదరాబాద్‌లోని లోకేశ్ నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ భేటీ అనంతరం లోకేశ్ నాయకత్వ పటిమ, దార్శనికతపై శివాజీ ప్రశంసలు కురిపించారు. ఆయన నాయకత్వం తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. ఈ భేటీకి సంబంధించిన వివరాలను శివాజీ సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. "నారా లోకేశ్ గారిని ఆయన నివాసంలో కలవడం చాలా సంతోషంగా ఉంది. ఆయన దార్శనికత, నాయకత్వ లక్షణాలు నిజంగా స్ఫూర్తిదాయకం. మా మధ్య జరిగిన అర్థవంతమైన చర్చను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్‌ను ప్రజా గొంతుకఅని అభివర్ణిస్తూ శివాజీ కితాబిచ్చారు. ఈ సందర్భంగా తాను ఒక ప్రత్యేకమైన పుస్తకాన్ని లోకేశ్‌కు బహూకరించినట్లు శివాజీ తన పోస్టులో వెల్లడించారు. గత కొంతకాలంగా రాజకీయ అంశాలపై తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వ్యక్తం చేస్తున్న శివాజీ, ఇప్పుడు నేరుగా లోకేశ్‌ను కలవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. వారిద్దరి భేటీకి గల కారణాలపై చర్చ జరుగుతోంది.

## పటిష్టంగా దసరా ఏర్పాట్లు : కలెక్టర్ లక్ష్మీశా

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త** ఇంద్రకీలాద్రిపై వేంచేసిన శ్రీ దుర్గమ్మ వారి ఆలయంలో ఈ ఏడాది దసరా ఉత్సవాల ఏర్పాట్లు పటిష్టంగా చేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీషా అన్నారు. సోమవారం ఆయన మున్సిపల్ కమీ షనర్ ధ్యానచంద్ర, పోలీస్ కమీషనర్ ఎస్‌వీ రాజశేఖర్‌బాబు, ఇఓ వికె శీనా నాయక్, పోలీస్ అదికారులతో కలిసి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ పలు సూచనలు చేశారు. మూలానక్షత్రం రోజు విఎంసీ సమీపంలోని ఫ్లవర్ మార్కెట్లోని స్థలాన్ని రెండో హోల్డింగ్ ఏరియాగా నిర్ణయించారు. ఇక్కడ భక్తులు విశ్రాంతి తీసుకోడానికి, క్యూలైన్లోకి ప్రవేశించడానికి ఉపయోగిస్తామన్నారు. క్యూలైన్లనుపరిశీలించి వినాయకుడిగుడి, సీతమ్మవారి పాదాలు, ఆర్ఇ చైనావాల్, టోల్‌గేట్, ఘాట్‌రోడ్డు మీదుగా అమ్మవారి ఆలయం వరకు విస్తరిస్తామన్నారు. పార్కింగ్ కోసం స్థలాలను సిపి తో కలిసి సమీక్షించారు. భక్తులకు మంచినీరు, పాలు, అన్నప్రసాదం క్యూలైన్లలో అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మరుగుదొడ్లు, వైద్య సహాయ కేంద్రాలు, సమాచార కేంద్రాలు అందుబాటులో వుంచాలని కలెక్టర్ ఆదేశించారు.

## బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ - అక్రమ కేసులకు భయపడేదిలేదు మాజీ ఎమ్మెల్యే వెంకట్ గౌడ

**పలమనేరు టౌన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అక్రమ కేసులతో భయపెట్టాలని చూస్తోందని చిత్తూరు జిల్లా పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆరోపించారు. సోమవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయం వద్ద బాబుష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి నాయకులను, కార్యకర్తలను భయ భ్రాంతులను చేయాలని కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని అక్రమ కేసులు, అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. కూటమి ప్రభుత్వం దోపిడీ విధానం, దుర్మార్గాలు, కక్ష సాధింపు చర్యలకు ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని తెలిపారు. చంద్రబాబు మోసాలను ఇంటింటికీ వెళ్ళి ప్రజలకు తెలియజేయడానికే బాబు ష్యూరిటీ, మోసం గ్యారంటీ అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం కుట్ర పూరితంగా అమలు చేస్తున్న రెడ్‌బుక్ రాజ్యాంగం ఎంత కాలం ఉండదని జగన్ ముఖ్యమంత్రి అయిన వెంటనే మంచి బుక్ రాజ్యాగం అమలు చేస్తామని వివరించారు.

# నగరంలో రెండు హత్యలు

## వన్ టౌన్ లో పాత కక్షలతో హత్య
## సాయి వైభవ్ నగర్ లో వృద్ధురాలు దారుణ హత్య

**కర్నూలు సెప్టెంబర్ 01, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలో రెండు దారుణ హత్యలు జరిగాయి. ఒకేరోజు రెండు చోట్ల దారుణమైన హత్యలు జరగడంతో నగర ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఒకచోట 70 ఏళ్ల వృద్ధురాలిని దుర్మార్గంగా హత్య చేశారు. మరోచోట వివాదాల కారణంగా నడిరోడ్డులో వ్యక్తిని నరికి చంపారు. ఈ రెండు హత్యలతో కర్నూలు నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలాలకు చేరుకున్నారు. జిల్లా కేంద్రంలో ఒకేసారి రెండు చోట్ల హత్యలు కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. శాంతిభద్రతల విషయం ప్రశ్నార్థకంగా కనపడుతుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. వృద్ధురాలు దారుణ హత్య .... కర్నూలు నగరంలోని సాయి వైభవ్ నగర్‌లో సోమవారం మధ్యా హ్నాం దారుణ ఘటన చోటుచేసుకుంది. పట్టపగలే కాటసాని శివలీల (70) ను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మధ్యాహ్నాం 12 నుంచి 1 గంటల మధ్య వృద్ధురాలిపై దుండగులు దాడి చేశారు. తలపై బలంగా కొట్టి, ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసు, చేతిలో ఉన్న బంగారు గాజులు దోచుకెళ్లారు. ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. వారం రోజుల క్రితం ఇంట్లో పని చేసే పనిమనిషి పని మానేయడంతో, ఈ కోణంపై కూడా కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై కర్నూల్ మూడవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.కూతురు ఉమామహేశ్వరి తెలిపిన వివరాల ప్రకారం "రోజుల్లాగే కాలేజీకి వెళ్ళాను. మధ్యాహ్నాం 12 గంటల సమయంలో పనిమనిషి ఫోన్ చేసి కొత్త పనిమనిషి వచ్చిందా అని అడిగింది. తర్వాత గంటన్నరకి నా భర్త ఫోన్ చేసి అమ్మగారు హత్యకు గురయ్యారని చెప్పాడు" అని తెలిపారు. పోలీసుల సహాయంతో బాధితురాలిని కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. దొంగతనమే కారణమా లేక వేరే కోణం ఉందా అన్న దానిపై పోలీసులు అన్ని విధాలుగా దర్యాప్తు చేస్తున్నారు. పట్టపగలే హత్య చేయడం పట్ల ఒకసారి ఉలిక్కిపడ్డారు. కుటుంబ సభ్యుల శోకసంద్రంలో మునిగారు. శివలీలకు ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు. కూతురు ఒక ప్రైవేట్ విద్యాసంస్థలో పనిచేస్తున్నరు.

# ఉల్లి పంటకు గిట్టుబాటు ధర కల్పించకపోతే ఆత్మహత్యలే శరణ్యం!

## రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పి.రామచంద్రయ్య

**ఎమ్మిగనూరు ,సెప్టెంబర్ 01 ప్రభాతవార్త :** కర్నూలుజిల్లాలో ఉల్లి రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర క్వింటానికి రూ. 3000 రూపాయలు కల్పించి, ఉల్లి రైతులను ఆదుకోవాలని కోరుతూ సోమవారం ఎమ్మిగనూరు పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో మండల కార్యాలయం నుండి సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీగా చేపట్టి అనంతరం సర్కిల్ నందు ఉల్లి రైతులు ఉరితాలను గొంతులోకి వేసుకుని నిరసన కార్యక్రమం చేపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి. రామచంద్రయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కర్నూల్ జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో ముందస్తు వర్షాలతో 16,557 హెక్టార్లలో ఉల్లి పంటను సాగు చేయడం జరిగిందని, పంట చేతికొచ్చేసరికి కనీసం మద్దతు ధర లేకపోవడం దుర్మార్గమని ఆయన తెలిపారు. ఉల్లి పంటను కర్నూల్ మార్కెట్ కు తీసుకురాగా కొనుగోలు చేసేందుకు వచ్చిన వ్యాపారులు ఉల్లిని చూసి క్వింటాలకు రూ. 200 కూడా కొనక పోవడంతో రైతులు మార్కెట్లోనే పంటను వదిలి వెళ్లి పోవాల్సిన దుస్థితి నెలకుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొంతమంది రైతులు గిట్టుబాటు ధర లేక ఉల్లి పంటను పొలంలోనే పశువులకు మేతగా వదిలేయడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వ మాత్రం ఉల్లి రైతులను ఆదుకుంటామని నమ్మబలికి క్వింటానికి రూ. 1200 మద్దతు ప్రకటించడం చాలా విడ్డూరంగా ఉందని, ఉల్లి పంట ఎకరాకు లక్ష నుండి లక్ష రూ. 30 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతు మద్దతు ధర రూ. 1200 ఏమి సరిపోతుందని, తక్షణమే ప్రభుత్వం క్వింటానికి రూ. 3000 మద్దతు ధరను ప్రకటించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో స్వామినాథన్ సిఫారసులు అమలు చేసి, మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.రంగన్నలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రధానంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల పాలై ఆత్మహత్య చేసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. కాబట్టి కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలు రద్దుచేసి, మరలా రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని వారు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర వ్యాప్తంగా యజ్ఞంలా పీ4 అమలు

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు లక్ష్మీశ



పరిధిలోని లబ్దిదారునికి ఆటో రిక్షాను అందిస్తున్న కలెక్టరు లక్ష్మీశ

**విజయవాడ,"సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్య మంత్రి సంకల్పమైన స్వర్ణాంధ్ర సాకారానికి పేదరికం లేని సమాజం కీలకమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.పేదలు అన్ని విధాలా ఎదిగేందుకు ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమం రాష్ట్రంలో యజ్ఞంలా అమలవుతోందన్నారు.. జిల్లాలోనూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నట్లురు. సోమవారం నందిగామ ఆర్‌డీవో కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. కేసీపీ లిమిటెడ్ ప్రతినిధులతో కలిసి ముప్పాళ్లకు చెందిన పీ4 బంగారు కుటుంబ లబ్ధిదారు కోట వెంకటరత్నం కుటుంబానికి ఆటో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శూన్య పేదరికం లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా పీ4 కార్యక్రమం అమలవుతోందని.. ఎన్‌టీఆర్ జిల్లాలో దాదాపు లక్ష బంగారు కుటుంబాలు ఉన్నాయని.. ఇప్పటికే 6,400 మంది మార్గదర్శులు ముందుకొచ్చారన్నారు. కుటుంబాల ఆర్థికాభివృద్ధికి స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలతో చేయూతనందిస్తున్నారన్నారు. అవసరమైన వారికి వైద్య సేవలు, విద్యా సేవలు, నైపుణ్య అభివృద్ధి, స్వయం ఉపాధి మార్గాలు, ఉద్యోగ అవకాశాలు.. ఇలా వివిధ మార్గాల్లో చేయందిస్తున్నారన్నారు. ముప్పాళ్లకు చెందిన బంగారు కుటుంబ సభ్యుడు రోజంతా కష్టపడి సంపాదించినదంతా ఆటో అద్దెకే సరిపోతుందని.. అందుకే మార్గదర్శి ద్వారా ఆటోను సమకూర్చడం జరిగిందన్నారు. 60 శాతం మొత్తాన్ని కేసీపీ అందించిందని, మిగిలిన 40 శాతం మొత్తం బ్యాంకు రుణంగా అందజేయడం జరిగిందన్నారు. దీంతో రోజుకు రూ. 700 రూ. 800 వరకు ఆదాయం వస్తుందని, దీంతో ఆ బంగారు కుటుంబానికి ఆర్థిక సాధికారత సొంతమవుతుందన్నారు. ఇప్పటికే వెంకటరత్నం గుండె శస్త్రచికిత్సకు కూడా సాయమందించడం జరిగిందన్నారు. ఎందరో పారిశ్రామికవేత్తలు, ఎన్నారైలు, స్వచ్ఛంద సంస్థలు తాము కూడా మార్గదర్శులుగా బంగారు కుటుంబాలకు చేయూతనిస్తామని ముందుకొస్తుండటం ఆనందం కలిగిస్తోందన్నారు.

## గణేశ్ నిమజ్జన కార్యక్రమాల్లో ప్రమాదాలపై సిఎం చంద్రబాబు విచారం

**విజయవాడ, సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలుచోట్ల గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాల్లో జరిగిన ప్రమాదాలపై సిఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. ఆయా ఘటనల్లో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. వెస్ట్ గోదావరి జిల్లా తూర్పుతాళ్ళ గ్రామంలో గణేష్ నిమజ్జనంలో అపశ్రుతి జరిగింది. గణేష్ విగ్రహ ఊరేగింపులో ట్రాక్టర్ దూసుకుపోయిన ఘటనలో నలుగురు మృతి ప్రాణాలు కోల్పోగా పలువురు గాయాల పాలయ్యారు. ఎంతో సంతోషంగా వేడుక జరుపుకుంటున్న వారు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోవడంపై సిఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

02-9Pg5.qxd:02-9Pg5.qxd 1/1/02 6:51 AM Page 1



# యుద్ధానికి సత్వరముగింపే పరిష్కారం!

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని మోడీ చిట్‌చాట్



**తియాంజిన్, సెప్టెంబరు 1:** ఉక్రెయిన్ సంక్షోభంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తన వైఖరిని మరోసారి ప్రపంచ వేదికపై స్పష్టం చేశారు. యుద్ధానికి త్వరగా ముగింపు పలికి, శాంతిని పునరుద్ధరించాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అన్నారు. చైనాలోని తియాంజిన్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సు సందర్భంగా సోమవారం ఇరువురు నేతలు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కారానికి ఇటీవల జరుగుతున్న ప్రయత్నాలను మేం స్వాగతిస్తున్నాం. ఇందులో భాగస్వాములైన అన్ని పక్షాలు నిర్మాణాత్మకంగా ముందుకు సాగుతాయని ఆశిస్తున్నాం. ఈ ఘర్షణను వీలైనంత త్వరగా ముగించి, ప్రాంతీయంగా శాంతి, స్థిరత్వాన్ని నెలకొల్పే మార్గాలను మనం కనుగొనాలి. ఇది యావత్ మానవాళి పిలుపుఅని స్పష్టం చేశారు. మోదీ వ్యాఖ్యలకు పుతిన్ కూడా సానుకూలంగా స్పందించారు. ఎస్‌సీఓ సదస్సులో తన ప్రసంగం సందర్భంగా, ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కారంలో భారత్, చైనా వంటి వ్యూహాత్మక భాగస్వాములు అందిస్తున్న సహకారాన్ని తాము ఎంతగానో గౌరవిస్తున్నామని పుతిన్ పేర్కొన్నారు. గత నెలలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో కుదిరిన అవగాహనలు ఉక్రెయిన్‌లో శాంతికి మార్గం సుగమం చేశాయని ఆయన ప్రస్తావించారు. ఈ భేటీ తర్వాత ప్రధాని మోదీ స్పందిస్తూ, పుతిన్‌తో సమావేశం అద్భుతంగా జరిగిందని తెలిపారు. వాణిజ్యం, ఎరువులు, అంతరిక్షం, భద్రత, సాంస్కృతిక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై చర్చించామని వెల్లడించారు. ఉక్రెయిన్ సంక్షోభానికి శాంతియుత పరిష్కారంతో సహా ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై మేం అభిప్రాయాలు పంచుకున్నాం. మన ప్రత్యేక, విశేషాధికార వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రాంతీయ, ప్రపంచ స్థిరత్వానికి కీలక స్తంభంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, ఎస్‌సీఓ సదస్సు కోసం చైనాకు వచ్చిన వెంటనే శనివారం ప్రధాని మోదీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ ఫోన్ చేయడం గమనార్హం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, యూరప్ నేతలతో వాషింగ్టన్‌లో జరిగిన చర్చల వివరాలను జెలెన్‌స్కీ ప్రధానికి వివరించారు. ఈ సంక్షోభ పరిష్కారానికి అవసరమైన ప్రయత్నాలు చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని, ఎస్‌సీఓ సదస్సు వేదికగా రష్యాకు సరైన సంకేతాలు పంపుతామని మోదీ ఆయనకు హామీ ఇచ్చినట్లు తెలిసింది.

## రూటు మార్చిన అమెరికా..భారత్‌పై ప్రశంసల వర్షం

**తియాంజిన్, సెప్టెంబరు 1:** షాంఘై సహకార సదస్సు (ఎస్‌సీవో) వేదికగా ఆసక్తికర రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల ద్వైపాక్షిక సమావేశానికి కొద్ది నిమిషాల ముందు, భారత్ పట్ల అమెరికా తన వైఖరిని మార్చుకుంది. ఇప్పటివరకు భారత్‌పై విమర్శలు గుప్పించిన ట్రంప్ యంత్రాంగం నుంచి అనూహ్యంగా ప్రశంసలు వెల్లువెత్తడం అంతర్జాతీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, భారత్‌తో తమ బంధం అత్యంత పటిష్టంగా ఉందని సోషల్ మీడియా వేదికలో పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య వ్యాపారం, రక్షణ, సృజనాత్మకత వంటి అనేక రంగాల్లో సహకారం అద్భుతంగా ముందుకు సాగుతోందని ఆయన కొనియాడారు. 21వ శతాబ్దంలో భారత్ అమెరికా సంబంధాలు సరికొత్త శిఖరాలను అధిరోహిస్తున్నాయి. ఇరు దేశాల ప్రజల మధ్య ఉన్న స్నేహమే మా బంధానికి పునాది అని రూబియో తన పోస్టులో వివరించారు. అయితే, రూబియో ఈ ప్రశంసలు గుప్పించడానికి కొన్ని గంటల ముందే ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో నుంచి భారత్‌పై తీవ్రమైన ఆరోపణలు రావడం గమనార్హం. ఉక్రెయిన్ యుద్ధానికి భారత్ కారణమంటూ ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం నుంచి భిన్న స్వరాలు వినిపించడం గందరగోళానికి తావిచ్చింది. మరోవైపు, ట్రంప్ విధించిన వాణిజ్య సుంకాలు చట్టవిరుద్ధమంటూ అమెరికా ఫెడరల్ అప్పీల్స్ కోర్టు తాజాగా తీర్పు ఇవ్వడం కూడా ట్రంప్ ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది. ఈ ప్రతికూల పరిణామాల నేపథ్యంలో, నష్ట నివారణ చర్యల్లో భాగంగానే రూబియో ఈ ప్రకటన చేసి ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎస్‌సీవో వేదికపై భారత్, రష్యా, చైనా వంటి దేశాలు ఒకే చోట చేరడం కూడా అమెరికా వ్యూహాత్మక మార్పునకు కారణమై ఉండొచ్చని వారు భావిస్తున్నారు.

## షాంఘై సదస్సులో పాక్ పిఎంను పట్టించుకోని మోడీ



**తియాంజిన్, సెప్టెంబరు 1:** చైనాలోని తియాన్‌జిన్ వేదికగా షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) 25వ శిఖరాగ్ర సదస్సు సోమవారం ప్రారంభమైంది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధ్యక్షతన జరుగుతున్న ఈ సదస్సుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహా వివిధ దేశాధినేతలు హాజరయ్యారు. ప్రధాని మోడీ రష్యా అధ్యక్షుడు పుతిన్, జిన్‌పింగ్ షేక్‌హ్యాండ్ ఇచ్చి ఆలింగనం చేసుకుంటూ సరదాగా మాట్లాడుకుంటూ చిరునవ్వులు చిందిస్తున్న దృశ్యాలు అందరినీ ఆకర్షించాయి. కాగా ఆపరేషన్ సిందూర్ తర్వాత మొదటిసారిగా షాంఘై సదస్సులో భారత్, పాక్ ప్రధానులు ఎదురుపడిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అందులో ప్రధాని నరేంద్రమోడీ, పుతిన్ కలిసి వెళ్తుండగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అక్కడే నిల్చున్నప్పటికీ మోడీ ఆయనను పట్టించుకోకుండా, పలకరించకుండా వెళ్లిపోయిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. మరో సందర్భంలో పుతిన్ అక్కడి నేతలను పలకరిస్తున్న సమయంలో పాక్ ప్రధాని అక్కడున్న వారిని దాటుకొని పుతిన్‌కు షేక్‌హ్యాండ్ ఇవ్వడానికి ప్రయత్నిస్తున్న దృశ్యాలు వైరల్‌గా మారాయి.



## ఇసి, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు దురదృష్టకరం

### బీహార్ సర్‌పై సుప్రీం వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** బీహార్ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పుల కోసం నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ వరకు అవకాశం ఉంటుందని ఎన్నికల సంఘం (ఈసీ) కోర్టుకు స్పష్టం చేసింది. దీంతో సెప్టెంబర్ 1తో ముగిసిన గడువుపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తేలిపోయింది. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, ఎన్నికల సంఘం ఆగస్టు 1న ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసింది. దీనిపై అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబర్ 1ని తుది గడువుగా నిర్ణయించింది. ఈ గడువును పొడిగించాలని కోరుతూ కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వైఖరిని తెలియజేసింది. అభ్యంతరాలను సెప్టెంబర్ 30 తర్వాత కూడా స్వీకరిస్తామని, నామినేషన్ల ప్రక్రియ ముగిసేంత వరకు సవరణలు కొనసాగుతాయని సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. ఈసీ వివరణ అనంతరం, సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీల మధ్య ఇలాంటి విభేదాలు తలెత్తడం దురదృష్టకరమని అభిప్రాయపడింది. అదే సమయంలో, ఓటర్ల జాబితాలో ఫిర్యాదులు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వాలంటీర్లను నియమించాలని బీహార్ లీగల్ సర్వే అథారిటీని ఆదేశించింది. కాగా, ఈసీ విడుదల చేసిన ముసాయిదా జాబితా నుంచి సుమారు 65 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించడం, పౌరసత్వంపై అనుమానాలున్న 3 లక్షల మందికి నోటీసులు జారీ చేయడం రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఈ అంశం సుప్రీంకోర్టుకు చేరింది.

## చిరువ్యాపారికి రూ.141 కోట్ల ఐటి నోటీసులు

**బులంద్‌షహార్, సెప్టెంబరు 1:** ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌లో ఓ చిన్న కిరాణా దుకాణం నడుపుకునే వ్యక్తికి ఆదాయ పన్ను (ఐటీ) శాఖ నుంచి ఊహించని షాక్ తగిలింది. ఏకంగా రూ. 141 కోట్లకు పైగా అమ్మకాలు జరిపినట్లు ఆయనకు నోటీసులు అందాయి. తన పాన్ కార్డును ఎవరో దుర్వినియోగం చేసి ఈ భారీ మోసానికి పాల్పడ్డారని బాధితుడు వాపోతున్నాడు. ఖుర్జాలోని నయాగంజ్ ప్రాంతానికి చెందిన సుధీర్ అనే వ్యక్తి తన ఇంట్లోనే ఓ చిన్న కిరాణా దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అయితే, ఆయన పేరు మీద ఢిల్లీలో ఆరు కంపెనీలు రిజిస్టర్ అయినట్లు, వాటి ద్వారా రూ. 141,38,47,126 విలువైన అమ్మకాలు జరిగినట్లు ఐటీ శాఖ నుంచి ఆయనకు నోటీసులు వచ్చాయి. ఇది చూసి సుధీర్ కంగుతిన్నారు. ఈ విషయంపై సుధీర్ మాట్లాడుతూ ఈ ఏడాది జులై 10న నాకు ఐటీ శాఖ నుంచి నోటీసు వచ్చింది. నేను రూ. 141 కోట్లకు పైగా అమ్మకాలు జరిపినట్లు అందులో ఉండటం చూసి దిగ్భ్రాంతికి గురయ్యానని తెలిపారు. తనకు 2022లోనే తొలిసారి నోటీసు వచ్చిందని, అప్పుడే ఐటీ అధికారులను కలిసి ఆ కంపెనీలతో తనకు ఎలాంటి సంబంధం లేదని వివరించినట్లు ఆయన చెప్పారు. గుర్తుతెలియని వ్యక్తులు తన పాన్ కార్డును మోసపూరితంగా ఉపయోగించి ఈ కంపెనీలను సృష్టించారని ఆయన ఆరోపించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

## 8న అసోంలో పర్యటించనున్న ప్రధాని మోడీ

### ప్రత్యేక కానుకను సిద్ధం చేసిన స్థానిక నేత కార్మికురాలు



**గౌహతి, సెప్టెంబరు 1:** ప్రధాని నరేంద్ర మోడీ సెప్టెంబర్ 8న అస్సాంలో పర్యటించనున్న నేపథ్యంలో అక్కడి స్థానిక నేత కార్మికురాలు పూర్ణిమ బైశ్యా ప్రధాని మోడీ కోసం ప్రత్యేక కానుకను సిద్ధంచేసింది. స్థానిక మీడియా వరాలు తెలిపిన వివరాల ప్రకారం నల్బరి జిల్లాకు చెందిన నేత కార్మికురాలు పూర్ణిమ బైశ్యా ప్రధానమంత్రి మోడీ చిత్రపటాన్ని కలిగి ఉన్న ప్రత్యేకమైన చేతితో నేసిన గమూసాను తయారు చేసింది. వెదురురెల్లు, కాటన్ దారాలతో సంప్రదాయ అస్సామీ డిజైన్లతో దీనిని నేసి నట్లు ఆమె పేర్కొంది. ప్రధాని అస్సాం కు వచ్చినప్పుడు తను స్వయంగా తయారుచేసిన చేసిన గమూసాను బహుమతిగా ఇచ్చి ఆయనపై తనకున్న అభిమానాన్ని చాటుకోవాలనుకుంటున్నట్లు తెలిపింది. అస్సామీ వస్త్రకళపై మక్కువతో తనకు 12 ఏళ్ల వయసు నుంచే పూర్ణిమ బైశ్యా గమూసాను నేస్తోంది.

# రూ.7 కోట్ల హాంగ్‌కీ కారులో చక్కర్లు కొట్టిన మోడీ



**బీజింగ్, సెప్టెంబరు 1:** ప్రధాని మోదీ చైనాలో రెండు రోజుల పర్యటనలో ఉన్న ప్రధానిమోడీ చైనా దేశాధ్యక్షుడు జీ జిన్‌పింగ్ వినియోగించే అత్యంత విలాసవంతమైన కారులో చక్కర్లు కొట్టారు. హాంగ్‌కీ ఎల్5 లిమినోసిన్ కారులో మోదీ ప్రయాణించారు. షాంఘై సహకార సంస్థ సమావేశాల్లో పాల్గొంటున్న ఆయన ఈ కారును వినియోగించారు. మోదీ పర్యటించిన హాంగ్‌కీ ఎల్5 మోడల్ కారునే చైనా దేశాధ్యక్షుడు జీ జిన్‌పింగ్ కూడా వాడుతున్నారు. చైనీస్ టాప్ నేతలతో పాటు ప్రముఖ విదేశీ నేతలకు మాత్రమే ఈ కారును వినియోగిస్తుంటారు. 2019లో ఇండియాలోని మహాబలిపురంకు జీ జిన్‌పింగ్ వచ్చిన సమయంలో ఎల్5 కారులోనే ఆయన తిరిగారు. హాంగ్‌కీని హాంగ్‌చీ అని పలుకుతారు. మాండరిన్ భాషలో దీని అర్థం ఎరుపు జెండా అని. ఫస్ట్ ఆటోమొబైల్ వర్క్స్ గ్రూపు దీన్ని తయారు చేస్తోంది. ఇది పూర్తిగా మేడిన్ చైనా వాహనం. 1958లో ఈ కారును తొలిసారి లాంచ్ చేశారు. చైనాలో అతిపురాతన ప్యాసింజెర్ కారుగా దీన్ని భావిస్తారు. చైనాలోని సంపన్న వర్గాలు ఈ కారును వినియోగిస్తుంటారు. డిజైన్, నిర్మాణం, ప్రమోషన్ మొత్తం చైనాలోనే సాగుతుంది. నిజానికి తొలుత కమ్యూనిస్టు పార్టీ నేతల కోసం మాత్రమే ఈ కారును ఉత్పత్తి చేశారు. హాంగ్‌కీ కార్ల ఉత్పత్తి 1981లో నిలిచిపోయింది. ఆ తర్వాత మళ్లీ 1990 మధ్య కాలంలో ఉత్పత్తి ప్రారంభించారు. హాంగ్‌కీ వర్షన్‌కు చెందిన ఎల్5 మోడల్‌కు ప్రత్యేక గుర్తింపు ఉన్నది. హాంగ్‌కీ ఎల్5 కారులో 6.0 లీటర్ల వీ12 ఇంజిన్ ఉంది. సుమారు 400 హార్స్‌పవర్ల శక్తి ఉత్పత్తి చేస్తుంది. కేవలం 8.5 సెకన్లలో అది వంద కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. దీని టాప్ స్పీడ్ గంటకు 210 కిలోమీటర్లు. ఈ కారు 5.5 మీటర్ల పొడుగు, మూడు టన్నుల బరువు ఉంటుంది. కారులోపల చాలా స్పేసియస్ సీటింగ్ ఉంటుంది. లెదర్ సీట్లు ఉంటాయి.

రియర్ సీట్ల వద్ద మసాజ్, హీటింగ్, వెంటిలేషన్ సౌకర్యాలు ఉంటాయి. ఆల్ వీల్ డ్రైవ్, క్రూయిజ్ కంట్రోల్, పార్కింగ్ సెన్సార్లు, 360 డిగ్రీ కెమెరాలు ఉన్నాయి. హాంగ్‌కీ ఎల్ 5 కారు ఖరీదు సుమారు 5 మిలియన్ల యువాన్లు. అంటే భారత కరెన్సీలో సుమారు ఏడు కోట్లు. చైనాలో ఉత్పత్తి అవుతున్న అత్యంత ఖరీదైన కారు ఇదే. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తరుచుగా జరిగే పబ్లిక్ కార్యక్రమాలకు హాంగ్‌కీ ఎల్ 5 కారులోనే వెళ్తుంటారు. అమెరికా అధ్యక్షుడు ప్రయాణించే ది బీస్ట్ కారుకు సమానంగా ఉన్న హాంగ్‌కీ ఎన్701 మోడల్ కారులో కూడా జీ జిన్‌పింగ్ ప్రయాణిస్తారు. కమ్యూనిస్టు దిగ్గజ నేత మావో జిదాంగ్ హాంగ్‌కీ వర్షన్ కారును వాడినట్లు తెలుస్తోంది. అమెరికా అధ్యక్షుడు నిక్సన్ 1972లో చైనాలో పర్యటించిన సమయంలో ఆయన ఈ కారు ఎక్కినట్లు తెలుస్తోంది.



## 24 గంటల్లో ముంబయిని వీడి వెళ్లాల్సిందే..

### మరాఠా రిజర్వేషన్ ఆందోళనకారులకు ముంబై హైకోర్టు ఆదేశం

**ముంబయి, సెప్టెంబరు 1:** మరాఠాలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించాలనికోరుతూ సామాజిక కార్యకర్త మనోజ్ జరాంగే చేస్తున్న ఉద్యమం తీవ్రరూపం దాల్చింది. మరోవైపు మరాఠా కోటా నిరసనలపై బాంబే హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నిరసనలు ముంబయిలో తీవ్ర ట్రాఫిక్ జామ్‌కు కారణం కావడంతో హైకోర్టు అసహనం వ్యక్తంచేసింది. మంగళవారం లోగా నిరసనకారులు ముంబయి వీధులను వీడాలని ఆదేశించింది. సోమవారం ముంబయిలోని ఆజాద్‌మైదాన్‌లో మరాఠా రిజర్వేషన్ల ఆందోళన చేపట్టారు. వేలాదిమంది నిరసనకారులు దక్షిణముంబయికి చేరుకోవడంతోసిఎస్టీ, పోర్ట్, చర్చిగేట్ తదితర మార్గాల్లో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. నిరసనకారులు పలు మార్గాలను బ్లాక్‌చేసారు. దీనితో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈనిరసనలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. నిరసనలు శాంతియుతంగా జరగడంలేదని, నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని వ్యాఖ్యలు చేసింది. ఉద్యమకారుడు మనోజ్ జరాంగేపాటిల్ ఆతడి మద్దతుదారులు ముంబయి వీధులను మంగళవారం మధ్యాహ్నంలోగా ఖాళీచేయాలని ఆదేశించింది. రిజర్వేషన్లు కల్పించాలన్న తన డిమాండ్ నెరవేరేవరకూ ముంబయి విడిచి వెళ్లనని కోటా ఉద్యమకారుడు మనోజ్ జరాంగే ముందురోజే స్పష్టంచేసిన సంగతి తెలిసిందే.

# షాంఘై సహకార సదస్సులో నెగ్గిన భారత్ పంతం



**బీజింగ్, సెప్టెంబరు 1:** షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ)లో పహల్గాం ఉగ్రదాడిని ఖండించే విషయంలో భారత్ తన పంతం నెగ్గించుకొంది. ఉగ్రవాదం అంశంలో భారత్ రాజీ లేని వైఖరి ఎట్టకేలకు ఎస్‌సిఒను ఏకతాటిపైకి తెచ్చి పహల్గాం ఉగ్రదాడిని ఖండించేలా తీర్మానం చేయిం చింది. భారత్‌కు ఇదో పెద్ద దౌత్య విజయంగా నిలిచింది.

**నాడు పహల్గాంను నిరాకరించి.. బలూచ్‌ను చేర్చి..**

ఇదే ఎస్‌ఇఒకు సంబంధించిన రక్షణ మంత్రుల సదస్సు క్వింగ్డావోలో జరిగింది. నాడు పహల్గాం ఉగ్రదాడి ఘటనను దాటవేస్తూ చేసిన సంయుక్త ప్రకటనపూ నిర్మొహమాటంగా సంతకం చేయకుండా తన వైఖరిని భారత్ స్పష్టంగా చెప్పింది. ప్రస్తుతం ఎస్‌సిఒకు అధ్యక్షత వహిస్తున్న చైనాతో పాకిస్థాన్‌కు సన్నిహిత సంబంధాలున్నాయి. క్లింగ్డావో సదస్సు సంయుక్త ప్రకటనలో పహల్గాం ఉగ్రదాడిని చేర్చేందుకు బీజింగ్ నిరాకరించింది. కానీ, నాటి భారత్ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిస్పందన చాలా ఘాటుగా ఉంది. చైనా ముందే పాకిస్థాన్‌కు ఆయన చురకలు అంటించారు. సీమాంతర ఉగ్రవాదాన్నే కొన్ని దేశాలు ప్రభుత్వ విధానంగా ఎంచుకొన్నాయని మండిపడ్డారు.

శాంతి, ఉగ్రవాదం ఒకే మార్గంలో ఉండటం అసాధ్యమని నిలకడగా తన వాదనను భారత్ లేవనెత్తింది. ఎంత ప్రఖ్యాత వేదిక అయినా సూత్రాలు, విలువల విషయంలో రాజీ లేదని పేర్కొంది. దీనికితోడు నాడు పాక్‌కు అనుకూలంగా బలోచిస్థాన్ అంశాన్ని డిక్లరేషన్‌లో చేర్చడం గమనార్హం.

**శిఖరాగ్ర సదస్సు నాటికి మారిన పరిస్థితులు..**

ఇక ఎస్‌సిఒ శిఖరాగ్ర సదస్సు నాటికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దుందుడుతనం గణనీయంగా పెరిగిపోయింది. ఈ క్రమంలో చైనా, భారత్ రెండూ వాషింగ్టన్ వైఖరితో ఇబ్బంది పడుతున్నాయి. దీనికితోడు ఇరు దేశాల విదేశాంగ మంత్రులు, ప్రత్యేక ప్రతినిధులతో సరిహద్దు వివాదం పరిష్కారంలో కొంత ముందడుగు వేశారు. ఈ క్రమంలో జిన్‌పింగ్ నుంచి భారత రాష్ట్రపతికి ఓ రహస్య లేఖ వచ్చినట్లు ప్రచారం జరిగింది. ఇరుదేశాల సంబంధాల పునరుద్ధరణపై పలు అంశాలను ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఈ లేఖ రాష్ట్రపతి భవన్ నుంచి ప్రధాని మోడీకి చేరింది.

తొలుత దీనిని తేలిగ్గా తీసుకొన్న ప్రభుత్వం ట్రంప్ బెదిరింపులతో ఇంకో ప్లాన్ దిశగా అడుగులు వేసింది. వేగంగా ఇరు దేశాల మధ్య పురోగతి వేగంగా కనిపించింది. విమానాల రాకపోకలు మొదల య్యాయి. ఈ క్రమంలో ఎస్‌సిఒ శిఖరాగ్ర సదస్సుకు మోడీ హాజరు కావడం ఖాయమైంది. ఉగ్రవాదంపై భారత్ రాజీలేని వైఖరికి మద్దతుగా ఎస్‌సిఒ 'పహల్గాం దాడి'ని ఖండిస్తూ తీర్మానం చేసింది. పాక్ సమక్షంలోనే ఇది జరగడం భారత్‌కు దౌత్యవిజయంగా నిలిచింది.

# రష్యా చమురు కొనుగోళ్లలో ఉల్లంఘనలు లేవు..

### కేంద్ర పెట్రోలియం మంత్రి హార్‌దీప్‌సింగ్ పూరీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో చేసిన 'లాండ్రోమాట్' వ్యాఖ్యలను కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి హార్దీప్ సింగ్ పూరి తప్పుపట్టారు. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా చమురు కొనుగోలులో భారత్ ఎలాంటి నియమాలను ఉల్లంఘించలేదని ఆయన స్పష్టం చేశారు. భారత ఇంధన వాణిజ్య విధానం ప్రపంచ మార్కెట్‌ను స్థిరంగా ఉంచడంలో ధరలను నియంత్రించడంలో సహాయపడిందని ఆయన స్పష్టం చేశారు. లాండ్రోమాట్ అంటే అనుమానాస్పద వస్తువులను చట్టబద్ధంగా కనిపించేలా చేసే ప్రక్రియ లేదంటే ప్రదేశం అని అర్థం. ఉక్రెయిన్‌పై రష్యా దాడికి చాలా ముందు నుంచే భారత్ ప్రపంచంలో నాల్గో అతిపెద్ద పెట్రోలియం ఉత్పత్తులను ఎగుమతి దేశంగా ఉందని యుద్ధం తర్వాత కూడా భారతదేశం ఎగుమతులు, లాభాలు దాదాపు అలాగే ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. భారత్ రష్యన్ చమురు కోసం 'లాండ్రోమాట్'గా మారిందని కొందరు ఆరోపిస్తున్నారని దీనికంటే తప్పు మరొకటి ఉండదని ఆయన పేర్కొన్నారు. వైట్‌హౌస్ సలహాదారు పీటర్ నోవారో గత వారంలో ఉక్రెయిన్ యుద్ధాన్ని 'మోడీ యుద్ధం'గా అభివర్ణించారు. భారత్, రష్యన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ యుద్ధ యంత్రంకి నిధులు సమకూరుస్తోందని ఆరోపించారు. ఇరాన్, వెనిజులా లాగా రష్యన్ చమురుపై ప్రత్యక్ష నిషేధం లేదని పూరి పేర్కొన్నారు. జీ7, యూరోపియన్ యూనియన్ రష్యన్ చమురుపై ధరల పరిమితి వ్యవస్థను విధించాయని, ఇది చమురు సరఫరాను కొనసాగించడం, రష్యా ఆదాయాన్ని పరిమితం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. భారత్ ప్రతి లావాదేవీలు చట్టబద్ధమైనవని స్పష్టం చేశారు. భారత్ చట్టబద్ధమైన షిప్పింగ్, భీమా, సర్టిఫైడ్ వ్యాపారులు, పరీక్షించిన మార్గాల ద్వారా మాత్రమే వ్యాపారం చేసిందన్నారు. భారతదేశం ఏ నియమాలను ఉల్లంఘించలేదని, కానీ ప్రపంచ మార్కెట్‌ను స్థిరీకరించడంతో పాటు ధరలు పెరుగకుండా నిరోధించిందన్నారు. భారత్ రష్యన్ చమురు దిగుమతిని ఆపివేస్తే ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 90 నుంచి 100 డాలర్లకు చేరుకోవచ్చని పేర్కొన్నారు.

## సంక్షిప్తంగా..

### షార్ట్‌కట్‌లో వెళితే షార్ట్ అయిపోతాం:కేంద్ర మంత్రి గడ్కరీ



**నాగ్‌పూర్, సెప్టెంబరు 1:** కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మరోసారి రాజకీయాలపై తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలను మోసం చేసేవారినే గొప్ప నాయకులుగా పరిగణిస్తారని, తాను పనిచేసే రంగంలో మనస్ఫూర్తిగా నిజం మాట్లాడటం నిషిద్ధమని అన్నారు. నిర్మొహమాటంగా మాట్లాడతారనే పేరున్న గడ్కరీ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. నాగ్‌పూర్‌లో 'అఖిల భారత మహానుభావ పరిషత్తు' నిర్వహించిన ఒక కార్యక్రమంలో నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీవితంలో విజయం సాధించడానికి అడ్డదారులను ఎంచుకోవద్దని ప్రజలకు సూచించారు. ఏదైనా సాధించడానికి ఒక షార్ట్ కట్ ఉంటుంది. కానీ, మీరు షార్ట్ కట్ వాడితే, అది మిమ్మల్ని షార్ట్‌గా కట్ చేస్తుంది. అందుకే నిజాయితీ, విశ్వసనీయత వంటి విలువలను పాటించాలని ఆయన హితవు పలికారు. సమాజంలో నిజం, అంకితభావం వంటి విలువలు దీర్ఘకాలిక విజయాన్ని అందిస్తాయని గడ్కరీ పేర్కొన్నారు.

### ఇ-పెట్రోల్ వాడకంపై పిల్‌ను కొట్టివేసిన సుప్రీం




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** దేశవ్యాప్తంగా పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పుతో 2025-26 నాటికి దేశంలో ఈ20 పెట్రోల్ వాడకానికి ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. 2023 కంటే ముందు తయారైన పాత వాహనాల్లో ఇ20 పెట్రోల్ వాడటం వల్ల ఇంధన సామర్థ్యం (మైలేజీ) 6 శాతం వరకు తగ్గుతుందని నీతి ఆయోగ్ 2021 నివేదికలో పేర్కొన్న విషయాన్ని పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది షాదాన్ ఫరాసత్ కోర్టు దృష్టికి తెచ్చారు. తాము ఇ20 విధానాన్ని వ్యతిరేకించడం లేదని, అయితే పాత వాహనాల కోసం ఇ10 పెట్రోల్‌ను అందుబాటులో ఉంచాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి పిటిషనర్ వాదనలను వ్యతిరేకించారు.

### ప్రధాని మాటల స్ఫూర్తితో రోజుకు రూ.20 వేల సంపాదన


#### బీహార్ వాసి బల్వీర్ చంద్రవంశీ



**పాట్నా, సెప్టెంబరు 1:** పకోడీలు అమ్ముకుని కూడా ఉపాధి పొందవచ్చని కొన్నేళ్ల క్రితం ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఆ మాటలను స్ఫూర్తిగా తీసుకున్న బీహార్‌లోని గయ ప్రాంతానికి చెందిన బల్వీర్ చంద్రవంశీ మోడీ పేరు మీదే ఒక స్టాల్ పెట్టి రోజుకు రూ.20 వేలు సంపాదిస్తున్నారు. దరియాపూర్ గ్రామానికి చెందిన బల్వీర్ మోడీ మాటలపై విశ్వాసం ఉంచి 2017లో న 'మోడీజీ టీ అండ్ పకోడా షాప్' పేరుతో ఒక షాప్ తెరిచారు. గయ షెర్ఘాటీ రోడ్డు మార్గంలో దానిని ఏర్పాటు చేశారు. టీ, పకోడీలతో పాటు లిట్టి-చోకాను విక్రయించడం ప్రారంభించారు. తొలుత ఆయన రోజుకు రూ.100 మాత్రమే సంపాదించారు. ఇప్పుడు రోజుకు రూ.20 వేలు సంపాదించడమే కాకుండా మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగారు. కేంద్రమంత్రి జీతన్‌రామ్ మాంఝీ షెర్ఘాటీ మార్గంలో ఎప్పుడు వెళ్లినా బల్వీర్ స్టాల్ వద్ద ఆగి, టీ - పకోడీలు రుచి చూస్తుంటారు.

### రష్యా దిగుమతులతో బ్రాహ్మణులకు లబ్ధి

#### పీటర్ నవర్రో సంచలన వ్యాఖ్యలు



**న్యూయార్క్, సెప్టెంబరు 1:** అమెరికా శ్వేతసౌధం వాణిజ్య సలహాదారుడు పీటర్ నవర్రో చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఇండియా దిగుమతులపై 50 శాతం సుంకాన్ని విధిస్తున్న అంశంపై మాట్లాడుతూ బ్రహ్మణులు లాభపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ భారత ప్రజలను వాడుకుని బ్రహ్మణులు లాభపడుతున్నారని, దీన్ని ఆపాలని ఆయన అన్నారు. రష్యాకు లాండ్రీగా ఇండియా మారినట్లు ఆయన ఆరోపించారు. అమెరికాకు పోటీగా ఇండియా వాణిజ్య అసమానతలను సృష్టిస్తున్నట్లు ఆరోపించారు. ఆయన ఇంటర్వ్యూలో ప్రాఫిటీరింగ్ బ్రహ్మిన్స్ అనే పదాన్ని వాడడం చర్చనీయాంశమైంది.

1-9-TERA PAGE 8.qxd:1-9-TERA PAGE 8.qxd 1/1/02 6:57 AM Page 1



# విక్రాంత్ రుద్ర 'అర్జున్ చక్రవర్తి' థాంక్స్‌మీట్..



విక్రాంత్‌రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాని నిర్మాతశ్రీనిబ్బలనిర్మించారు. 46 ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ అందుకున్న ఈ సినిమా ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు వచ్చి ఘన విజయాన్ని అందుకుంది. ప్రేక్షకులు, విమర్శకుల నుండి అద్భుతమైన స్పందనను పొందింది. సినిమా సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతున్న నేపధ్యంలో మేకర్స్ థాంక్స్‌యూమీట్ నిర్వహించారు. థాంక్యూ మీట్‌లోడైరెక్టర్ విక్రాంత్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సినిమా చూసినఆడియన్స్ అద్భుతంగా ఉందని చెబుతున్నారు. చాలా గ్రేట్ ఫీల్స్ అంటున్నారు. ప్రేక్షకుల రెస్పాన్స్ చాలా అద్భుతంగా ఉంది. అయితే ఇంకా చాలామంది సినిమా చూడలేదు. తప్పకుండా ఈ సినిమా చూడాలని,మమ్మల్నిప్రోత్సహించాలని కోరుకుంటు న్నాను. మీ అందరూ ప్రోత్సహిస్తే, ప్రేక్షకులు ఆదరిస్తేనే మాలాంటి వారికి మరో సినిమా తీయడానికి ప్రోత్సాహం దొరుకుతుంది. ప్రేక్షకులు సినిమాని ఆదరించి కలెక్షన్స్ ఇవ్వగలిగితేనే ఇలాంటి మంచి సినిమాలు మీ ముందుకు వస్తాయి.సినిమాకి అద్భుతమైనరివ్యూస్ ఇచ్చిన మీడియా వారందరికీ ధన్యవాదాలు. మా నిర్మాత శ్రీ లేకపోతే ఈ సినిమా ఉండేది కాదు. ఎక్కడ రాజీ పడకుండా సినిమాలు తీశారు. మా టీం లేకపోతే ఈ సినిమా ముందుకు వచ్చేది కాదు. టీంలో పనిచేస్తున్న ప్రతిఒక్కరికి 'పేరుపేరునా' ధన్య వాదాలు. ఈ సినిమా మా హీరో గురించి, మా నిర్మాత గురించి చూడాలని కోరు కుంటున్నాను. ఈ సినిమా కోసం ప్రాణం పెట్టి పని చేశారు. విజయ్ అర్జేషాలు ఈ సినిమాకి డెడికేటెడ్‌గా పనిచేశారు. తప్పకుండా సినిమా చూడండి. దయానంద్ చాలా సపోర్ట్ చేశారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా తెలుగు నేర్చుకుంది సిజా. చాలా అద్భుతంగా నటించింది. మా కూనపరెడ్డిఅన్నారు 'హనురాఘవపూడి,వెట్రిమారన్, అడివిశేష్, సంపత్ నంది, హృదయ పూర్వక ధన్య వాదాలు. ఈ సినిమాకి ఇండస్ట్రీ నుంచి కూడా అద్భుతమైన రెస్పాన్స్ ఉంది. అందరూ సినిమాని థియేటర్లలో చూడాలని కోరుకుంటున్నాను. హీరో విజయరామరాజు మాట్లాడుతూ.. ఈ సినిమాకి సపోర్ట్‌చేసినమీడియా మిత్రులందరికీ థాంక్స్. ఆరు సంవత్సరాల కష్టానికి ఇంత అద్భుత మైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా అనిపించింది. మాకు సపోర్ట్ చేసిన హనురాఘవపూడికి, వెట్రిమారన్‌కి, అడివి శేష్‌కి, సంపత్ నందికి హృదయపూర్వక ధన్యవాదాలు. సినిమాను చూసిన ప్రతి ఒక్కరు చాలా అద్భుతంగా ఉందని చెబుతున్నారు. ఈ సినిమాలో నేను ఏదైనా పెర్ఫార్మెన్స్ చేశానని అంటే ఆ క్రెడిట్ అంతా మా డైరెక్టర్‌కి దక్కుతుంది. మా నిర్మాత శ్రీనికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆయన లేకపోతే ఈ సినిమా వచ్చేది కాదు. నేను ఎంత కష్టపడినా మా వెనక ఉండి ఒక కొండంత ధైర్యంతో నడిపించారు. ఒక సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడానికి ఎంత కష్టపడాలో అందరికీ తెలుసు. అరేక్కుగా మా నిర్మాత ఈ సినిమా బరువుని మోశారు. ఆయన ఎంతకష్టపడ్డారో మాకు తెలుసు. ఆయన జీవితాంతం నా గుండెల్లో ఉంటారు. ఈ సినిమాకి మంచి పాజిటివ్ రివ్యూస్ ఉన్నాయి. తప్పకుండా చూడండి. చాలా మంచి సినిమా చూసామనే అనుభూతి కలుగుతుంది. హీరోయిన్ సిజా రోజ్ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఇది నాకు చాలా స్పెషల్ ఫిలిం. ఈ సినిమాతో తెలుగులోకి రావడం చాలా ఆనందంగా ఉంది. నా తొలితెలుగు సినిమా ఇంత మంచి అద్భుతమైన రివ్యూస్ తెచ్చుకోవడం చాలా ఆనందంగా ఉంది. నాకు ఈ సినిమా అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. దేవిక పాత్రలో నటించడం అద్భుతంగా భావిస్తున్నాను. నిర్మాత శ్రీని ఈ సినిమాని గ్రేట్ విజన్ తో నిర్మించారు. విజయ్‌తో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉంది. తప్పకుండా థియేటర్స్ లో చూసి ఇంకా పెద్ద విజయాన్ని అందిస్తారని కోరు కుంటున్నాను. నిర్మాత శ్రీనిబబ్బల మాట్లా డుతూ.. సినిమాని సపోర్ట్ చేసిన మీడియా మిత్రులు అందరికీ ధన్యవాదాలు. ఈ సినిమాకి వచ్చిన రివ్యూస్, మేము ఇన్స్టాగ్రామ్ లో చేసిన సర్వే ఎగ్జాక్ట్ మ్యాచ్ అయ్యి అయ్యాయి. ఇంత అద్భుతమైన స్పందన ఇచ్చిన మీడియా మిత్రులకు నమస్కరిస్తున్నాను. యుఎస్ లో ఇండియాలో ఫ్రెండ్స్ ఫ్యామిలీ మెంబర్స్ సపోర్ట్ చేసి ఎంకరేజ్ చేశారు. ఈ సినిమాకి సపోర్ట్ చేసిన డైరెక్టర్ దయానంద్ రెడ్డి మాట్లాడుతూ, సినిమాకి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. చూసిన ప్రతి ఒక్కరూ చాలా బాగుందని చెప్తున్నారు. దాదాపు వంద సినిమాలు చేశాను. అన్ని సినిమాల్లో కల్లా ఇది నాకు చాలా స్పెషల్ సినిమా. ఇందులో రంగయ్య క్యారెక్టర్ నా కెరియర్లో ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈ థాంక్ యూ మీట్ లో మూవీ యూనిట్ అందరు పాల్గొన్నారు.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' పోస్టర్ రిలీజ్



పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా హరీష్‌శంకర్ దర్శకత్వంలో రూపొందు తోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. 'గబ్బర్ సింగ్' వంటిసంచలన విజయం తరువాత 'పవన్‌కళ్యాణ్ హరీష్‌శంకర్ కలయికలో వస్తున్న 'ఉస్తాద్‌భగత్ సింగ్' చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు(సెప్టెంబర్ 2) సందర్భంగా తాజాగా ఈ చిత్రం నుండి ప్రత్యేకపోస్టర్‌ను విడుదల చేశారు. త్రీపీస్‌సూట్, టోపీతోపూర్తిగా నల్లటిదుస్తులు ధరించి పవన్‌కళ్యాణ్ చాలా అందంగా కనిపిస్తున్నారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. పవన్ కళ్యాణ్ ఎప్పుడూ తన ప్రత్యేకమైన స్టైల్, స్వాగ్ కు ప్రసిద్ధి చెందారు. తాజాగా విడుదలైన ఈ పోస్టర్ దానిని మరో స్థాయికి తీసుకెళుతుంది. తన సినిమాలలో హీరోలను అద్భుతంగా చూపించడంలో పేరుగాంచిన హరీష్ శంకర్ పవన్‌కళ్యాణ్‌కోసం తనలోని అభిమానిని బయటకు తీసుకువచ్చి, 'ఉస్తాద్ భగత్ సింగ్' లోని ఓ పాట స్టిల్‌తో అభిమానులందరికీ మరచిపోలేని పుట్టినరోజు విందును ఇచ్చారు. అభిమానులు మరియు ప్రేక్షకుల నాడి మరెవరికీ తెలియనంతగా తనకు తెలుసని, ఈ పోస్టర్‌తో మరోసారి నిరూపించారు హరీష్ శంకర్. సెప్టెంబర్ 6న ఈ సినిమా కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్‌లో పవన్ కళ్యాణ్ తో పాటు పలువురు ప్రముఖ నటీనటులు చిత్రీకరణలో పాల్గొంటారు. రాబోయే షెడ్యూల్‌తో టాకీ భాగం దాదాపు పూర్తవుతుంది.'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు.. మాస్ ప్రేక్షకులు, యాక్షన్ ప్రియులు అత్యున్నత స్థాయి సంతృప్తిని ఇచ్చేలా ఈ చిత్రం ఉండబోతుందని నిర్మాతలు హామీ ఇస్తున్నారు.'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాకి అత్యున్నత స్థాయి సాంకేతిక బృందం పనిచేస్తోంది. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. రామ్‌లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. అయనంక బోస్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు, నీతా లుల్లా కాస్ట్యూమ్ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. కె. దశరథ్, రమేష్ రెడ్డి కథనం రాయగా, ప్రవీణ్ వర్మ, చంద్రమోహన్ రచనా సహకారం అందిస్తున్నారు. కళా దర్శకుడిగా ఆనంద్ సాయి వ్యవహరిస్తున్నారు.

# యూత్ ఆడియన్స్‌ని కట్టిపడేసే లిటిల్ హార్ట్స్

**90ఎస్** మిడిల్ క్లాస్ బయోపిక్.. ఫేమ్ మౌళి తనుజ్,అంబాజీపేట మ్యారేజి బ్యాండు.. మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్" ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండరూపొందించారు. 90ఎస్ మిడిల్ క్లాస్ బయోపిక్.. ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్‌గా రిలీజ్ చేస్తున్నారు. "లిటిల్ హార్ట్స్" సినిమా సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ షేర్ చేసుకున్నారు బన్నీ వాస్, వంశీ నందిపాటిప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ బన్నీ వాస్ మాట్లాడుతూ,"లిటిల్ హార్ట్స్" మూవీ బాగుందని వంశీ నందిపాటి చెప్పాడు. ఆ తర్వాత ఆదిత్య హాసన్ వచ్చి మూవీ గురించి వివరించాడు. సినిమా చూశాను చాలా బాగుంది. వంశీ చెప్పింది కూడా ఈ మూవీ గురించే కదా అనుకున్నాను. కంటెంట్ బాగుంది. థియేట్రికల్ గా రిలీజ్ చేద్దామని ఫిక్స్ అయ్యి, మనం చేస్తున్నామని వంశీకి చెప్పాను. క్రియేటివ్ పరంగా మేము ఇన్వాల్వ్ కాలేదు. నాకు అనిపించిన సజెషన్స్ చెప్పాను. మొత్తం వాళ్లే చేసుకున్నారు. ఇందులో నటించిన వాళ్లు కొత్తవాళ్లు లేదా ఓటీటీలో ఎక్కువ పరిచయమైనవాళ్లు. కాబట్టి ఓపెనింగ్స్ నెమ్మదిగానే ప్రారంభమవుతాయని అనుకుంటున్నాం, అయితే మ్యాట్నీ, ఫస్ట్ షో నుంచి కలెక్షన్స్ పికప్ అవుతాయనే నమ్మకం ఉంది. ఈ డేట్ తప్పితే మాకు మరో డేట్ సరైనది లేదు. 12న సినిమాలు వస్తున్నాయి. లిటిల్ హార్ట్స్.. బాగుందనే టాక్ తో ఆ వీక్ సస్టెయిన్ అయితే బెటర్



రన్ కు వెళ్తుంది. మేము 19కి వద్దామంటే ఆ తర్వాత వీక్ ఓజీ ఉంది. యూత్ కంటెంట్ తో మంచి ఎంటర్ టైన్ మెంట్‌తో "లిటిల్ హార్ట్స్" ఉంటుంది. ఎక్కడా అశ్లీలత ఉండదు. ఫ్యామిలీ అంతా కలిసి ఎంజాయ్ చేయొచ్చు. హిందీ, మలయాళ చిత్రాలకు థియేట్రికల్ గా ఉన్న అడ్వాంటేజ్ మనకు లేదు. మనం నాలుగు వారాల్లోనే ఓటీటీకి సినిమాను ఇచ్చేస్తున్నాం. మనం థియేటర్ కు చేసిన ప్రమోషన్ ఓటీటీకి పనికొస్తోంది. సినిమాలకు ప్రేక్షకులు రావాలని మనం డిమాండ్ చేయడంలో అర్థం లేదు. సినిమా బాగుంటే వాళ్లే వస్తారు. ఇది మన బిజినెస్. మల్టీప్లెక్స్ లో ఫుడ్ రేట్స్ ఎక్కువగా ఉన్నాయనేది నిజమే. సినిమా బాగుంటే ప్రేక్షకుడు ఆ ఖర్చు భరించేందుకు సిద్ధంగా ఉన్నాడు. మంచి సినిమా చూశామనే ఫీల్ లో ఫ్యామిలీ కోసం ఖర్చు పెడతాడు. "లిటిల్ హార్ట్స్" కంటెంట్ బాగుంది. ఇలాంటి మూవీ నాలుగైదేళ్ల కిందట వచ్చి ఉంటే థియేటర్స్ లో కుమ్మేసేది. ఈ రెండు మూడు వారాల్లో కూడా యూత్ ఓరియెంటెడ్ ఫన్ మూవీ రావడం లేదు. సోఅది మాకు అడ్వాంటేజ్ అవుతుందని ఆశిస్తున్నాం. గత వారం మేమొక సినిమా చేశాం. అది ఓటీటీకి పనికొస్తుందనే ప్రచారం చేశాం. ఇప్పుడు 90 థియేటర్స్‌లో రిలీజైతే తప్ప ఓటీటీ వాళ్లు కన్సిడర్ చేయడం లేదు. ఐదు షోస్ వేయాలనే రూల్ ప్రభుత్వం నుంచి ఉంది కానీ ఎవరూ పాటించడం లేదు. ఇక్కడ రూల్స్ ఎన్నో ఉంటాయి. కానీ చివరకు పాటించడమే అసాధ్యం. కరోనా టైమ్ నుంచి కంటెంట్ లో చాలా మార్పులు వచ్చాయి. ప్రచారం చేయాల్సిన తీరులోనూ మార్పులు వచ్చాయి. గతంలో పద్ధతులు ఇప్పుడు ఉపయోగపడటం లేదు. ట్రైలర్ నచ్చితేనే ప్రేక్షకులు సినిమా పట్ల ఆసక్తి చూపిస్తున్నారు. మా సంస్థ నుంచి మిత్రమండలి సినిమాను అక్టోబర్ 16న దీపావళి సందర్భంగా రిలీజ్ చేయబోతున్నాం. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి మాట్లాడుతూ,"లిటిల్ హార్ట్స్" సినిమా 80 పర్సెంట్ పూర్తై, పోస్ట్ ప్రొడక్షన్ స్టేజ్ లో మేము డిస్ట్రిబ్యూషన్ తీసుకున్నాం. ఒక ఆడియెన్‌గా మాకు అనిపించినవి సజెషన్స్ చెప్పాం."లిటిల్‌హార్ట్స్" సినిమాను మేము చూస్తున్నప్పుడు ఇది థియేట్రికల్ కంటెంట్, థియేటర్స్‌లో బ్లాస్ట్ అవుతుంది అనిపించింది. బన్నీవాస్ తన బ్యానర్ నుంచి తీసుకొస్తున్న ఫస్ట్ మూవీ ఇది. యంగ్ టీమ్ ఈ చిత్రానికి పనిచేశారు. వాళ్ల ఎనర్జీ అంతా స్క్రీన్ మీద రిఫ్లెక్ట్ అవుతుందని నమ్ముతున్నాం. తీసుకొస్తున్న కంటెంట్ చాలా బాగుంటుంది. మన చిన్నప్పటి మెమెరీస్ గుర్తు చేసేలా వాళ్ల మూవీస్, సిరీస్ లు ఉంటాయి. 90ఎస్ మిడిల్ క్లాస్ బయోపిక్ స్కూల్ జ్ఞాపకాలను, ఎయిర్ అనే సిరీస్ తో కాలేజ్ డేస్ ను గుర్తుచేశారు. ఇప్పుడు లిటిల్ హార్ట్స్ తో కాలేజ్ అయ్యాక ఒక అమ్మాయికి ప్రపోజ్ చేసిన అబ్బాయి తన లవ్ సక్సెస్ చేసుకునేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేశాడు అనేది ఎంటర్ టైన్ చేస్తుంది. కంటెంట్ అనేది మారుతోంది. మేము పొలిమేర చేసినప్పటికి ఇప్పటికి కూడా కంటెంట్ వైజ్ చాలా మార్పులు వచ్చాయి. ప్రేక్షకుల అభిరుచిలో కూడా మార్పు వచ్చింది. దానికి తగినట్లే ప్రొడ్యూసర్స్ మారాల్సి ఉంది. ఈ నెల 3వ తేదీన ఈ చిత్రానికి స్టూడెంట్స్ కోసం హైదరాబాద్, వైజాగ్, విజయవాడలో స్పెషల్ షోస్ ప్లాన్ చేస్తున్నాం. 4న పెయిడ్ ప్రీమియర్స్ వేస్తున్నాం. దాదాపు 170 థియేటర్స్‌లో రిలీజ్ చేస్తున్నాం.

# సిద్ధ రామయ్యను కలుసుకున్న రామ్‌చరణ్

**కర్ణాటక** సీఎం సిద్ధ రామయ్య ఆత్మీయ ఆహ్వానం మేరకు మర్యాద పూర్వకంగా కలుసుకున్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న పెద్ది సినిమాలోని ఒక సాంగ్ షూటింగ్ ప్రస్తుతం మైసూర్లో జరుగుతుంది. ఈ సందర్భంగా ఈ రోజు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. సిద్ధరామయ్య ఆహ్వానం మేరకు రామ్ చరణ్ మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. ఈ క్రమంలో సిద్దరామయ్య రామ్ చరణ్ ను ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా పెద్ది సినిమా గురించి కొన్ని విశేషాలను రామ్ చరణ్ సిద్ధరామయ్యకు తెలిపారు. అలాగే సినీ అంశాలు కూడా కొన్ని వీరి మధ్య చర్చకు వచ్చాయి. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్న ఒక భారీ సాంగ్ షూటింగ్ ప్రస్తుతం మైసూర్ లో శరవేగంగా జరుగుతోంది. సుమారు 1000 మందికి పైగా డాన్సర్లతో ఈ సాంగ్ షూట్ చేస్తున్నారు మేకర్స్. పెద్ది సినిమాను బుచ్చిబాబు డైరెక్ట్ చేస్తుండగా వెంకట సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్ మీద అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లు సమర్పిస్తున్నాయి .



# ఖచ్చితంగా థియేటర్స్‌లో ఎంజాయ్ చేస్తారు: శివకార్తికేయన్

**శివకార్తికేయన్** హైఆక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్ 'మదరాసి', ఎ.ఆర్. మురుగదాస్ దర్శకత్వంలో శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మించిన ఈ ప్రతిష్టాత్మక వెంచర్ ఇప్పటికే టీజర్, ట్రైలర్, రెండు చార్ట్‌బస్టర్ సింగిల్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం సెప్టెంబర్ 5న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగామేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరో శివకార్తికేయన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీ అందరినీ కలవడం చాలా ఆనందంగా ఉంది. ఇది ఎ.ఆర్. మురుగదాస్ సినిమా. మెగాస్టార్ చిరంజీవి , సూపర్ స్టార్ మహేష్ బాబు లాంటి పెద్ద స్టార్స్ ని డైరెక్ట్ చేసిన డైరెక్టర్‌మురుగదాస్. ఆయనతో కలిసి వర్క్ చేసినందుకు చాలా సంతోషంగా ఉంది. సాలిడ్ ఫిల్మ్ ఇచ్చారు. ఈ సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్ నా ప్రాణ స్నేహితుడు రాక్ స్టార్ అనిరుద్. అనిరుద్ అంటే హిట్ మిషన్. ఆయన ఇచ్చే పాటలన్నీ హిట్. సినిమా కూడా సూపర్ హిట్ అవుతుంది. ఈ సినిమాకి ప్రొడ్యూసర్ తిరుపతి ప్రసాద్. చాలా సింపుల్ పర్సన్. చాలా పెద్ద సినిమా తీశారు. కంటెంట్ ఉంటే ఎంతైనా ఖర్చు చేస్తారు,. ఆయనలో ఆ క్వాలిటీ నాకు చాలా ఇష్టం. అందుకే తెలుగు సినిమాలు తరచుగా వెయ్యి కోట్లకు వెళ్తుంటాయి. ఈ సినిమాలో రుక్మిణి హీరోయిన్. చాలా టాలెంటెడ్. ఈ సినిమాలో లవ్ యాక్షన్ రెండు పిల్లర్స్. అందులో లవ్ పోర్షన్ అద్భుతంగా రావడానికి కారణం తనే. ఈ సినిమాలో మరో పిల్లర్ విలన్ విద్యుత్ జమ్వాల్. ఆయనతో చేసే యాక్షన్ సీక్వెన్స్ చాలా క్రేజీగా ఉంటాయి .అందరూ సెప్టెంబర్ 5 థియేటర్స్‌కి వెళ్లి మద్రాసి చూడండి..ఈ సినిమాకి కూడాఅలానే ఆదరిస్తారని కోరుకుంటున్నాను. సక్సెస్ కంటే మీరు చూపించే ప్రేమే నాకు చాలా స్పెషల్. మీరందరూ మరింత ప్రేమిస్తారని కోరుకుంటున్నాను. హీరోయిన్ రుక్మిణి వసంత్ మాట్లాడుతూ, మదరాసి మా టీమ్ అందరికీ చాలా స్పెషల్ సినిమా. సెప్టెంబర్5 తర్వాత మీ అందరికీ కూడా ఫేవరెట్ సినిమా అవుతుంది. ఈ సినిమా నాకు చాలా స్పెషల్. . శివ కార్తికేయన్ ఎక్స్ట్రార్డినరీ, ప్రొడ్యూ సర్ ప్రసాద్ చాలా సపోర్ట్ చేశారు. అందరు కూడా సెప్టెంబర్ 5 తప్పకుండా థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయండి.యాక్షన్ లవ్ అన్ని ఎమోషన్స్ ఉన్న అద్భుతమైన ఎంటర్టైనర్ ఇది. కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. ప్రొడ్యూసర్ ఎన్వి ప్రసాద్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మేము తమిళ్ నుంచి తెలుగుకి సినిమాలు తీసు కొస్తుంటాం. ఫస్ట్‌టైండైరెక్టర్ మురుగదాస్ వలన తమిళ్లో చేశాం.
టాప్‌టెక్నీషియన్స్ అందరూ ఈ సినిమాకు పని చేశారు. సినిమావిజువల్ వండర్ గా ఉంటుంది. శివ కార్తికేయన్ కెరీర్ లోనే ఈ సినిమా బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అవుతుంది. బీస్ట్‌బెల్స్ ఉదయ్ మాట్లా డుతూ, నాకు ఈ సినిమాలో విఎఫ్ఎక్స్ చేసే అవకాశం ఇచ్చిన నిర్మాతలు ప్రసాద్‌కి ధన్యవాదాలు. ఈ సినిమాకి ప్రైమరీ కంపెనీగా చాలా వర్క్స్ చేసాం.ఇంత గ్రాండి యర్ సినిమా మేము చేసినందుకు చాలా గర్వంగా ఉంది .



# 'ది ప్యారడైజ్' కోసం హాలీవుడ్ కొలాబరేషన్

**నేచురల్ స్టార్** నాని మోస్ట్ ఎవైటెడ్ గ్లోబల్ యాక్షనర్ ది ప్యారడైజ్ లో ఇంతకు ముందు ఎన్నడూ చేయని ఇంటెన్స్, ఫియర్సెస్ట్ క్యారెక్టర్ చేస్తున్నారు. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో,ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్ పై నిర్మాత సుధాకర్ చెరు కూరి అత్యంత ప్రతిష్టా త్మక ప్రాజెక్ట్ నిర్మి స్తున్నారు. రాస్టేట్మెంట్, రెండు పవర్ ఫుల్ ఫస్ట్‌లుక్ పోస్టర్లతో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసిన ఈ చిత్రం బిహైండ్ ది సీన్స్ 'స్పార్క్ ఆఫ్ ప్యారడైజ్ గ్లింప్స్' తో అంచనాలని నెక్స్ట్ లెవల్ కితీసుకెళ్ళింది.'ది ప్యారడైజ్' ను గ్లోబల్ సినిమా విజన్ తో చాలా గ్రాండ్ స్కేల్ లో రూపొందిస్తున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో వచ్చిన ఫస్ట్ గ్లింప్స్ తో మేకర్స్ యూనివర్సల్ విజన్ అందరికీ అర్థమైయింది. మల్టీ లాంగ్వేజ్ రిలీజ్, బోల్డ్ ప్రమోషన్స్ అన్నీ గ్లోబల్ మూవీ దిశగానే సాగుతున్నాయి.లేటెస్ట్ అప్డేట్ ఏమిటంటే.. ది ప్యారడైస్ టీం హాలీవుడ్‌లోని కనెక్ట్ మబ్ సిన్..ఎగ్జిక్యూటివ్‌విపి ఆఫ్ క్రియేటివ్ కంటెంట్ అలెగ్జాండ్రా ఈ విస్కోంటిని కలసి సినిమా కోసం కొలాబరేషన్ డిస్కస్ చేస్తున్నారు. ఈ డెవలప్మెంట్ వాళ్ల ఇంటర్నేషనల్ ప్లాన్స్‌ని మరింత స్ట్రాంగ్‌గా ప్రజెంట్ చేస్తోంది.మొదటినుంచే ఈ ప్రాజెక్ట్‌ని రీజనల్ సినిమా లాగా కాకుండా, పాన్‌వరల్డ్ మూవీలా ట్రీట్ చేస్తున్నారు. ఆగ్రెసివ్ ప్రమోషన్స్ తో ఇప్పటి నుంచే అన్ని లాంగ్వేజెస్‌లో, మార్కెట్స్‌లో, ఆడియన్స్‌లో బజ్ క్రియేట్ అయ్యింది.2026 మార్చిలో వరల్డ్‌వైడ్ రిలీజ్‌కి రెడీ అవుతుండగా, ఇప్పటికే ట్రేడ్ సర్కిల్స్ ది ప్యారడైస్ ని ఇండియా నుంచి వచ్చే మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ గా చెబుతున్నారు.



# నవ్వుల టపాసుల 'మిత్ర మండలి'

**పండుగ** నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. ప్రేక్షకులు థియేటర్లలో నవ్వులతో నిండిన దీపావళి పండుగను జరుపుకునేలా.. 'మిత్ర మండలి' చిత్రాన్ని అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయనున్నట్లు తాజాగా చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది.
టీజర్‌తో ఆసక్తిని రేకెత్తించి, రెండు చార్ట్‌బస్టర్ పాటలతో అభిమానులను అలరించిన తర్వాత, నిర్మాతలు ఇప్పుడు ఆకట్టుకునే విడుదల తేదీ పోస్టర్‌తో పాటు ఒక వినోదభరితమైన ప్రకటన వీడియోను ఆవిష్కరించారు. బాణసంచా కాల్చడం, గ్యాంగ్ యొక్క ఉత్సాహభరితమైన శక్తితో నిండిన ఈ పోస్టర్ పండుగ వాతావరణాన్ని నెలకొల్పింది. ఇక ప్రకటన వీడియో అయితే నవ్వులు పూయిస్తూ సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతోంది. ప్రేక్షకులకు ఎంతగానో ఎదురుచూస్తున్న నవ్వుల పండుగకు నమూనా అన్నట్టుగా ఈ వీడియో ఉంది. ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ స్థాపించిన నిర్మాణ సంస్థ బి.వి. వర్క్స్



టంగుటూరు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా రాజీవ్ కుమార్ రామా వ్యవహరిస్తున్నారు. ప్రీలుక్ పోస్టర్ నుండి టైటిల్ ప్రకటన, టీజర్, పాటలు వరకు..'మిత్ర మండలి' నుండి విడుదలైన ప్రతిదీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలు ఏర్పడేలా చేసింది. ఇక ఇప్పుడు దీపావళి కానుకగా అక్టోబర్ 16న ఈ చిత్రం

సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'మిత్ర మండలి' చిత్రంహాస్యం, రహస్యం, యవ్వన శక్తి మిశ్రమంగా ప్రేక్షకులకు అపరిమిత వినోదాన్ని అందించడానికి సిద్ధమవుతోంది. నూతన దర్శకుడు విజయేందర్ ఎస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ప్రియదర్శి, నిహారిక ఎన్.ఎం., విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. వీరు వెండితెరపై నవ్వుల టపాసులు పేల్చ బోతున్నారు. అభిరుచి గల నిర్మాతలు కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్న ఈ చిత్రానికి సహ నిర్మాతగా సోమరాజు పెన్మెత్స వ్యవహరిస్తున్నారు. 'మిత్ర మండలి'కి అద్భుతమైన సాంకేతిక బృందం పని చేస్తోంది. ఆర్.ఆర్. ధృవన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి ఛాయాగ్రాహకుడిగా సిద్ధార్థ్ ఎస్.జె, ఎడిటర్‌గా పీకే, కళా దర్శకుడిగా గాంధీ నడికుడికర్, కాస్ట్యూమ్ డిజైనర్‌గా శిల్పా థియేటర్లలో అడుగు పెట్టనుందని తెలుపుతూ విడుదల చేసిన పోస్టర్, వీడియో కూడా మెప్పించి అంచనాలను రెట్టింపు చేశాయి.'మిత్ర మండలి' అనేది స్నేహం ప్రధానంగా నడిచే కథ. బాధలన్నీ మర్చిపోయి, థియేటర్లలో మనస్ఫూర్తిగా నవ్వుకునేలా ఈ సినిమా ఉంటుందని చిత్ర బృందం తెలిపింది.ఈ దీపావళికి వెండితెరపై సరదా, గందరగోళం, స్నేహం యొక్క పటాకును చూడటానికి సిద్ధంగా ఉండండి. ఎందుకంటే 'మిత్ర మండలి' చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఫన్ బాంబ్ లాగా విజృంభించడానికి వస్తోంది.చిత్రం: మిత్రమండలి. తారాగణం: ప్రియదర్శి, నిహారిక, ఎన్.ఎం., విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా, సంగీతం: ఆర్.ఆర్. ధృవన్,ఛాయాగ్రహణం: సిద్ధార్థ్ ఎస్.జెకూర్పు: దర్శకత్వం: విజయేందర్ ఎస్, నిర్మాతలు: కళ్యాణ్ మంతిన,

# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'నేను రెడీ' షూటింగ్ షురూ

**యంగ్ టాలెంటెడ్** హీరో హవీష్, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాధరావు నక్కిన క్రేజీ కాంబినేషన్ లో రూపొందుతున్న అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ఖినేను రెడీఖి. కావ్య థాపర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రాన్ని హార్నిక్స్ ఇండియా ఎల్ఎల్‌పి బ్యానర్ పై నిఖిల కోనేరు నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ రోజు రామోజీ ఫిల్మ్ సిటీలో కీలక టాకీ పార్ట్ షూటింగ్ షెడ్యూల్ ప్రారంభమైయింది. హీరోతో పాటు ప్రధాన నటీనటులపై ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.నేను రెడీ కోసం త్రినాథరావు నక్కిన తన మార్క్ లో అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైనర్ స్క్రిప్ట్ ని రెడీ చేశారు. ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా ఈ సినిమా ఉండబోతుంది. ఈ చిత్రంలో అద్భుతమైన తారాగణం నటిస్తున్నారు. బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, మురళీ శర్మ, వీటి గణేషన్, అజయ్, మురళి గౌడ్, గోపరాజు, శ్రీకాంత్ అయ్యంగర్.. ప్రముఖనటులంతా కీలకమైన పాత్రల్లో అలరించబోతున్నారు.ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం పని చేస్తోంది. స్టార్ కంపోజర్ మిక్కీ జే మేయర్ మ్యూజిక్ అందిస్తున్నారు. నిజార్ షఫీ డీవోపీ. ప్రవీణ్ పూడి ఎడిటర్. ప్రొడక్షన్ డిజైనర్ రఘు కులకర్ణి. విక్రాంత్ శ్రీనివాస్ కథ, డైలాగ్స్ అందిస్తున్నారు.నటీనటులు: హవిష్, కావ్య థాపర్, బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, మురళీ శర్మ, వి టి గణేశన్, అజయ్, ప్రదీప్ (అంతేగా), గోపరాజు, శ్రీకాంత్ అయ్యంగార్, మాణిక్ రెడ్డి, నాగ మహేష్ , సత్యనారాయణ, రచ్చ రవి, రోహన్, అనంత్ బాబు, గుండు సుదర్శన్, గుండు జీవన్, చిరాగ్ జానీ, గౌతం రాజు, మురళీ గౌడ్, సతీబాబు, ఉదయ్ భాగవతుల, వెంకట్ రెడ్డి, రమేష్, షేకింగ్ శేషు, శ్రీలక్ష్మి, రూప లక్ష్మి, మణిచందన, మహతి, హారితేజ, రోహిణి, జయవాణి, అక్షిత, స్వప్నికా, భాగ్య, ఆశ్రిత, నర్గిస్ ఫక్రి టెక్నిషియన్స్‌స్క్రీన్ ప్లే, దర్శకత్వం: త్రినాధ రావు నక్కిన
నిర్మాత: నిఖిల కోనేరు,బ్యానర్: హార్నిక్స్ ఇండియా ఎల్ఎల్‌పికథ, డైలాగ్స్: విక్రాంత్ శ్రీనివాస్..: నిజార్ షఫీఎడిటర్: ప్రవీణ్ పూడి ప్రొడక్షన్ డిజైనర్ : రఘు కులకర్ణి.సంగీతం: మిక్కీ జె మేయర్.





## పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

బొబ్బిలి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

బొబ్బిలి పట్టణంలో ఐదో వార్డులో ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే ఆర్‌విఎస్ కే.రంగారావు పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరు సహకరించి లబ్ధిదారులకు చేరే విధంగా కృషి చేయాలన్నారు. బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ బాబు బొబ్బిలి పట్టణ టిడిపి అధ్యక్షులు శ్రీనివాసరావు వెలగడ హైమావతి టిడిపి నాయకులు, రంగప్ప వలస గ్రామాల్లో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో బోరు వివాదానికి తెర

**దేశం నేతల సమక్షంలో కొత్త బోరు ఏర్పాటు**

గరివిడి సెప్టెంబర్,1 ప్రభాతవార్త



చీపురుపల్లి శాసన సభ్యులు కిమిడి కళా వెంకట రావు చొరవ తో స్థానికంగా గత కొద్దిరోజులుగా నెలకొన్న బోరు వివాదానికి తెరపడింది. మండల దేశం నాయకులు సమక్షంలో కొత్త బోరు ఏర్పాటుతో స్థానికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. మండల కేంద్రంలో గల గర్భాము రోడ్డు టీచర్స్ కాలనీ ప్రభుత్వ స్థలంలో ఉన్న మంచి నీటి బోరు ని ఒక వ్యక్తి తొలగించారు. బోరు పైపులు, పరికరాలు,ఇతర తొలగించిన నేపథ్యంలో స్థానికులు పోలీసులకు పిర్యాదు చేశారు. ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ చింత బంగార్రాజు, ఎస్ ఐ బి.లోకేశ్వర రావు వివాదాస్పద బోరు ప్రదేశానికి వెళ్లి విచారించారు. ఈ నేపథ్యంలో స్థానిక మహిళలు మంచి నీటి బోరు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కళా ను అభ్యర్ధించారు. దీంతో కొత్త బోరు ఏర్పాటుకి ఎమ్మెల్యే ఆమోదం తెలిపి మంజూరు చేశారు. బోరు తొలగించిన ప్రదేశం లో కొత్త బోరు ని మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టీడీపీ అధ్యక్షుడు ఎస్.సురేష్, చీపురుపల్లి ఏ ఎం సి డైరెక్టర్ గొట్టిముక్కల సత్తిరాజు టిడిపి నాయకులు దుక్క రామకృష్ణ, ఎం.వెంకట పతి రాజు, పాకలపాటి వర్మ రాజు, తూట శ్రీను, సీరపు శ్రీను తదితరులు సమక్షంలో ఏర్పాటు చేశారు.దీంతో గర్భామ్ రోడ్డు టీచర్స్ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యే కళా వెంకట రావు,స్థానిక దేశీయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మాట మీద నిలబడ్డ కూటమి ప్రభుత్వం:ఎమ్మెల్యే కళా వెంకట్రావు

చీపురుపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను శతశాతం పూర్తిచేస్తూ రాష్ట్రంలో మాట మీద నిలబడ్డ కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతుందని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. సోమవారం చీపురుపల్లిలోని పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. మొదటిగా సెప్టెంబరు నెలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పెన్షన్లను ఎమ్మెల్యే కళా వెంకట్రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదేవిధంగా చీపురుపల్లి మేజర్ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేయాలంటూ అధికారులకు నిర్వాహకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, ప్రభుత్వ మాజీ విప్ గద్దె బాబురావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రౌతు కామనాయుడు, కనకమాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, మాజీ ఆర్ ఇ సి ఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగాన రామారావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసనగిరి శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి హేమ సుందర్, తాసిల్దార్ ధర్మరాజు, మహిళా ప్రతినిధులు సబ్బి సోనియా ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పింఛన్ అందజేస్తాం : రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

దత్తిరాజేరు సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



రాష్ట్రంలో అర్హులైనప్రతి ఒక్కరికి పింఛన్ ఇస్తామని రాష్ట్ర చిన్న మధ్య తరహా పరిశ్రమల గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖా మంత్రి కొండపల్లి తెలిపారు కే కృష్ణాపురం గ్రామంలో టిడిపి నాయకులుతో కలిసి సోమవారం పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ అందజేశారు ఈ సందర్భంగా ఆయన సభలో మాట్లాడుతూ జిల్లాలో 2 లక్షల 76 వేల 162 మంది లంబదారులకు గాను 117 కోట్లు సామాజిక పెన్షన్ ద్వారా ఖర్చవుతుంది అన్నారు దివ్యాంగు పింఛన్లు తొలగింపు పై వైసిపి నాయకులు చేస్తున్న ప్రచారాలన్నీ అవాస్తవమని రాజకీయ లబ్ధి కోసమే వైసిపి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అర్హులైన వారందరికీ పింఛన్ ఇస్తున్నామని రాష్ట్రంలో కొత్తగా 7872 మందికి స్పౌజ్ పెన్షన్ వాటికోసం 3.14 కోట్లు రూపాయలు విడుదల చేశారని ఉదయం 9 గంటలకి 30% వరకు పింఛను పూర్తయ్యాయని మధ్యాహ్నం నానికి 90 శాతం పూర్తి చేస్తామన్నారు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 90 శాతం హామీలు నెరవేర్చార అన్నారు ఎంపీడీవో వైవి రాజేంద్రప్రసాద్ మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్ క్లస్టర్ ఇంచార్జీలు మిత్తి రెడ్డి ఈశ్వరరావు బోడ సింగి సత్యనారాయణ కర్రి దుర్గ. కర్రీ రామకృష్ణ చంటి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బడుగుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : టిడిపి సీనియర్ నాయకుడు రవి శేఖర్

నెల్లిమర్ల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



పేదలైన వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ ఆసరాగా నిలుస్తున్నదని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవిశంకర్ అన్నారు. మండల కేంద్రం నెల్లిమర్లతో పాటు గొర్లపేట, సతివాడ, బొప్పడాం గ్రామాల్లో సోమవారం జరిగిన సామాజిక పింఛన్ సొమ్ము పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తన చేతుల మీదుగా పలువురు వృద్ధులకు దివ్యాంగులకు పింఛన్ సొమ్ము అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదల సంక్షేమం కోసం తమ కోటను ప్రభుత్వం కట్టుబడి పని చేస్తున్నదని అన్నారు. పింఛన్ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సామాజిక పింఛను పథకం ఏర్పాటుతో పాటు అంచలంచెలుగా పెంపుదల చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేనని రవిశేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు జిల్లా మహిళా కార్యదర్శి లెంక హైమావతి, అవనాపు సత్యనారాయణ, రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు బొంతు వెంకటరమణ,పార్టీ నాయకులు వానపల్లి వీరభద్రరావు, బైరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, కోరాడ శ్రీనివాసరావు, టిడిపి ఎస్సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, తెలుగు యువత మండల కమిటీ అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, జగన్నాథం,మహంతి శ్రీహరి, రెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నోటు పుస్తకాలు సక్రమంగా వినియోగించుకోవాలి : ఎంఇఓ.సత్యనారాయణ

కురుపాం,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



పలువురు దాతల సహ కారం తో అందజేసిన నోటు పుస్తకాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కురుపాం విద్యాశాఖ అధికారు ఎస్.సత్యనారాయణ అన్నారు. సోమవారం యస్ సొసైటీ ఆధ్వర్యంలో కురుపాం 2, శివన్న పేట పాఠశాలలో చదువుతున్న 81 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యస్ సొసైటీ సంస్థ అందిస్తున్న ఈ సహాయాన్ని ఒక ప్రోత్సాహకంగా భావించి సక్రమంగా వినియో గించుకోవాలని సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ మాట్లాడుతూ ప్రతి ఏడాది దాతల సహకారంతో నోట్ బుక్స్ అందించే ప్రయత్నం చేస్తున్నాం ముఖ్యంగా ఎలిమెంటరీ స్కూల్లో చదువుకున్న విద్యార్థులకు నోట్ బుక్స్ కొరత ఉందని ఈ ఏడాది కురుపాం, గుమ్మ లక్ష్మీపురం మండలంలో కనీసం 1000 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ అందిస్తామని అన్నారు. మరి కొంత మంది చేతులు కలిపి పుస్తకాలు దానం చేయమని కోరారు. ఈ కార్యక్రమంలో పాటశాల ఉపాధ్యాయులు భాస్కరరావు, గౌరీ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ : ప్రభుత్వ విప్ జగదేశ్వరి

కురుపాం, సెప్టెంబర్1 ప్రభాతవార్త



పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పంపిణీ ప్రతి నెల ఒకటో తేదీ ఉదయానికే పంపిణీ జరుగుతుందని ప్రభుత్వ విప్పు కురుపాం ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి అన్నారు. సోమవారం కురుపాం నియోజకవర్గం, గుమ్మలక్ష్మీపురం మండలం, బాలేసు, గాంద్ర గ్రామాల్లో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల ఒకటవ తేదీనే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సమస్యలు తెలియజేస్తూ గ్రామస్తులు వినతిపత్రాన్ని ఎమ్మెల్యేఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అద్దాకుల నరేష్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, మాజీ ఎంపీపీ తాడంగి లక్ష్మణరావు, కొత్తవలస మాజీ సర్పంచ్ కద్రక కృష్ణారావు, పంచాయతీ కార్యదర్శి బి కృష్ణారావు, మాజీ సర్పంచ్ ధర్మారావు, నాయకులు రంజిత్ కుమార్, దాసు, పురుషోత్తం, బలరాం, సీతారాం, వెంకటరావు, చంద్రశేఖర్, సోమరావు, రమేష్, శరత్, అనీష్, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేనాని మార్గదర్శకాలు పాటిద్దాం..పార్టీ ఇంచార్జ్ వబ్బిన

శృంగవరపుకోట,సెప్టెంబర్1, ప్రభాతవార్త



జనసేన పార్టీ అధినేత,డిప్యూటీ సిఎం మన సేనాని అయిన పవన్ కళ్యాణ్ మార్గదర్శకాలను ప్రతీ ఒక్క జనసైనికుడు పాటించాలని ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ తెలిపారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఇటీవల విశాఖలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్ర జనసేన పార్టీ విశృత స్థాయి సమావేశ కార్యక్రమాల్లో నియోజకవర్గం నుంచి స్వచ్ఛందంగా జనసైనికులు పాల్గొన్నందుకు ముందుగా వారికి ధన్యవాదాలు తెలిపారు. విశృతస్థాయి సమావేశ కార్యక్రమంలో ఆఖరి రోజున సేనాని పవన్ సేనతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పార్టీ బలోపేతం అభివృద్ధిని ముందుకు ఎలా తీసుకెళ్ళాలో మార్గదర్శకాలు చేశారని వాటిని పాటించవలసిన బాధ్యత మపప ఉందన్నారు.అందువలన నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ శక్తి వంచన లేకుండా మరింత కృషి చేయాలని అధినేత పవన్ కు అండగా నిలుద్దామని ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ తెలిపారు.

## రామభద్రపురం మండలంలో గ్రీన్ అంబాసిడర్ల ఆకలి మంటలు తీర్చారా

రామభద్రపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



రాంభద్రపురం మండలంలో ఉన్నటువంటి గ్రీన్ అంబాసిడర్లకు బకాయున్న జీతాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బలస శ్రీను డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ఆందోళన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బలస. శ్రీను మాట్లాడుతూ గ్రామాలను శుభ్రం చేస్తూ ప్రజల ప్రాణాలు కాపాడుతున్నటువంటి గ్రీన్ అంబాసిడర్స్ కి సుమారుగా 10 నుంచి 18 నెలల వరకు జీతాలు బకాయి ఉంచడం చాలా అన్యాయం అన్నారు. ఇన్ని నెలలు జీతాలు బకాయి ఉంచితే వాళ్ల కుటుంబాన్ని వారు ఎలా పోషిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.పది నెలలు జీతాలు బకాయి ఉంటే మూడు నెలలు లేదా రెండు నెలలు బకాయి ఉందని చూపించడం చాలా అన్యాయం అన్నారు. వెంటనే దీనిపైన సమగ్ర దర్యాప్తు చేసి బకాయి ఉన్నటువంటి గ్రీన్ అంబాసిడర్స్ జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాత పద్ధతి వలె సర్పంచ్ అకౌంట్లో కాకుండా నేరుగా గ్రీన్ అంబాసిడర్ అకౌంట్లో జీతాలు వెయ్యాలి అని డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీడీవో గారికి వినతిపత్రం ఇచ్చి సమస్యను వివరించారు. ఎంపీడీవో గారు వచ్చే 15 వ ఆర్థిక సంఘం నిధుల నుండి తప్పకుండా జీతాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జీతాలు వెంటనే ఇవ్వకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని సిఐటియు నాయకులు, గ్రీన్ అంబాసిడర్లు హెచ్చరించారు. గొల్లపల్లి. సూర్య నారాయణ, ఎస్. రాములు, కారంగి భవాని, గుంప సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



## ప్రకాష్ రావు మాస్టారికి తెలుగు తేజం అవార్డు

నెల్లిమర్ల, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

నగర పంచాయతీ పరిధిలోని జరజాపు పేట గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు, కవి చిత్రకారుడు డాక్టర్ కడలి ప్రకాశరావు మాస్టారికి పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన శ్రీ శ్రీ కళావేదిక సంస్థ తెలుగు తేజం అవార్డును బహూకరించింది. సంస్థ అధ్యక్షుడు డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కుమార్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఎల్ఏ చదలవాడ అరవింద్ బాబు చేతుల మీదుగా మాస్టర్ కి అవార్డును ప్రశంసపత్రాన్ని అందజేశారు. అలాగే ఘనంగా సత్కరించారు. పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. మాస్టర్‌కి అవార్డు రావడం పట్ల జరజాపు పేట గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు.

## గణేష్ ఊరేగింపు నిమజ్జనంలో బీ కేర్ ఫుల్ : టౌన్ సీఐ

సాలూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



సాలూరు పట్టణ పరిధిలో ఉన్న వినాయక మండపాల నిర్వాహకులు (కమిటీ సభ్యులు ) గణేష్ ఊరేగింపు నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలని పట్టణ సీఐ అప్పలనాయుడు క్లియర్‌గా చెప్పారు. ఆయన సోమవారం మాట్లాడుతూ భారీగా వర్షాలు పడుతుండడంతో వేగవతి నది ఇంకా చెరువులు నిండుట వలన గణపతి నిమజ్జనం సమయంలో ఈతరాని వారు అలాగే చిన్నపిల్లలు నది చెరువుల్లో దిగకూడదని హెచ్చరించారు. మద్యం సేవించకుండా ఊరేగింపు నిమజ్జనంలో భక్తితో పాల్గొనాలని అలాగే ప్రమాదాలు జరగకుండా కమిటీ సభ్యులు బీ కేర్ ఫుల్‌గా ఉండాలన్నారు. మున్సిపల్ సిబ్బంది నది ఇంకా చెరువుల వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలని పలు సూచనలు చేశారు.

## దేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది ఇంటింటికి పింఛన్ల పంపిణీ

పాచిపెంట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



మండలంలో అర్హులైన వికలాంగులకు వృద్ధులకు పింఛన్లు పంపిణీ కార్యక్రమం సోమవారం ఉదయం నుండి దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో మండలంలో గల సచివాలయాలుసిబ్బందితో జోరుగా అర్హులకు పింఛన్లు పంపిణీ నిర్వహించారు. మండలంలో 6 684 మంది పింఛన్లకు అర్హులు గాక వీరిలో 5 784 మందికి పింఛన్లు ఇప్పటికి పంపిణీ చేశారు మండలంలో సుమారుగా 85 శాతం వరకు పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో పాత్ర బి వి జె పాత్రో తెలిపారు. మండల టిడిపి అధ్యక్షులు జి.యుగంధర్, పాంచాలి గ్రామంలో, అదేవిధంగా మండల కేంద్రమైన పాచిపెంటలో ఏఎంసీ డైరెక్టర్ పూసర్ల నర్సింగరావు పలువురు కార్యకర్తలు పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే కోటికి పెంట పంచాయతీ కొత్తవలస తదితర గ్రామాల్లో పిఎసిఎస్ అధ్యక్షులు మాదిరెడ్డి మజ్జా రావు, ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. అదేవిధంగా కేసలి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ టిడిపి అధ్యక్షులు ఆకు శ్రీనివాసరావు పంట భాస్కరరావు ఏ. సాయి తదితరులు ఆధ్వర్యంలో పింఛన్ల కార్యక్రమం నిర్వహించారు.

## 108 రకాల ప్రసాదాలు గణనాథునికి సమర్పణ

కురుపాం, సెప్టెంబర్1 ప్రభాతవార్త



108 రకాల ప్రసాదములు పిండి వంటలు వినాయకునికి నైవేద్యంగా చెల్లించిన భక్తులు. కురుపాం మండల కేంద్రంలో కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయకుని నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా వినాయకునికి భక్తులు 108 రకముల పిండి వంటలు నైవేద్యంగా చెల్లించారు. కురుపాంలో ప్రతి ఏడాది కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయకుని నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో భక్తులు స్వామి వారికి పూజలు జరిపిస్తుంటారు.రోజుకొక ప్రత్యేక పూజాది హోమాలు నిర్వహిస్తూ స పూజలు చేస్తుంటారు.కళింగ వైశ్య సంఘంలో గల కుటుంబ సభ్యులు 108 రకాల పిండివంటలను నైవేద్యంగా సమర్పించి పూజలు నిర్వహించారు.

## బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన డాక్టర్ సూర్యప్రకాష్

**ఊరికి ఉపకారి.... డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్- డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం -రహదారికి ఇరువైపుల 2 కిలోమీటర్ల మేర మొక్కలు నాటే కార్యక్రమం మొక్కలు నాటిన డా.సూర్య ప్రకాష్, డాక్టర్ రామ్ నరేష్, సర్పంచ్ మహేష్ -వైద్య వృత్తిలో బిజీగా ఉన్న గ్రామమంటే ఎంతో మమకారం డాక్టర్ సూర్యప్రకాష్‌కు అభినందనలు వెల్లువ**

గరుగుబిల్లి,సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



అటు తెలంగాణ ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రముఖ కార్డియాల జిస్ట్‌గా గుర్తింపు పొందిన డాక్టర్ గుల్ల సూర్యప్రరాష్ తన స్వగ్రామంరావు పల్లిలో పచ్చదనం ఫరిద విల్లేలా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సంకల్పం ఉంటే ఏకార్యక్రమమైనా విజయవంతం అవుతుందనే బలంగా నమ్మే వ్యక్తుల్లో ప్రముఖ కార్డియాలజిస్టు డా.గుల్ల సూర్యప్రకాష్ ఒకరని చెప్పక తప్పదు... ఈనేపథ్యంలో గ్రామం సమీపంలోని దేవిపాత్రుని చెరువు గట్టుపై ఆర్ అండ్ బి రహదారికి ఇరువైపులా రెండు కిలోమీటర్ల మేర నీడను ఇచ్చే దాదాపు అయిదు వందలు మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమానికి డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్ సంకల్పించారు. గ్రామాభి వృద్ధి కి అవసరమైన ఏకార్యక్ర మమును డాక్టర్ సూర్యప్రకాష్ తలపెట్టిన ప్రజా సహకారం మెండుగా ఉంటుంది. ఈ మేరకు డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో చెరువుగట్టుపై రహ దారి గురువైపులా సోమవారం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమంను చేపట్టారు. నాటిన మొక్కలు పాడవ్వకుండా సంరక్షించే బాధ్యతను గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్)తో పాటు, ఆశయ హెల్పింగ్ హాండ్స్ సంస్థ తదితరులకు అప్పజెప్పడంతో పాటు ఏదైనా ఒక కార్యక్రమం అమలు చేసినప్పుడు ఆకార్యక్రమం యొక్క లక్ష్యంతో పాటు, విజయవంతం కావా లంటి ఇందుకు గ్రామస్తులు సహకారం అవసరమని ఈమేరకు ప్రస్తు తం వేసిన మొక్కలు పాడవ్వకుండా ఉండేలా ప్రతి ఒక్కరు బాధ్యత తీసు కోవాలని డాక్టర్ సూర్యప్రకాష్ కోరారు. డాక్టర్ గుల్ల రామ్ నరేష్, గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్, మాజీ సర్పంచ్ గుల్ల కాశి నాయుడు, బొబ్బిలి శంకర్రావు తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.



## తక్కువ ధరకు రుచికరమైన ఆహారం : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

అన్నా క్యాంటీన్ల ద్వారా తక్కువ ధరకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని పేదలకు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అని రాష్ట్ర ఎం.ఎస్ఎం.వి, ఎన్నారై వ్యవహారాల శాఖమాత్యులు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గజపతినగరం మేజర్ పంచాయతీ పరిధిలో సోమవారం అన్నా క్యాంటీన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ప్రతి మేజర్ పంచాయతీలో అన్నా క్యాంటీన్లు నిర్మించాలనే సంకల్పంతో సుమారు 65 లక్షల రూపాయలు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలో 4 మేజర్ పంచాయతీల్లో ఈ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా 67 మేజర్ పంచాయతీలకు అన్న క్యాంటీన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తుందన్నారు. ఏఎంసీ చైర్మన్ పి.వి.వి. గోపాలరాజు, మాజీ ఎంపీపీ మక్కువ శ్రీధర్, పిఎసిఎస్ అధ్యక్షులు లెంక బంగారనాయుడు, ఎంపీడీవో పుష్పలత, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## జరజాపుపేటలో నేడు ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం

నెల్లిమర్ల సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట గ్రామంలో విజయనగరానికి చెందిన శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 2వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటలకు ఉచిత నేత్ర వైద్య చి కిత్స శిబిరం జరుగుతుందని నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు చెప్పారు. సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఎం.ఎల్.సి డా.పివి సూర్యనారాయణ రాజు ప్రారంభించనున్నారని ఆయన తెలిపారు. ఈ శిబిరానికి జరజాపుపేట గ్రామస్తులు పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు, కంటి సమస్యలతో బాధపడుతున్న రోగులు హాజరై శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామారావు సూచించారు. శాస్త్ర చికిత్సలకు ఎంపికైన రోగులను వెంటనే విజయనగరం తరలించి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారని తెలిపారు.

## గణేష్ ఊరేగింపు నిమజ్జనంలో బీ కేర్ ఫుల్ : రూరల్ సిఐ

లక్కవరపుకోట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



ఎస్.కోట రూరల్ పరిధిలోని ఎల్.కోట వేపాడ జామి మండలాల పరిధిలో ఉన్న వినాయక మండపాల నిర్వాహకులు (కమిటీ సభ్యులు ) గణేష్ ఊరేగింపు నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలని రూరల్ సీఐ ఎల్ అప్పలనాయుడు నిర్వాహకులకు సూచించారు ఆయన సోమవారం సూర్య ప్రతినిధి తో మాట్లాడుతూ భారీగా వర్షాలు పడుతుండడంతో నదులు ఇంకా చెరువులు పూర్తి స్థాయి లో నీటితో నిండటం వలన గణపతి నిమజ్జనం సమయంలో ఈతరాని వారు అలాగే చిన్నపిల్లలు నది చెరువుల్లో దిగకూడదని హెచ్చరించారు.అంతేకాకుండా మద్యం సేవించకుండా ఊరేగింపు నిమజ్జనంలో భక్తితో పాల్గొనాలని అలాగే ప్రమాదాలు జరగకుండా కమిటీ సభ్యులు తగిన జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. ఎక్కువ లోతు వున్నా చెరువులు వద్ద అత్యంత జాగ్రత్త గా ఉండాలి అన్నారు నిమజ్జనం సమయం లో లైట్స్ ఉండేలా చూసుకోవాలి అని తెలిపారు ఎంత సంతోషం గా మొదలు పెట్టారో అంతే సంతోషం గా ఈ చవితి ఉత్సవాలు ముగింపు ఉండాలి అన్నారు ఈ సమావేశం ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## పరిపాలన దక్షుడు "చంద్రబాబు": మంత్రి కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం, సెప్టెంబరు1, ప్రభాతవార్త



దేశంలోనే పరిపాలన దక్షత గల ముఖ్యమంత్రులలో నారా చంద్రబాబు నాయుడు ప్రథమ స్థానంలో నిలుస్తారని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముప్పై ఏళ్ళ క్రితం ఇదే రోజున (1995) రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడు, ఈ 30 ఏళ్లలో ఎన్నో వినూత్న కార్యక్రమాలను రూపకల్పన చేశారని, అభివృద్ధి, సుపరిపాలనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారన్నారు. ఈ 30 ఏళ్లలో నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేస్తూ ఎన్నో అద్భుత ఆవిష్కరణలకు బ్రాండ్‌గా నిలిచారని, ప్రజల వద్దకు పాలన, జన్మభూమి, విద్యుత్ సంస్కరణలు, టెలికం సంస్కరణలు, పిపిపి మోడల్‌లో జాతీయ రహదారుల అభివృద్ధి వంటి వినూత్న కార్యక్రమాలకు ఆద్యుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ఏఎంసీ చైర్మన్ పివివి గోపాలరాజు, మాజీ ఎంపీపీ మక్కువ శ్రీధర్, వైకుంఠం ప్రదీప్ కుమార్, శ్రీరమరెడ్డి రామ్ కుమార్, చప్ప చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దార్శనికుడు సీ.ఎం చంద్రబాబు : ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ బంగార్రాజు

నెల్లిమర్ల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



నారా చంద్రబాబు నాయుడు దార్శనికుడు అని ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గం ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. చంద్రబాబు మొదటిసారి ముఖ్యమంత్రి అయి 30 ఏళ్లు అయిన సందర్భంగా నెల్లిమర్లలోని పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం వేడుకలు నిర్వహించారు. బంగారు రాజు కేక్ కటింగ్ చేసి పార్టీ నాయకులకు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. బంగార్రాజు మాట్లాడుతూ "ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు 30 ఏళ్ల క్రితం తొలిసారి ఇదే రోజున సిఎంగా బాధ్యతలు చేపట్టారని అన్నారు. ఈ మూడు దశాబ్దాల కాలంలో 4 సార్లు సిఎంగా వ్యవహరించి చంద్రబాబు దేశంలోనే సంచలనం సృష్టించారని అన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకులు సువ్వాడ రవి శేఖర్, మండల పార్టీ అధ్యక్షులు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, కార్యదర్శి లెంక అప్పలనాయుడు, పార్టీ నాయకులు పంచాది సూరినాయుడు, అవనాపు సత్యనారాయణ, పోతల రాజప్పన్న, నల్లం శ్రీనివాసరావు, తాడ్డి సత్యనారాయణ, వానపల్లి వీరభద్రరావు, బైరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించే సంస్థ ఎల్ఐసి

గరివిడి సెప్టెంబర్,1 ప్రభాతవార్త



ప్రజలకు మెరుగైన సేవలు అందించే మేలైన సంస్థ ఎల్ఐసి ఒక్కటేనని చీపురుపల్లి డిఎస్పీ సూరాడ రాఘవులు అన్నారు. స్థానిక జీవిత బీమా కార్యాలయంలో సంస్థ 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చీపురుపల్లి డిఎస్పి సూరాడ రాఘవులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీమా సంస్థల్లో ఎల్ఐసి నమ్మకమైన సంస్థగా నిలిచిందన్నారు. దేశ ఆర్థిక రంగంలో ఎల్ఐసి కీలకంగా నిలిచిందని ఆయన స్పష్టం చేశారు. బ్రాంచ్ మేనేజర్ బి.వి.కుమార్, చీపురుపల్లి సిఐ జి.శంకర్రావు, గరివిడి ఎల్ఐసి క్లాస్ వన్ ఉద్యోగుల సంఘ ప్రతినిధి జెజె రామారావు, బీమా ఎంప్లాయిస్ సంఘ అధ్యక్ష,కార్యదర్శులు సిద్దార్థ, వెంకటేష్,సంస్థ ప్రతినిధులు ఉద్యోగులు ఎన్.సత్యనారాయణ,కృష్ణ ప్రసాద్,ఎం.పి నాయుడు, కంది సత్యనారాయణ, చంద్రశేఖర్, ఏజెంట్లు పాల్గొన్నారు.

## దివంగత రాజశేఖర రెడ్డి వర్ధంతి వేడుకల్లో వైసీపీ నేతలు పాల్గొవాలి..

గుర్ల, సెప్టెంబరు1ప్రభాతవార్త

నేడు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు కెల్ల జంక్షన్ వద్ద నిర్వహించనున్నట్లు మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పాల్గొంటారు అన్నారు.మండలంలో ఉన్న గౌరవ సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ అనుబంధ సంఘాల సభ్యులు, మండల కమిటీ సభ్యులు, వార్డు మెంబర్లు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆ మహనీయుని వర్ధంతి వేడుకలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**VIZIANAGARAM MUNICIPAL CORPORATION**

e-Proc.short NIT No.1269/28/E/TO/2025-26, Dt.01-09-2025

Laying of Speed Breakers with Bituminous Materials, Printing and Pasting of Flex Banners, Repair of Taurus Vechicle under General funds, Est. Rs. 12.07 Lakhs.

| | |
|---|---|
| Download start date & time | Dt.03-09-2025 from 3.30 P.M. |
| Download end date & time | Dt.08-09-2025 upto 3.30 P.M. |
| Bid Submission Closing Date&Time | Dt.08-09-2025 upto 4.00 P.M. |
| Bid opening date & time | Dt.08-09-2025 upto 4.30 P.M. |

Contact Nos. 9849908295, 9849907020.
Further details can be seen at www.apeprocurement.gov.in
For COMMISSIONER

**బ్యాంక్ ఆఫ్ బరోడా**
Bank of Baroda
ROSAR బ్రాంచ్, రీజనల్ ఆఫీస్
10-1-44/10&11, పీజె ప్లాజా, 4వ ఫ్లోర్, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం - 530003 (ఆం.ప్ర), ఫోన్: 0891-2576003

**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.**

బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్ తరఫున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో ROSAR బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.

అటు తర్వాత, బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్ కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీనత తీసుకోవటమైనది మరియు SARFAESI చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.

కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.

మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

ఋణగ్రహీతల వివరములు : **శ్రీమతి లింగం పార్వతీ దేవి,** ఫ్లాట్ నెం.502, 4వ అంతస్తు, వి.కె. టవర్స్, నాయుడు కాలనీ, తోటపాలెం, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535003.**(Baroda Housing Loan A/c No. 82710600005961 & Baroda Top-up Loan A/c No. 82710600006048 & Baroda Home Suvidha Personal Loan A/c No. 82710600006054).**

| డిమాండ్ నోటీసు తేది: | స్వాధీనత నోటీసు తేది: | స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది: | రూల్ 8(6) నోటీసు తేది: |
|---|---|---|---|
| 12-06-2024 | 23-09-2024 | 29-09-2024 | 31-07-2025 |

చెల్లించవలసిన మొత్తం: తేది.09.06.2024 నాటికి రూ.33,29,570/- + అన్‌సర్వీస్‌డ్ వడ్డీ మరియు తేది.10-06-2024 నుండి వర్తించని వడ్డీ + లీగల్ మరియు ఇతర ఛార్జీలతో సహా.

స్థిరాస్తి వివరములు:
విజయనగరం జిల్లా, విజయనగరం ఎస్ఆర్ఓ., విజయనగరం మున్సిపాలిటీ, విజయనగరం 1 బిట్, నాయుడు కాలనీ, డి.నెం.20-21-18 లేన్, ప్లాట్ నెం.34 మరియు 160, ఎస్.నెం. 89/21 పార్ట్ లోని 600 చ॥గ॥ల మొత్తంలో 20 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల వి.కె. టవర్స్ నాల్గవ అంతస్తు నందు కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో కలిపి 1000 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఆర్‌సిసి స్లాబ్ భవనం నందు గల నివాస ఫ్లాట్ నెం.502 యావత్తు ఆస్తి. భవనమునకు హద్దులు: తూర్పు : మెస్సర్స్ పాస్‌వర్క్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన 700 చ॥గ॥ల ఖాళీ స్థలం, పడమర : 30 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, ఉత్తరం : శ్రీ రామ నారాయణ రెసిడెన్సీ, దక్షిణం : ప్లాట్ నెం.161 యొక్క ఖాళీ స్థలం. వి.కె. టవర్స్ లోని నాల్గవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.502కు హద్దులు: తూర్పు : వరండా, దక్షిణం : ఫ్లాట్ నెం.503, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

తేది : 31-07-2025 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం | బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్, విశాఖపట్నం

02-09pg10.qxdo/p:02-09pg10.qxd 1/1/02 7:44 AM Page 1



# టీ20లో.. డేంజర్ బ్యాటర్లు



హెన్రిచ్ క్లాసెన్



సూర్యకుమార్ యాదవ్



అభిషేక్ శర్మ

## జాబితాలో ఇద్దరు భారత్ ప్లేయర్లు

**న్యూఢిల్లీ:** టి20 అంటేనే దూకుడు, రన్స్, వికెట్స్, సెంచరీలతో ఆద్యాంతరం ఉత్కంఠభరితం. అటువంటి టి20లో ప్రమాదకర బ్యాటర్లు కూడా ఉన్నారు. ఈ జాబితా లో ఇద్దరు టీమిండియా, ఓ దక్షిణాఫ్రికా ప్లేయరు ఉన్నారు. ఈ ముగ్గురు బ్యాటర్లు టి20 క్రికెట్‌లో తమ విధ్వంసక బ్యాటింగ్‌తో ప్రపంచవ్యాప్తంగాగుర్తింపు పొందారు. వీరిలో హెన్రిచ్ క్లాసెన్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించినప్పటికీ, అతని ఆటతీరు ఇంకా ప్రశంసలు అందుకుంటోంది. అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ ఇద్దరూ ప్రస్తుతం భారత టి20 జట్టులో కీలక సభ్యులుగా కొనసాగుతున్నారు. దక్షిణాఫ్రికాకు చెందిన హెన్రిచ్ క్లాసెన్ ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్‌గా గుర్తింపు ఉంది. హెన్రిచ్ క్లాసెన్‌ను అత్యుత్తమ బ్యాటర్‌గా ఎంచుకోవడానికి ప్రధాన కారణం, అతను అరుదైన రీతిలో సిక్సర్లు కొట్టగల సామర్థం. ఇది అతన్ని ఇతర బ్యాటర్ల నుంచి ప్రత్యేకంగా నిలబెడుతుంది.

క్లాసెన్ దక్షిణాఫ్రికా తరఫున, అలాగే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో తన విధ్వంసకర బ్యాటింగ్‌తో కీలక ఆటగాడిగా నిలిచాడు. క్లాసెన్ ఈ ఏడాది ప్రారంభంలో అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించినప్పటికీ, అతని దూకుడు బ్యాటింగ్ ఇప్పటికీ గుర్తింపు పొందింది. అలాగే ఎడమచేతి వాటం బ్యాటర్ అభిషేక్ శర్మ పవర్ హిట్టింగ్‌తో భారత జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. అభిషేక్ ఇప్పటికే తన చిన్న టి20 కెరీర్‌లో రెండు సెంచరీలు సాధించాడు. అభిషేక్ ఇంగ్లాండ్‌పై వాంఖడేలో సాధించిన సెంచరీని కూడా రికార్డుగా ఉంది. ఐపిఎల్‌లో అతని అద్భుత ప్రదర్శన, నిలకడగా పరుగులు సాధించడం కూడా ఈ జాబితాలో చేరడానికి ప్రధాన కారణం. ఇక సూర్యకుమార్ యాదవ్ విషయానికి వస్తే భారత టి20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. సూర్య వద్ద ఉన్న అనేక రకాలైన వినూత్న షాట్‌లు, అన్ని దిశల్లోనూ బంతిని బాదగలిగే సామర్థం అతన్ని ఈ జాబితాలో చేర్చడానికి దోహదపడ్డాయి. సూర్య కుమార్ టీ20 ఫార్మాట్‌లో ఇప్పటికే తన ముద్ర వేశాడు. భారత జట్టుకు ఒక కీలక సభ్యుడిగా కొనసాగుతున్నాడు.



## ఇంటర్నేషనల్ గ్రాండ్ ప్రిక్స్..
# భారత్‌కు డబుల్స్ టైటిల్స్
### వంశ్-శ్రావణి, అన్య-ఏంజెల్‌కు 2 స్వర్ణాలు

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ గ్రాండ్‌ప్రిక్స్‌లో భారత్ ప్లేయర్లు డబుల్స్ టైటిల్‌ను గెలుచుకున్నారు. పూణేలో జరిగిన 2025 ఇండియా జూనియర్ ఇంటర్నేషనల్ గ్రాండ్ ప్రిక్స్‌లో యువ భారత షట్లర్లు వంశ్ దేవ్-శ్రావణి వాలేకర్, ఆన్య బిష్ట్-ఏంజెల్ పునేరా డబుల్స్ ఈవెంట్లలో రెండు టైటిళ్లను సాధించారు. జపాన్‌కు చెందిన కజుమా కవానో అండర్19 పురుషుల సింగిల్స్, డబుల్స్‌ను గెలుచుకుని చిరస్మరణీయమైన డబుల్ కిరీటాన్ని సాధించాడు. ఆల్ ఇండియా మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో, అన్‌సీడెడ్ ద్వయం వంశ్ దేవ్-శ్రావణి వాలేకర్ 21-12, 21-13 తేడాతో రెండవ సీడ్ సి లాల్రామ్‌సంగా-తారిణి సూరిని ఓడించి కేవలం 28 నిమిషాల్లోనే స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. అలాగే అండర్19 మహిళల డబుల్స్‌లో, మరో అన్‌సీడెడ్ భారత జంట, అన్య బిష్ట్-ఏంజెల్ పునేరా, జపాన్‌కు చెందిన ఐదవ సీడ్ అయోయ్ బన్నో-యుజు ఉనోలపై తలపడింది. తొలి గేమ్‌ను 21-23 తేడాతో కోల్పోయిన తర్వాత, భారత ద్వయం 21-12 తేడాతో ఆధిపత్య విజయంతో పుంజుకుంది. ఆ తర్వాత 70 నిమిషాల పాటు జరిగిన ఉత్కంఠభరితమైన పోరాటంలో 21-17 తేడాతో స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. జపనీస్‌తో జరిగిన ఫైనల్‌లో తొమ్మిదో సీడ్ కజుమా కవానో 23-21, 18-21, 25-23 తేడాతో రెండో సీడ్ హ్యుగా టకానోను ఓడించింది. అలాగే యుజునో వటనాబె 16-21, 21-13, 21-17 తేడాతో పదో సీడ్ యురికా నాగఫుచిని ఓడించి అండర్ 19 మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుంది. దీంతో భారత్ రెండు బంగారు పతకాలు, ఒక రజతం మరియు నాలుగు కాంస్య పతకాలతో ముగించింది.

## ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో..
## ఓడిన సాత్విక్, చిరాగ్ జోడీ



**న్యూఢిల్లీ:** బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్ షిప్ 2025లో భారత స్టార్ బ్యాడ్మింటన్ జోడీ సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టికి నిరాశ ఎదురైంది. సెమీఫైనల్ మ్యాచ్‌లో ఈ భారత జోడీ చైనాకు చెందిన చెన్ బో యాంగ్, లియూ యి జోడీ చేతిలో ఓడిపోయింది. దీంతో ఫైనల్‌కు ప్రవేశించే అవకాశం కోల్పోయి కాంస్య పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఫ్రాన్స్‌లో ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్ మొదటి రెండు గేమ్స్‌లో భారత జోడీ అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. తొలి గేమ్‌లో సాత్విక్-చిరాగ్ 9-3 ఆధిక్యాన్ని సాధించారు. అయితే ఆ తర్వాత చైనా జోడీ పుంజుకుని 21-19తో తొలి గేమ్‌ను గెలుచుకుంది. రెండో గేమ్‌లో భారత జోడీ మళ్లీ తమ పట్టు నిలుపుకుని 21-18తో గెలిచి మ్యాచ్‌ను సమం చేసింది. మూడో, చివరి గేమ్‌లో చైనా జోడీ మరోసారి తమ ఆటను మెరుగుపరుచుకుని 21-12తో భారత జంటను ఓడించి మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. ఈ ఓటమితో ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో భారత బృందం ప్రయాణం ముగిసింది. గతంలో ఈ భారత జోడీ ఇండోనేషియా, సింగపూర్, చైనా ఓపెన్ టోర్నమెంట్‌లలో క్వార్టర్ ఫైనల్స్ వరకు చేరుకుంది. సాత్విక్‌చిరాగ్ జోడీకి ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఇది రెండో కాంస్య పతకం. గతంలో 2022లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కూడా ఈ జోడీ కాంస్య పతకాన్ని గెలుచుకుంది.





## ఫిడే ర్యాంకింగ్స్‌లో..
# వరల్డ్ నంబర్ 1గా కార్ల్‌సన్
## అత్యున్నత స్థాయికి ప్రజ్ఞానంద

**న్యూఢిల్లీ:** ఫిడే ర్యాంకింగ్స్‌లో భారత్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద తనకెరీర్‌లో అత్యున్నత స్థాయికి చేరుకున్నాడు. అత్యున్నత ర్యాంక్ పొందిన భారతీయ మహిళ కోనేరు హంపి, ఆమె ప్రపంచంలో 6వ స్థానంలో ఉంది. ఇక కార్ల్‌సెన్ ప్రపంచ నంబర్ 1 స్థానంలో కొనసాగుతున్నాడు. అతని తర్వాత అమెరికన్ గ్రాండ్‌మాస్టర్లు హికారు నకమురా మరియు ఫాబియానో కరువానా వరుసగా 2 మరియు 3 స్థానాల్లో ఉన్నారు. క్లాసికల్ రేటింగ్ అప్‌డేట్‌లో ఆర్ ప్రజ్ఞానంద కెరీర్‌లో అత్యధికంగా 2785ఎ లో స్కోరు సాధించాడు. దీంతో మొత్తం మీద అతన్ని 4వ స్థానంలో చేరుకున్నాడు. అంతేకాకుండా భారతదేశంలో అత్యధిక రేటింగ్ పొందిన క్లాసికల్ ఆటగాడిగా నిలిచాడు. ఆగస్టులో సింక్‌ఫీల్డ్ కప్‌లో ప్రజ్ఞానంద రెండవ స్థానంలో నిలిచాడు. ఇది అతనికి ఆరు రేటింగ్ పాయింట్లను సంపాదించిపెట్టింది. ఇక భారతదేశపు ఇతర అగ్రశ్రేణి క్లాసికల్ ఆటగాళ్లలో అర్జున్ ఎరిగైసి 5వ స్థానంలో (2771 ఎలో) మరియు ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ డి గుకేష్ 6వ స్థానంలో (2767 ఎలో) ఉన్నారు. గ్లోబల్ టాప్ 10లో చోటు దక్కించుకున్న ప్రముఖ ఆటగాడు జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్. అతను చెన్నై గ్రాండ్ మాస్టర్స్ 2025లో ఆధిపత్య ప్రదర్శన తర్వాత 21 రేటింగ్ పాయింట్లు సాధించి ఎలైట్ బ్రాకెట్‌లోకి దూసుకెళ్లాడు.

## వరల్డ్ టేబుల్ టెన్నిస్‌లో.. రన్నరప్‌గా హర్మీత్



**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబల్ టెన్నిస్ ఫీడర్ 2025 ఒలోమోక్‌లో భారత్ ఆటగాడు హర్మీత్ దేశాయ్ పురుషుల సింగిల్స్‌లో రన్నరప్‌గా నిలిచాడు. చెక్ రిపబ్లిక్‌లోని ఓలోమాక్‌లో జరిగిన ఈ పోటీలో మూడో సీడ్ దేశాయ్, 38 నిమిషాల పాటు జరిగిన టైటిల్ పోరులో ఇరాన్‌కు చెందిన నోషాద్ అలామియన్‌తో జరిగిన హోరాహోరీ పోరులో 9-11, 11-6, 8-11, 11-9, 8-11 తేడాతో ఓడిపోయాడు. ఏడో సీడ్ చేతిలో భారత ఆటగాడు ఓటమి పాలయ్యాడు. చివరికి నిర్ణయాత్మక ఆట అంతా క్యాచ్‌అప్ ఆడాల్సి రావడంతో అతను కుప్పకూలిపోయాడు. పురుషుల సింగిల్స్ ఫైనల్‌కు చేరుకోవడానికి దేశాయ్ అంతకుముందు జపాన్‌కు చెందిన సోటా నోడాను వరుస గేమ్‌లలో 3-0 తేడాతో ఓడించాడు. టోర్నమెంట్‌లో తన ప్రచారాన్ని మొదటి రౌండ్‌లో ఇమాన్యుయేల్ ఒటల్వారోపై 3-0 తేడాతో ప్రారంభించాడు. ఆ తర్వాత దేశాయ్ రెండో రౌండ్‌లో జాకుబ్ జెలింకాను 2-3 తేడాతో ఓడించి, జపాన్‌కు చెందిన ర్యుసేయ్ కవాకమిపై 3-1 తేడాతో విజయం సాధించాడు. ఆ తర్వాత అతను సెమీస్‌లో నోడాను ఓడించే ముందు క్వార్టర్ ఫైనల్స్‌లో లారెన్స్ డెవోస్‌ను 3-1 తేడాతో ఓడించాడు.

# రూ.1.05 లక్షలకు చేరిన తులం బంగారం!



**ముంబయి,సెప్టెంబరు 1:** బంగారం ధరలు, వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా భారత్‌లో రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. ఎంసీఎక్స్‌లో బంగారం ధర పాత రికార్డులన్నీ బద్దలు కొడుతూ సరికొత్త రికార్డులను నెలకొల్పింది. సోమవారం పసిడి, వెండి ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ ప్రకారం.. సోమవారం బంగారం రూ.2,404 పెరిగి తులం ధర రూ.1,04,792కి చేరుకుంది. మరోవైపు, వెండి ధర రూ.5,678 పెరిగి కిలోకు రూ.1,23,250కి పెరిగింది. సోమవారం బంగారం, వెండి ధరలు పెరగడానికి కారణం యూఎస్ డాలర్ బలహీనపడడం, సెప్టెంబర్‌లో ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు తగ్గించే అంచనాలు, ట్రంప్ సుంకాలకు సంబంధించిన అనిశ్చితి నేపథ్యంలో బంగారం ధరలు పెరిగినట్లు తెలుస్తోంది. యూఎస్ సుంకాల కారణంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు బంగారానికి దన్నుగా నిలుస్తున్నాయని ఈ క్రమంలో డిమాండ్ పెరుగుతోందని నిపుణులు అంచనా. ఈ ఏడాది బంగారం తులానికి రూ.1.08లక్షల వరకు పెరిగే అవకాశం ఉందని, వెండి ధర కూడా కిలోకు రూ.1.30లక్షలు చేరుకునే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఒకటో తేదీ నుంచి ఇప్పటి వరకు 24 క్యారెట్ల బంగారం ధర రూ.76,162 నుంచి రూ.1,04,792కి పెరిగింది. ఈ సమయంలో మొత్తం బంగారం ధర రూ.28,360 వరకు పెరిగింది. అదే సమయంలో వెండి కిలోకు రూ.86,017 నుంచి రూ.1,23,250కి చేరుకుంది. ఏకంగా రూ.37,233 ధర పెరిగింది. గతేడాది బంగారం రూ.12,810 పెరగడం విశేషం. ప్రస్తుతం ఢిల్లీలో 24 క్యారెట్ల తులం పసిడి ధర రూ.1,06,030 ఉండగా 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.97,200 గా ఉన్నది. ఇక ముంబయి నగరంలో 24 క్యారెట్ల పుత్తడి రూ.1,05,880 ఉండగా 22 క్యారెట్ల బంగారం ధర రూ.97,050 వద్ద ట్రేడవుతుంది. కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,05,880 ఉండగా 22 క్యారెట్ల పసిడి ధర రూ.97,050 వద్ద కొనసాగుతుంది.

వాస్తవానికి గతవారంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఫెడరల్ అప్పీల్స్ కోర్టులో ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. ట్రంప్ వాణిజ్య భాగస్వామ్య దేశాలపై విధించిన సుంకాలను కోర్టు తప్పుపట్టింది. ట్రంప్ అధ్యక్ష అధికారులను దుర్వినియోగం చేశారని కోర్టు పేర్కొంది. అయితే, సుప్రీంకోర్టులో అప్పీల్ చేసేందుకు కోర్టు అక్టోబర్ 14 వరకు అవకాశం ఇచ్చింది. ఆ క్రమంలో డాలర్ బలహీనపడింది. పెట్టుబడి దారులు బంగారం కొనుగోళ్లపై ఆసక్తి చూపించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల ప్రణాళిక, వాణిజ్య యుద్ధం భయం కారణంగా పెట్టుబడి దారులు బంగారం సురక్షితంగా ఉంటుందని భావించి కొనుగోలు చేస్తున్నారని బులియన్ వ్యాపారులు చెబుతున్నారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి పతనం కూడా బంగారం పెరగడానికి కూడా మారడానికి ప్రధాన కారణం. మరో వైపు చైనా, రష్యా వంటి దేశాలు పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేయడంతో మార్కెట్లో బంగారం డిమాండ్ పెరిగింది. రష్యాఉక్రెయిన్ యుద్ధం ముగియకపోవడంతో అస్థిరత కారణంగా పెద్ద ఎత్తున బంగారంపై పెట్టుబడులు పెడుతున్నారు.

# జిఎస్‌టి వసూళ్లు రూ.1.86 లక్షలకోట్లు

వాణిజ్యం




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా ఉందనడానికి సంకేతంగా వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) వసూళ్లు మరోసారి రికార్డు స్థాయిలో నమోద య్యాయి. ఆగస్టు నెలలో జిఎస్‌టి ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ. 1.86 లక్షల కోట్లు సమకూరినట్లు కేంద్ర ప్రభుత్వం సోమవారం గణాంకాలు విడుదల చేసింది. గత ఏడాదితో పోలిస్తే ఇది 6.5 శాతం అధికం. వరుసగా ఎనిమిదో నెల జిఎస్‌టి వసూళ్లు రూ. 1.8 లక్షల కోట్ల మార్కును దాటడం దేశంలో పెరుగుతున్న ఆర్థిక కార్యకలాపాలకు అద్దం పడుతోంది. ఆగస్టు నెలలో దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన ఆదాయం 9.6 శాతం పెరిగి రూ. 1.37 లక్షల కోట్లకు చేరింది. అయితే, దిగుమతులపై పన్ను 1.2 శాతం తగ్గి రూ. 49,354 కోట్లుగా నమోదైంది. రీఫండ్స్ మినహాయించిన తర్వాత నికర జిఎస్‌టి ఆదాయం రూ. 1.67 లక్షల కోట్లుగా ఉందని, ఇది గత ఏడాదితో పోలిస్తే 10.7 శాతం వృద్ధిని సూచిస్తోందని ప్రభుత్వం తెలిపింది.

ఈ సానుకూల పరిణామాల నేపథ్యంలో జిఎస్‌టి మండలి త్వరలో సమావేశం కానుంది. ఈ సమావేశంలో పన్నుల హేతుబద్ధీకరణపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. చాలా వస్తువులపై 5 శాతం, 18 శాతం చొప్పున రెండు శ్లాబులను ప్రవేశపెట్టడం, సిగరెట్లు, పొగాకు, చక్కెర పానీయాల వంటి 'సిన్ గూడ్స్'పై 40 శాతం ప్రత్యేక పన్ను విధించడం వంటి ప్రతిపాదనలపై చర్చించనున్నారు. ఇదే సమయంలో, ప్రముఖ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ భారత ఆర్థిక వ్యవస్థపై తన అంచనాలను మరింత మెరుగు పరిచింది. ఏప్రిల్‌జూన్ త్రైమాసికంలో దేశ జిఎస్‌టి 7.8 శాతం వృద్ధిని నమోదు చేయడంతో, 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను భారత వృద్ధి రేటు అంచనాను గతంలోని 6.2 శాతం నుంచి 6.7 శాతానికి పెంచుతున్నట్లు తన నివేదికలో పేర్కొంది. రాబోయే పండుగల సీజన్, జిఎస్‌టి పన్నుల్లో కోతల అంచనాలు దేశీయ డిమాండ్‌కు ఊతమిస్తాయని, ఇది ఎగుమతుల్లో తగ్గుదలను భర్తీ చేస్తుందని మోర్గాన్ స్టాన్లీ అభిప్రాయపడింది. జిఎస్‌టి రేట్ల తగ్గింపు వల్ల వృద్ధి రేటుకు సుమారు 50 బేసిస్ పాయింట్ల (0.5%) మేర ప్రయోజనం చేకూరుతుందని అంచనా వేసింది.

# రూ2వేల కోట్లు దాటిన యుపిఐ లావాదేవీలు!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** భారతదేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ అంటే యూపీఐ చారిత్రక మైలురాయిని అధిగమించింది. చరిత్రలో తొలిసారిగా ఒకే నెలలో 20 బిలియన్ల అంటే భారతీయ కరెన్సీలో రూ.2 వేల కోట్లు లావాదేవీల మార్కును దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. ఆగస్టు నెలకు సంబంధించిన గణాంకాలను నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) సోమవారం విడుదల చేసింది. ఎన్‌పిసిఐ గణాంకాల ప్రకారం, ఆగస్టులో మొత్తం 20.01 బిలియన్ల యూపీఐ లావాదేవీలు జరిగాయి. జులై నెలలో నమోదైన 19.47 బిలియన్ల లావాదేవీలతో పోలిస్తే ఇది 2.8 శాతం అధికం. వార్షిక ప్రాతిపదికన చూస్తే ఈ వృద్ధి 34 శాతంగా ఉంది. ఇక లావాదేవీల విలువ పరంగా ఆగస్టులో రూ. 24.85 లక్షల కోట్లు నమోదైంది. గత ఏడాదితో పోలిస్తే ఇది 24 శాతం పెరుగుదల కావడం విశేషం. సగటున రోజుకు 645 మిలియన్ల లావాదేవీలు జరిగాయని ఎన్‌పిసిఐ తెలిపింది. గత కొన్ని నెలలుగా యూపీఐ లావాదేవీలు స్థిరంగా పెరుగుతున్నాయి. ఈ ఏడాది జూన్‌లో 18.40 బిలియన్ల లావాదేవీలు వాటి విలువ రూ. 24.04 లక్షల కోట్లు నమోదు కాగా, జులైలో అది 19.47 బిలియన్లకు అంటే వాటి విలువ రూ. 25.08 లక్షల కోట్లకు చేరింది. ఇదే ఊపును కొనసాగిస్తూ ఆగస్టు 2న ఒకే రోజు 700 మిలియన్ల లావాదేవీలతో మరో రికార్డును కూడా యూపీఐ సాధించింది. ఇటీవల ఎస్బీఐ రీసెర్చ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం, డిజిటల్ చెల్లింపుల్లో మహారాష్ట్ర అగ్రస్థానంలో నిలిచింది. జులై నెలలో మొత్తం లావాదేవీల్లో మహారాష్ట్ర వాటా 9.8 శాతంగా ఉండగా, కర్ణాటక 5.5 శాతం, ఉత్తరప్రదేశ్ 5.3 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ముఖ్యంగా వినియోగదారుల నుంచి వ్యాపారులకు చేసే పీ2ఎం చెల్లింపులు గణనీయంగా పెరిగాయని ఈ నివేదిక వెల్లడించింది. 2020 జూన్ లో మొత్తం లావాదేవీల్లో వీటి వాటా కేవలం 39 శాతంగా ఉండగా, ఈ ఏడాది జులై నాటికి అది 64 శాతానికి పెరిగింది. దేశంలో చలామణిలో ఉన్న నగదు (సిఐసి) వృద్ధి కంటే యూపీఐ లావాదేవీల వృద్ధి చాలా వేగంగా ఉందని,



## లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, సెప్టెంబరు 1:** నష్టాలబాటలో గతవారం మొత్తం కొనసాగిన స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాలతో మెరిసాయి. జిఎస్‌టి సంస్కరణలు, అంచనాలకు మించిన జిడిపి గణాంకాలువంటి అంశాలు మార్కెట్ సెంటిమెంట్‌కు మద్దతిచ్చాయి. దీనితో సెన్సెక్స్,నిఫ్టీసూచీలు లాభాల్లోనే ముగిసాయి. సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా లాభపడితే నిఫ్టీ 24,600కిపైగా దూసుకుపోయింది. ఉదయం 79,828.99 పాయింట్లవద్ద ప్రారంభం అయిన సెన్సెక్స్ తొలుత కొంత హెచ్చుతగ్గులకు లోనయింది. తర్వాత కీలక రంగాల షేర్లలో కొనుగోళ్లు మార్కెట్‌ను ముందుకు లాగాయి. దీనితో ఇంట్రాడేలో 80,406 పాయింట్ల గరిష్టానికి చేరిన సూచీ చివరకు 554.84 పాయింట్లు లాభపడి 80,364.49 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ 198.20 పాయింట్లు పెరిగి 24,625.05 వద్దస్థిరపడింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8శాతం జిడిపి వృద్ధినమోద యింది. షాంగై సహకార సదస్సులో ప్రధానిమోడీ పాల్గొనడం, ట్రంప్ టారిఫ్‌లు, రాజకీయ భౌగోళిక ఉద్రిక్తతల తరుణంలో ఈ పరిణామాలు ఆసక్తిగా మారాయి. ట్రంప్ ట్యారిఫ్‌లు చట్టవిరుద్ధం అంటూ అమె రికా కోర్టు ఇచ్చిన తీర్పుకూడా మార్కెట్లను ప్రభావితంచేసింది.

## రిలీజ్‌కు ముందే శాంసంగ్ ఎస్25 ఫీచర్లు లీక్!



**ముంబయి, సెప్టెంబరు 1:** ప్రముఖ స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ శాంసంగ్ తన ఫ్లాగ్‌షిప్ ఎస్ సిరీస్‌లో గెలాక్సీ ఎస్25 ఫ్యాన్ ఎడిషన్ (ఎఫ్ఇ) 5జీ స్మార్ట్‌ఫోన్ ఫీచర్లు విడుదలకుముందే లీక్ అయ్యాయి. ఈనెల 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్న ఫోన్‌తో పాటు గెలాక్సీ ట్యాబ్ ఎస్11 సిరీస్‌కూడా విడుదల చేస్తోంది. ఫ్లాగ్‌షిప్ ఫీచర్లతో, కాస్త తక్కువ ధరలో ఈ ఫోన్ మార్కెట్లోకి రానుండటంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. భారత మార్కెట్లో శాంసంగ్ గెలాక్సీ ఎస్25 ఎఫ్ఇ ధర సుమారు రూ. 60,000 లోపు ఉండవచ్చని టెక్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. లాంచింగ్‌కు ముందే ఈ ఫోన్ ఫీచర్లు లీకయ్యాయి. ప్రధాన స్పెసిఫికేషన్లు లీకుల ప్రకారం ఈ స్మార్ట్‌ఫోన్‌లో శక్తిమంతమైన ఎక్సినోస్ 2400 చిప్‌సెట్‌ను ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది. ఇదే ప్రాసెసర్‌ను గెలాక్సీ ఎస్24, ఎస్24 ప్లస్ మోడళ్లలో కూడా వాడారు. 12జీబీ వరకు ర్యామ్, 256జీబీ ఇంటర్నల్ స్టోరేజ్‌తో ఈ ఫోన్ రానుంది. ఇందులో 120హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్‌తో కూడిన 6.7 అంగుళాల ఫుల్ హెచ్‌డి ప్లస్ అమోలెడ్ డిస్‌ప్లే ఉంటుందని సమాచారం.

## బెంగళూరులో ఐఫోన్ మూడో స్టోర్!

**బెంగళూరు, సెప్టెంబరు 1:** యాపిల్ కంపెనీ ఇప్పుడు సౌత్ ఇండియాలో తన మొదటి స్టోర్‌ని ఓపెన్ చేయనుంది. బెంగళూరులోని ఫీనిక్స్ మాల్ ఆఫ్ ఏసియాలో యాపిల్ హెబ్బల్ స్టోర్ మంగళవారం ప్రారంభిస్తోంది. భారతదేశంలో యాపిల్‌కి ఇది మూడో ఆఫీషియల్ స్టోర్. ముంబైలోని యాపిల్ , ఢిల్లీలోని యాపిల్ సాకేత్ తర్వాత ఇప్పుడు సౌత్ ఇండియాలోని బెంగళూరుకు వచ్చింది. త్వరలో పూణేలో యాపిల్ కోరెగావ్ పార్క్ ప్రాంతంలో నాలుగో స్టోర్ ఓపెన్ కానుంది. యాపిల్ హెబ్బల్ స్టోర్ బెంగళూరులోని ఫీనిక్స్ మాల్ ఆఫ్ ఏసియాలో ఫస్ట్ ఫ్లోర్‌లో ఉంది. మీరు మాల్ లోపలికి వెళ్లిన తర్వాత కుడి వైపు ఎస్కలేటర్ కనిపిస్తుంది. దాన్ని ఎక్కి ఫస్ట్ ఫ్లోర్‌కి వెళితే యాపిల్ హెబ్బల్ స్టోర్ కనిపిస్తుంది. బెంగళూరు ఇన్నోవేషన్ స్పిరిట్‌ని సెలబ్రేట్ చేసే వేదికగా యాపిల్ దీన్ని రూపొందించింది. ఈ స్టోర్‌లో 15 రాష్ట్రాల నుంచి వచ్చిన 70 మంది టీమ్ మెంబర్స్ మీకు బెస్ట్ షాపింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వడానికి రెడీగా ఉన్నారు. మీరు ఏ ప్రొడక్ట్ గురించి అడిగినా, సరైన సలహాలు, సపోర్ట్ అందిస్తారు. యాపిల్ హెబ్బల్ స్టోర్ పూర్తిగా రిన్యూవబుల్ ఎనర్జీతో నడుస్తుంది. ఇది ఎన్విరాన్‌మెంట్ ఫ్రెండ్లీ స్టోర్. ఫోటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, కోడింగ్ లాంటి టాపిక్స్‌పై ఈ సెషన్స్ ఉంటాయి. స్మాల్ బిజినెస్ ఓనర్స్ కోసం బిజినెస్ ప్రోస్ టీమ్ రెడీగా ఉంది. డివైస్ సపోర్ట్, టూల్స్, గైడెన్స్‌తో మీ బిజినెస్‌ని బూస్ట్ చేసుకోవచ్చు. ఐఫోన్ 16 సిరీస్, ఐఫోన్ 15, యాపిల్ వాచ్, ఎయిర్ పాడ్స్, మ్యాక్‌లు, ఐప్యాడ్‌లు, యాపిల్ పెన్సిల్, హోమ్‌పాడ్ లాంటి యాపిల్ డివైస్‌లు, యాక్సెసరీస్ ఇక్కడ అందు బాటులో ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

Main tab page 7_Main tab page 7.qxd 9/2/2025 12:39 AM Page 1



## నేడు జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన



**విశాఖపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు జిల్లాలో పర్యటించనున్నారు. గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, ఉండవల్లి నుండి హెలికాప్టర్ లో మధ్యాహ్నం 150 గంటలకు కోస్టల్ బ్యాటరీ వద్ద గల హెలిపాడ్ ను చేరుకుంటారు. అక్కడ నుండి 155 గంటలకు హోటల్ నోవోటల్ చేరుకుంటారు. 200 గంటల నుండి 415 గంటల వరకు హోటల్ నోవోటల్ నందు జరగబోయే ఈస్ట్ కోస్ట్ మారీ టైం అండ్ లాజిస్టిక్ సమ్మిట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి భాగస్వామ్యం అవుతారు. తిరిగి సాయంత్రం 420 గంటలకు హోటల్ నోవోటల్ నుండి బయలుదేరి కోస్టల్ బ్యాటరీ వద్ద గల హెలిపాడ్‌ను చేరుకుంటారు. అనంతరం 430 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్లో గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, ఉండవల్లి వెళతారు.

## శ్రీ మూషిక వాహన.గణపతిగా సంపత్ వినాయక

**విశాఖపట్నం, ఆగస్టు 31 ప్రభాతవార్త**

శ్రీ సంపత్ వినాయక స్వామి సోమవారం శ్రీ మూషిక. వాహన గణపతి గా భక్తులకు దర్శనమిచ్చారు. వేకువ జాము నుండి అభిషేకాలు నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం నారాయణ సేవలో సుమారు 2000 మంది పాల్గొన్నారు. సాయంత్రం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.









విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

వార్త

# ఆంధ్రప్రదేశ్ క్యాన్సర్ రహిత రాష్ట్రం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

- *రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్*
- *కేజీహెచ్‌లో రూ.42 కోట్లతో సమకూర్చిన వైద్య పరికరాల ప్రారంభం*
- *అనంతర వైద్య కళాశాల విద్యార్థులతో, వైద్యులతో ఆత్మీయ సమావేశం*
- *కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్*
- *కేజీహెచ్‌లో సదుపాయాలు కల్పించాలని మంత్రికి వినతి*
- *సిబ్బంది నియామకంపై దృష్టి పెట్టాలి*



**విశాఖపట్నం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ను క్యాన్సర్ రహిత రాష్ట్రంగా మార్చటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. దానిలో భాగంగానే విశాఖలోని కేజీహెచ్ తో పాటు రాష్ట్రంలోని పలు ఆసుపత్రుల్లో అభివృద్ధి చర్యలు చేపడుతున్నామని, నిధులు కేటాయిస్తున్నామని, వైద్యులను, సిబ్బందిని నియమిస్తున్నామని పేర్కొన్నారు. కేజీహెచ్ క్యాన్సర్ చికిత్సా కేంద్రంలో సుమారు రూ.42 కోట్లతో సమకూర్చిన అధునాతన వైద్య పరికరాలను, స్క్రీనింగ్ యంత్రాలను ఆయన సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. వాటిలో లీనియర్ యాక్సిలరేటర్ (రూ.25 కోట్లు), సిటీ సిమ్యులేటర్ (రూ. 9.5 కోట్లు), బ్రాకీథెరపీ (రూ.7.5 కోట్లు) ఉన్నాయి. దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, డీఎంఈ డా. రఘునందన్, కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. ఐ. వాణి, అడ్మినిస్ట్రేటర్ బీవీ రమణ, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. సంధ్యాదేవి, సీఎస్ ఆర్ఎంవో డా. శ్రీహరి, ఆంకాలజీ విభాగం వైద్యాధికారులు డా. ఎం. శ్రీనివాస్, డా. శిల్ప, పాండురంగా కుమారి భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ పలు అంశాలపై మీడియాతో మాట్లాడారు. ఉత్తరాంధ్ర ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందించేందుకు గాను రూ.45 కోట్లతో, లీనియర్ యాక్సిలరేటర్, హెచ్.డి.ఆర్. బ్రాకీథెరపీ, సిటీ సిమ్యులేటర్లను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. దీంతో సర్జికల్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ విభాగాలలో సేవలు అందుతాయని,

మిగతా 10లో..

## సూపర్ సిక్స్ పథకాలు...సూపర్ హిట్


- *స్త్రీ శక్తి పథకం మహిళలకు ఒక వరం మహిళా సాధికారత*
- *సంక్షేమానికే సిఎం చంద్రబాబు మొదటి ప్రాధాన్యం*
- *ఆలోచన...ముందు చూపు రాష్ట్రానికి ఎంతో అవసరం*
- *ఏపీ టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు*



10

## అర్హత ఉన్న వారికే పింఛన్

- అనర్హులకు రద్దు చేస్తాం స్పీకర్ అయ్యన్న



12

## మహిళ ఎస్.ఈ.జెడ్‌కు భూమిని గుర్తించండి

*: ఏపీఐఐసీ అధికారులను ఆదేశించిన గంటా*



**విశాఖపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

మహిళ స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఎస్.ఈ.జెడ్) కోసం భీమిలి నియోజకవర్గంలో 50 ఎకరాల భూమిని గుర్తించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. ఎంవీపీ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఏపీఐఐసీ అధికారులతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ప్రత్యేక ఎస్.ఈ.జెడ్. కావాలని మహిళా పారిశ్రామికవేత్తలు ఎప్పటినుంచో కోరుతున్నారన్నారు. 2014 19 మధ్య తాను మంత్రిగా ఉన్నప్పుడు 100 ఎకరాలు గుర్తించామని, ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ విషయాన్ని పూర్తిగా విస్మరించిందని చెప్పారు. ఓజోన్ వ్యాలీ, బావికొండ ప్రాంతాల్లో 25 ఎకరాల నుంచి 50 ఎకరాలు మిగతా 10లో..

## స్త్రీ శక్తితో మహిళలకు ఆర్థిక స్తోమత ఎంపీ భరత్



**గోపాలపట్నం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త**

మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీ శక్తి పథకం మరింత బలం చేకూరుస్తుందని విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్ అన్నారు. స్థానిక ఎన్ఏడి కొత్త రోడ్డు వద్ద ప్రభుత్వ విప్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు పి గణబాబు ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో భరత్ ప్రసంగిస్తూ బస్సుల ద్వారా ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించడంతో వారు ఖర్చుల భారాన్ని తగ్గించుకొని ఆర్థిక పరిపుష్టిని పొందగలుగుతారన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు చేసిన వాగ్దానాలు మేరకు అన్ని సంక్షేమ పథకాలను అమలు చేసే విధంగా పరిపాలన సాగిస్తున్నామన్నారు. గణబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని మహిళల ఆర్థిక అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా సూపర్ సిక్స్ హామీలలో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నామన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణించి ప్రతిభ కనబరిచిన మహిళలను సత్కరించారు. సీఎం రిలీఫ్ ఫండ్ 277000 చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొత్త తరాన్ని రాజకీయాలకు పరిచయం చేసిన చంద్రబాబు

- తాను ఆయన ప్రొడక్టే హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ లా విశాఖకు గూగుల్ గేమ్ చేంజర్ భీమిలి ఎమ్మెల్యే గంటా



**విశాఖపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

కొత్త తరాన్ని రాజకీయాల్లోకి తీసుకువచ్చి నాయకులుగా తీర్చి దిద్దిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి దక్కుతుందని, తాను కూడా ఆయన ప్రొడక్టేనని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎం.వి.పి. కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంస్కరణలకు కొత్త భాష్యం చెప్పి పాలనను ప్రజలకు చేరువ చేసిన చంద్రబాబు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. తిరుపతి సమీపంలోని చిన్న గ్రామంలో జన్మించిన చంద్రబాబు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకపోయినప్పటికీ విద్యార్థి సంఘం నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా అంచెలంచెలుగా ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నారని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు రెండు సార్లు.. విభజిత ఆంధ్రప్రదేశ్ కు రెండు సార్లు.. మొత్తం 5,442 రోజుల పాటు బాధ్యతలు నిర్వర్తించిన

మిగతా 10లో..

## మాడుగులలో పునర్నిర్మించినన నూతన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభం

**మాడుగుల, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్యకుమార్ యాదవ్ కొత్త భవనాన్ని ప్రారంభించారు. నాబార్డ్ నిధులతో సుమారు 5.29 కోట్ల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసి, ఆధునిక సదుపాయాలతో ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ ఆసుపత్రిలో ప్రధాన ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, ఎక్స్ రే, ఐసీయూ, పురుష-మహిళా వార్డులు, ప్రసూతి విభాగం, శిశు సంరక్షణ కేంద్రం వంటి సేవలు అందుబాటులోకి వచ్చాయి. గత ఎనిమిది నెలల్లోనే ఇక్కడ 1,15,000 పైగా పరీక్షలు నిర్వహించబడగా, 1,001 ఎక్స్ రే సేవలు అందించబడ్డాయి. 2023 లో శూన్యంగా ఉన్న ఇన్‌పేషెంట్ సేవలు, ఔట్‌పేషెంట్ సేవలు ఇప్పుడు గణనీయంగా పెరిగాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "గత ఐదు సంవత్సరాలలో వైద్యరంగం చాలా వెనుకబడి పోయింది అని చెప్పారు. తమ ప్రభుత్వం గత ఒక సంవత్సరంలోనే 2,600 పోస్టులు భర్తీ చేసింది అని.అదనంగా మరో 186 డాక్టర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చాం అన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్యులను నియమించడానికి ప్రాధాన్యత ఇస్తున్నాంఅని తెలిపారు. మాడుగుల సీహెచ్సీ లో ఖాళీగా ఉన్న జనరల్ ఫిజీషియన్, గైనిక్ పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తాను" అని హామీ ఇచ్చారు. కార్యక్రమం మధ్యలోనే మంత్రి విలేజ్ హెల్త్ క్లినిక్ బిల్డింగ్

మిగతా 10లో..

## కురసాల కన్నబాబుని పరామర్శించిన తిప్పల దేవన్‌రెడ్డి

**విశాఖపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి సోమవారం కాకినాడలో ఆయన నివాసంలో పరామర్శించారు. కురసాల కన్నబాబు తండ్రి కురసాల సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో కురసాల కన్నబాబు ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తిప్పల దేవన్ రెడ్డి వెంట మొహమ్మద్ ఇమ్రాన్, భూపతిరాజు శ్రీనివాస రాజు, బోగాది సన్యాసిరావు, మంత్రి శంకర్ నారాయణ, రావాడ శివ, గొండేసి శ్రీనివాస రెడ్డి, చేగొండి శ్రీనివాస, కోమటి శ్రీను, జీలకర్ర నాగేంద్ర, బొడ్డా గోవింద్, వెలుగుల పరశురాముడు (మెడికల్ బాబు), భుపతిరాజు, శ్రీనివాస్ పట్నాయక్, హరి పరామర్శించిన వారిలో ఉన్నారు.

## విశాఖపట్నం సందర్శించిన నేపాల్ కాన్సుల్ జనరల్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



కోల్‌కతా లో నేపాల్ కాన్సుల్ జనరల్ ఝుక్కా ప్రసాద్ ఆచార్య, ఉప కాన్సుల్ జనరల్ జనక్ రాజ్ భట్ట లు సోమవారం విశాఖపట్నం పోర్ట్ అథారిటీని సందర్శించారు. ఈ సందర్భంగా పోర్ట్ డిప్యూటీ ఛైర్‌పర్సన్ దుర్గేష్ కుమార్ దూబే నేపాల్ బృందానికి ఆత్మీయ స్వాగతం పలికి, పోర్ట్ కార్యకలాపాలు తో పాటు వివిధ వ్యూహాత్మక ప్రణాళికలను వారికి వివరించారు. సందర్శనలో భాగంగా నేపాల్ ప్రతినిధి బృందానికి పోర్ట్‌లోని మౌలిక వసతులు, కార్గో హ్యాండ్లింగ్ సామర్థం, ఆధునికీకరణ యాంత్రీకరణ చర్యలు, కవర్ స్టోరేజ్ సదుపాయాలు, సౌర విద్యుత్ ప్రాజెక్టులు, పారిశ్రామిక అవసరాల కోసం ఎస్టీపీ ద్వారా నీటి పునర్వినియోగం వంటి అంశాలను వివరించారు. అదేవిధంగా, పెట్టుబడి అవకాశాలు దిగుమతి-ఎగుమతుల విస్తరణకు సంబంధించిన మార్గాలు గురించి చర్చించారు. పోర్ట్ కార్యదర్శి టి. వేణు గోపాల్, ఈ వివరాలను మీడియా కు వెల్లడించారు.

## అభివృద్ధి..సంక్షేమం..కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు

- ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్

**గాజువాక,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త**



అభివృద్ధి..సంక్షేమం.. కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళులాంటివని వాటిని సాధించడమే లక్ష్యని ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 76వ వార్డు గోపాల్ రెడ్డి నగర్ లో లబ్ధిదారులకు ఆసరా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ పారదర్శకంగా పింఛన్లు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని,అర్హులైన ప్రతీ ఒక్కరికి పథకాలు తప్పకుండ అందుతాయని అన్నారు. పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం తోడుగా నిలుస్తుంది. నిస్సహాయ వృద్ధులు, వికలాంగులు, విధవలు, ఒంటరి మహిళలు, పేద కుటుంబాలకు ఆసరా పింఛన్లు భరోసా కలిగించే విధంగా ఉంటాయన్ని, ఇంకా అర్హులైన వారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని,పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో గాజువాక జోనల్ కమిషనర్ బిఆర్ఎస్ శేషాద్రి, వార్డు కార్పొరేటర్ గంధం శ్రీను, జీవీఎంసీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన చింతకాయల పద్మావతి

**నర్సీపట్నం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



నర్సీపట్నం మున్సిపాలిటీ 26వ వార్డుకు చెందిన కౌన్సిలర్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి సోమవారం తెల్లవారుజామున 6 గంటలకు ప్రారంభమైన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఇంటింటికీ స్వయంగా వెళ్లి అర్హులైన వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు ప్రతి అర్హుడికీ నెలకు రూ.4,000 చొప్పున పెన్షన్ అందజేస్తున్నాం అని అన్నారు . ఇది ప్రజలలో ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనం" అని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి వికలాంగుడికి పెన్షన్ అందుతోందని, వికలాంగుల పెన్షన్లు తీసివేస్తున్నారనే అసత్య ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. ఎవరి పెన్షన్లు కూడా తీసివేయలేదని , అందరికీ పెన్షన్లు సకాలంలో అందుతున్నాయని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల మేలు చేసే ప్రభుత్వం, కీడు చేసే ప్రభుత్వం కాదని అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రోత్సాహంతో నర్సీపట్నం పట్టణ అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని పద్మావతి తెలిపారు. గత ఏడాది మున్సిపాలిటీకి రూ.21 కోట్ల నిధులను తీసుకురాగా, తాజాగా మరో రూ.6 కోట్ల రూపాయలను విఎంఆర్‌ఏడిఏ నిధులు మంజూరు చేయించడంలో స్పీకర్ కృషి అపారమని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నూకాంబిక అమ్మవారి ఆలయ చైర్మన్ కోరుప్రోలు శ్రీనివాస్ రావు, వార్డు కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వసుధా ఫార్మా కంపెనీ డైరెక్టర్ ఆత్మహత్య

10



Main tab page 8_Main tab page 8.qxd 9/2/2025 12:40 AM Page 1



**తరువాయిలు...**

## కొత్తతరాన్ని రాజకీయాలకు పరిచయం చేసిన చంద్రబాబు

ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించారన్నారు. 1978 మార్చి 15 వ తేదీన ఎమ్మెల్యేగా ప్రస్థానం ప్రారంభించి 1980 అక్టోబర్ 11 న మంత్రిగా ప్రమాణం చేశారని పేర్కొన్నారు. నాదెండ్ల భాస్కరరావు సంక్షోభంలో ట్రబుల్ షూటర్ గా పార్టీలోని ఎమ్మెల్యేలను నడిపించిన తీరు చంద్రబాబు నాయకత్వ పటిమకు నిదర్శనమన్నారు. 1999 నుంచి 2004 మధ్యలో కీలక అంశాలపై నిర్ణయం కోసం ప్రధానులుగా పని చేసిన దేవెగౌడ, ఐ.కె.గుజ్రాల్ సహా ఢిల్లీ పెద్దలు చంద్రబాబు కోసం ఎదురు చూడడం ఆ సమయంలో ఎంపీగా ఉన్న తనకు తెలుసునని చెప్పారు. హైటెక్ సిటీకి శ్రీకారం చుట్టిన చంద్రబాబు మైక్రోసాఫ్ట్ తీసుకురావడం హైదరాబాద్ ఐటీకి గేమ్ చేంజర్ అని.. ఇప్పుడు విశాఖలో 6 బిలియన్ డాలర్లతో ఏర్పాటు కానున్న గూగుల్ డేటా సెంటర్ కూడా అలాంటి గేమ్ చేంజర్ కానుందన్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు, 5 వేల ఎకరాల్లో శంషాబాద్ ఎయిర్ పోర్టు, కరోనా వ్యాక్సిన్ ఉత్పత్తి చేసిన జీనోమ్ వ్యాలీ చంద్రబాబు దూరదృష్టికి ఉదాహరణలుగా అభివర్ణించారు. అయిదేళ్ల పాలనలో వైసీపీ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చగా.. ఏడాది కాలంలో ఆంధ్రప్రదేశ్ ను అత్యున్నత స్థాయికి తీసుకు వెళ్లాలన్నారు. రూ.500 దివ్యాంగుల పెన్షన్ రూ.6 వేలు చేసింది బాబేరూ.500 ఉన్న దివ్యాంగుల పెన్షన్ ను రూ.3 వేలు చేసింది.. ఇప్పుడు రూ.6 వేలకు పెంచింది చంద్రబాబేనని గంటా గుర్తు చేశారు. ఆర్థికంగా పటిష్టమైన మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు వంటి రాష్ట్రాలను మించి రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకూ పెన్షన్లు అందిస్తున్నామని వెల్లడించారు. సంక్షేమంతోనే ప్రభుత్వ పాత్ర పూర్తవదని.. పెట్టుబడుల ఆకర్షణతో సంపద సృష్టించే దిశగా ఆంధ్రప్రదేశ్ ను తీసుకువెళ్తున్నారని ప్రశంసించారు. విశాఖకు టీసీఎస్, అదానీ డేటా సెంటర్, కాగ్నిజెంట్, సత్వా, సిఫీ వంటి అంతర్జాతీయ కంపెనీలు రావడం వెనుక చంద్రబాబు కృషి ఎంతో ఉందన్నారు. విశాఖలో అయిదు నక్షత్రాల హోటల్స్ 6 ఏర్పాటు కానున్నాయని, భోగాపురం ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చాక విశాఖ పరిసరాల అభివృద్ధి శరవేగాన్ని అందుకుంటుందని అంచనా వేశారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ కూటమి ప్రభుత్వం విజయవంతంగా ముందుకు వెళ్తుండటంతో జగన్మోహన్ రెడ్డి ఫ్రస్టేషన్ పీక్స్ కు వెళ్లిపోయి.. మతి లేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. మునిగిపోయిన వైసీపీ పార్టీ నాయకులు జనసేన, బీజేపీల వైపు వెళ్ళిపోతున్నారని వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి సభలకు జనం రాకపోవడంతో గ్రాఫిక్స్ తో జిమ్మిక్కులు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కేక్ కట్ చేసిన గంటా... ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30 ఏళ్లు" ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, పీవీ నరసింహం, పిల్లా మంగమ్మ, మొల్లి హేమలత, టీడీపీ నాయకులు గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, గాడు అప్పలనాయుడు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ క్యాన్సర్ రహిత రాష్ట్రం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



ఇప్పటి వరకు ఇక్కడ సరైన సదుపాయాలు లేకపోవడం వల్ల, క్యాన్సర్ రోగులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇక నుంచి కేజీహెచ్ లో ఆధునిక చికిత్సలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. కేజీహెచ్ తో పాటు రాష్ట్రంలోని కర్నూలులో కూడా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, దీనికి గాను కేంద్రం ఇప్పటికే నిధులు కూడా కేటాయించిందని వివరించారు. క్యాన్సర్ లక్షణాలున్న వారిని గుర్తించేందుకు తరలో ప్రత్యేక సర్వే చేస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ ఒక పెద్ద సవాలుగా మారిందని, 2022 ఐసీఎంఆర్ సర్వే ప్రకారం భారతదేశంలో 15 లక్షల కొత్త కేసులు నమోదయ్యాయని, 8.84 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని మంత్రి వెల్లడించారు. డబ్ల్యూ.హెచ్.వో. గణాంకాల (2022) ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 73వేల మంది క్యాన్సర్ బారిన పడ్డారని వివరించారు. దేశంలో రోజుకు 16వేల మంది క్యాన్సర్ వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని విచారం వ్యక్తం చేశారు. దీన్ని ఎదుర్కొనేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తరఫున క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేశామని, ప్రధాని మోదీ ఆధ్వర్యంలో కర్నూలులో సమగ్ర క్యాన్సర్ చికిత్సా కేంద్రం ఏర్పాటు చేసుకుంటున్న గతంలో నిధులు కేటాయించామని ఉద్ఘాటించారు. క్యాన్సర్ వల్ల ముగ్గురు కుటుంబ సభ్యులను కోల్పోయానని, మా కుటుంబంలో ముగ్గురు వ్యక్తులను కోల్పోయానని వైద్య కళాశాల సెంటినరీ భవనంలో వైద్య విద్యార్థులు, వైద్యులతో జరిగిన మీట్ గ్రీట్ సమావేశంలో మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. అమ్మ.. సోదరుడు.. అక్క వీరందరు సమయంలో ప్రాణాలు విడిచారని వివరించారు. ఈ ఘటనలు నన్నెంతగానో కలచివేశాయని, అందుకే క్యాన్సర్ మహమ్మారిపై ప్రజా ప్రతినిధిగా పోరాటం చేస్తున్నానని అన్నారు. ఈ రంగంలో నిష్ణాతులను తయారు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకెళ్తామని, వైద్యులు, సిబ్బందికి సర్వేపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. అయితే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో క్యాన్సర్ జయించటం లో వైద్యులు, విద్యార్థులు అంకితభావంతో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అలాగే వైద్యులు మైదాన ప్రాంతాలతో పాటు, గ్రామీణ, గిరిజన గ్రామాల్లో కూడా పని చేయడానికి సిద్ధంగా ఉండాలని హితవు పలికారు. రోజువారీ మార్పులు, ఆధునిక పరిజ్ఞానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, కొత్త విషయాలను నేర్చుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, విష్ణుకుమార్ రాజు, ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ చైర్మన్ సీతారాం సుధాకర్ మాట్లాడుతూ వైద్య వృత్తి పవిత్రమని, ప్రజలకు నాణ్యమైన సేవ అందించడంలో అంకితభావం అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అప్పలరత్నం, ఆంకాలజీ విభాగం వైద్యాధికారులు పి. మాధురి, పవన్ కుమార్, పుష్ప, వైద్య కళాశాల పూర్వ విద్యార్థులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఎస్.ఈ.జెడ్‌కు భూమిని గుర్తించండి


అందుబాటులో ఉన్నాయని ఏపీఐఐసీ అధికారులు గంటాకు తెలియజేశారు. కణమాంలో ఎస్.ఈ.జెడ్.కు అవసరమైన భూమి అందుబాటులో ఉందన్నారు. అలాగే కొత్తగా ఏర్పాటు కాబోతున్న ఐటీ కంపెనీలకు ఇచ్చిన భూముల సమాచారాన్ని ఎమ్మెల్యేకు వివరించారు. భీమిలి నియోజకవర్గంలో ఏపీఐఐసీ సేకరించిన, సేకరిస్తున్న భూముల గురించి తెలిపారు. ప్రభుత్వ విధానాల మేరకు ఐటీ, ఇతర పరిశ్రమల అవసరాలకు భూములను సేకరించి సిద్ధంగా ఉంచాలని గంటా శ్రీనివాసరావు సూచించారు. జోనల్ మేనేజర్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## మాడుగులలో పునర్నిర్మించిన నూతన కమ్యూనిటీ హెల్త్ సెంబర్ ప్రారంభం

త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేసే నాయకత్వాన్ని అందిస్తూ, మాడుగుల ఆరోగ్యరంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, ఎంపీ సీ.ఎం. రమేష్, జిల్లా కలెక్టర్ , సీనియర్ భాజపా నేత ఆర్థిక పుట్ట గంగయ్య, ప్రభుత్వ అధికారులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వసుధా ఫార్మా కంపెనీ డైరెక్టర్ ఆత్మహత్య

**గాజువాక, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



వసుధా ఫార్మా కంపెనీకి చెందిన డైరెక్టర్ మంతెన వెంకట సూర్య నాగ వరప్ర సాద రాజు (61) స్టీల్ ప్లాంట్ ప్రగతి మైదానంలో సోమవారం ఆత్మహత్యకు పా ల్పడ్డారు. ఇందుకు సంబంధించి స్టీల్ ప్లాంట్ పోలీసులు తెలిపిన వివరాలిలా వున్నాయి. కూర్మన్నపాలెంలో కుటుంబంతో సహా నివాసముంటున్న వరప్రసాదరాజు ఆదివారం సాయంత్రం బయటకు వెళ్తానని చెప్పి ద్విచక్ర వాహనంపై వెళ్లారు. రాత్రి అయినప్పటికి ఇంటికి చేరుకోలేదు. దీంతో బంధువుల ఇంట్లో వాకబు చేసినప్పటికి ఫలితం లేదు. ఆదివారం ఉదయం మృతుని బంధువులు అయిన ఇందుకూరి సత్యనారాయణ అనే వ్యక్తి వరప్రసాదరాజు మొబైల్ కు ఫోన్ చేయగా ఓ గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ లిఫ్ట్ చేసి వరప్రసాదరాజు ప్రగతి మైదానంలో పడి ఉన్నారని చెప్పడంతో కుటుంబ సభ్యులు అక్కడకు చేరుకున్నారు. అయితే అప్పటికే వరప్రసాదరాజు మృతిచెందారు. అతని పక్కనే ఓ పురుగుల మందు డబ్బా, వాటర్ బాటిల్ ఉంది. సమాచారం అందుకున్న స్టీల్ ప్లాంట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి మృతదే హాన్ని కేజీహెచ్ కు తరలించారు. అయితే ఇతను ఎందుకు ఆత్మహత్యకు పా ల్పడ్డారనే విషయం తెలియరాలేదు. అన్ని కోణాల్లో ధర్యాప్తు చేస్తున్నామని పోలీ సులు పేర్కొన్నారు.

## ఏపీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌కు ఘన సత్కారం

**గాజువాక,సెప్టెంబర్ 01,ప్రభాతవార్త**



ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ను టీడీపీ సీనియర్ నాయకులు,ప్రముఖ పారిశ్రామిక వేత్త సాలాపు రామారావు ఘనంగా సత్కరించారు. సోమవారం గాజువాక క్లబ్ లో జరిగిన"స్త్రీ శక్తి "సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పల్లా ను కూటమి పార్టీల శ్రేణులు సమక్షంలో శాలువ వేసి,పుష్ప గుచ్ఛానిచ్చి సాలాపు రామారావు (చిన్న )ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ గాజువాక ముద్దు బిడ్డ, పార్టీ కోసం,ప్రజల కోసం నిరంతరం పాటు పడుతున్న వ్యక్తి పల్లా శ్రీనివాస్ అని అన్నారు. ఏ సమయంలో పిలిచి పార్టీ శ్రేణులకు,ప్రజలకు అందుబాటులోకి వచ్చి సమస్యలు పరిష్కరించే మంచి గుణం ఉన్న వ్యక్తి అని రాజకీయంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రామారావు ఆకాంక్షించారు.

# సూపర్ సిక్స్ పథకాలు...సూపర్ హిట్




**గాజువాక,సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

మహిళా సాధికారత..సంక్షేమానికే మొదటి ప్రాధాన్యంగా కూటమి సర్కార్ ముందుకు పోతుందని, స్త్రీశక్తి పథకం మహిళలకు ఒకవరం అని ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేసారు. జగ్గు జంక్షన్ గాజువాక క్లబ్ లో తెదేపా ఆధ్వర్యంలో సోమవారం జరిగిన "స్త్రీ శక్తి సూపర్ సిక్స్, సూపర్ హిట్" కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 30 ఏళ్ల రాజకీయ ప్రస్థానం, ముఖ్యమంత్రిగా ఆయన చూపిన దూరదృష్టి, అంకితభావం, అభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటు భారత రాజకీయ చరిత్రలో ప్రత్యేకమైన స్థానం సంపాదించాయని అన్నారు. టీడీపీ పాలనలో మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని, అందులో భాగంగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక ప్రగతికి బాటలు వేశారన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లోనే, మహిళలకు పురుషులతో సమానంగా ఆస్తుల హక్కులు కల్పించడం ద్వారా మహిళా సాధికారతకు పునాది వేశారన్నారు. అలానే రెండు రూపాయల కిలో బియ్యం వంటి విప్లవాత్మక పథకాలు అమలు చేసి, పేదల జీవితాల్లో వెలుగు నింపారు. అదే దారిలో, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "స్త్రీ శక్తి" పథకం ద్వారా మహిళల శక్తి, ఆత్మవిశ్వా సాన్ని మరింత పెంచుతున్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు సదుపాయం వల్ల లక్షలాది ఆడబిడ్డలు, మహిళలు, చిన్న వ్యాపా రస్తులు, కూలీలు ప్రయోజనం పొందు తున్నారని ఆడబిడ్డకు విద్య, ఉపాధి, ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడం ద్వారానే నిజమైన సమాజ పురోగతి సాధ్యమని ఆయన చూపించారని అన్నారు. 90లలో ప్రతి ఇంట్లో గ్యాస్ కనెక్షన్ అనేది ఒక లగ్జరీగా ఉన్నప్పుడు, మహిళలు పొయ్యిల పొగతో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని గుర్తించి,"దీపం" పథకం ద్వారా పది లక్షల ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చి చరిత్ర సృష్టించారు. అదే నేడు "దీపం2" రూపంలో ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించే స్థాయికి వచ్చింది. ఎన్టీఆర్ చూపిన మార్గంలోనే, చంద్రబాబు మహిళా సాధికారత కోసం, కుటుంబ ఆర్థిక స్థిరత్వం కోసం, సామాజిక న్యాయం కోసం, అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారు. మహిళలు ఎక్కడైనా భద్రంగా, గౌరవంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు తీసుకుంటున్న చర్యలు చరిత్రలో నిలిచిపోతాయి. వితంతు వులకు పెన్షన్లు, ఖితల్లికి వందనంఖి పథకం ద్వారా ప్రతి తల్లిని గౌరవించే కార్య క్రమాలు, ఆడబిడ్డల భవిష్యత్తు కోసం ప్రత్యేకమైన సంక్షేమ చర్యలు చేపడుతున్నారు. అలాగే గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేయబడిన అంగన్వాడీలకు ఇప్పుడు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారని వారి జీతాలు రూ.4,200 నుండి రూ.10,500కు పెంచారని, హెల్పర్ల జీతాలు కూడా పెంచారని చెప్పారు. అంతేకాకుండా గ్రాడ్యుటీని అమలు చేయడం, ఫోన్లలో పనిభారాన్ని తగ్గించి కొత్త ఫోన్లు ఇవ్వడం వంటి చర్యలు కూడా చేపడుతున్నారని వివరించారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఇంజనీరింగ్ కళాశాలలు స్థాపించి విద్యలో సమాన అవకాశాలు కల్పించడం ఇవన్నీ తెలుగుదేశం పార్టీ మహిళల సంక్షేమంపై చూపుతున్న అంకితభావానికి నిదర్శనం. తెలుగుదేశం పార్టీకి మహిళల పట్ల ఉన్న గౌరవం, కట్టుబాటు ఎప్పటికీ నిలిచి ఉంటుందని అన్నారు.సూపర్ సిక్స్ పథకాలు...సూపర్ హిట్ గా దూసుకుపోతున్నాయని, సి ఎం చంద్రబాబు ఆలోచన...ముందు చూపు రాష్ట్రానికి ఎంతో అవసరం అని అన్నారు. ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని,ఆర్థిక స్థితి ని మెరుగుపర్చుకోవాలని పల్లా శ్రీనివాస రావు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేత కర్ణంరెడ్డి నరసింగరావు,జనసేన నేత కోన తాతారావు,కార్పొరేటర్లు టీడీపీ,బీజేపీ,జనసేన మహిళా నేతలు,కార్యకర్తలు,అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాల్లో వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**




జనసేన పార్టీ అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. సోమవారం 34 వార్డు గీత్ సంగీత్ వద్ద జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం పురస్కరించుకొని స్థానిక జనసేన వార్డు అధ్యక్షులు నీలం రాజు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ అనంతరం ఆర్పీలకు చీరలు పంపిణీ చేశారు. చివరగా జీవనోపాధి కల్పిస్తూ మూడు కుటుంబాలకు తోపుడు బండ్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సేవా కార్యక్రమాల్లో నిరంతరం కృషి చేస్తున్న రాజు ని అభినందించారు. కార్యక్రమంలో స్థానిక కూటమి శ్రేణులతో పాటు సౌత్ నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి , నారా నాగేశ్వరావు, నరేష్, ఇతర నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు..

## రేపు విశాఖలో ఈస్ట్ కోస్ట్ మారి టైమ్ లాజిస్టిక్స్ సదస్సుహాజరు కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త**

విశాఖలో జరిగే ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సదస్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సదస్సులో కీలకమైన అంశాలపై చర్చించనున్నారు. రేపు మధ్యాహ్నం 2.30 గంటలకు విశాఖలోని నోవోటెల్ హోటల్ లో ఈ సదస్సుకు హాజరవుతారు. మారిటైమ్ లాజిస్టిక్స్ పై దృష్టి సారించేలా 20 కంపెనీలకు చెందిన సీఈఓలతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అలాగే మారి టైమ్ రంగంలోని ఆరు స్టార్టప్ లతోనూ సీఎం చంద్రబాబు మాట్లాడనున్నారు. బ్లర్స్ ఏఐ, డాకర్ విజన్ , ఒల్టియో మారిటైమ్, ఆటోమాక్సిస్, ఈజీలేన్, ఎయిమ్ లొకేట్ తదితర స్టార్టప్ సంస్థల ప్రతినిధులతో సీఎం సంభాషించనున్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్ గా తీర్చిదిద్దే అంశంపై ముఖ్యమంత్రి పారిశ్రామిక ప్రతినిధులతో చర్చించనున్నారు. వారి నుంచి సూచనలు సలహాలు తీసుకోనున్నారు. ఈ అంశంపై నిర్వహించనున్న ప్లీనరీ సెషన్ పాల్గొనున్న సీఎం ఏపీ మారి టైమ్ బోర్డు, జీఎఫ్ఎస్టీ సంయుక్తంగా రూపొందించిన వ్యూహాత్మక పత్రాలను విడుదల చేయనున్నారు. అలాగే ఎయిర్ కార్గో ఫోరమ్ ఆఫ్ ఇండియా ఏపీ చాప్టర్ ను కూడా ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. ఈ సమావేశానికి జీఎఫ్ఎస్టీ ఉపాధ్యక్షుడు ఎస్.పి.టక్కర్, ఏపీ మారి టైమ్ బోర్డు అధికారులు, లాజిస్టిక్స్ రంగానికి చెందిన వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరు కానున్నారు.

## విశాఖలో రెచ్చిపోయిన రౌడీషీటర్లు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



విశాఖలో రౌడీషీటర్లు,పాత నేరస్తులపై నిఘా కొరవడింది.. అదే అదునుగా వారు రెచ్చిపోతున్నారు. తమపై పోలీసుల దృష్టి ఉండడం లేదనీ,ఏం చేయునా చెల్లు బాటు అవుతుందనీ దందాలు ,కొట్లాటలు, దౌర్జన్యాలకు తెగబడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూనే ఉన్నారు . మరో పక్క రౌడీ షీటర్ల మధ్య ఆధిపత్య పోరు కొన్ని వ్యవహారాల కారణాలుగా ఒకరిపై ఒకరు దాడులకు తెగబడుతున్నారు. పోలీసులు ఎంతగా చర్యలు తీసుకుంటున్నా రౌడీషీటర్లు మాత్రం హల్చల్ చేస్తూనే ఉన్నారు. తాజాగా విశాఖలో మరోసారి రౌడీ షీటర్లు రెచ్చిపోయారు . ఒక రౌడీషీటర్ తన అడ్డాలో పేకాట ఆడిస్తుండగా, రౌడీషీటర్లతో కూడిన మరో బృందం ఆటకు వచ్చింది. రూ.1,500 నగదు విషయంలో తలెత్తిన వివాదం చిలికిచిలికి గాలివానగా మారి కత్తులు, ఇనుప రాడ్లతో ఇరువర్గాల కొట్లాటకు దారితీసింది. ముగ్గురు షీటర్లపై మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన ఈ వ్యవహారంపై ఫోర్త్ టౌన్, టూటౌన్ పోలీసులు కేసులు ముగ్గురు రౌడీషీటర్లపై కేసులు నమోదు చేసే స్థాయికి వెళ్లింది. బాధిత రౌడీషీటర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంటే, రౌడీషీటర్ల కార్యకాలాపాలపై మరింత దృష్టి సారించాలనే భావనతో ముగ్గురు ఇన్స్పెక్టర్లకు చార్జి మెమోలివ్వాలంటూ పోలీస్ కమిషనర్ బగ్చీ ఆదేశించారు. వివరాలిలా ఉన్నాయి. ఫోర్త్ టౌన్ పరిధిలోని రైల్వే క్వార్టర్స్ ప్రాంతంలో రౌడీ షీటర్ ఖాజా నిత్యం పేకాడిస్తుంటాడు. ఆదివారం రాత్రి బెనర్జీ, బాబీ, గోల్డ్ షాప్ శ్రీనుతో పాటు మరో నలుగురు వ్యక్తులు జూదానికి వచ్చారు. రూ.1,500 విషయమై ఇరు వర్గాల మధ్య గొడవ జరిగింది. దీంతో ఖాజాను అక్కడే పేకాడుతున్న మరో రౌడీ షీటర్ ఈశ్వరరావు అలియాస్ దిండు, మరి కొంత మంది కలిసి ఇనుప రాడ్లు, కర్రలతో బాదారు. మళ్లీ తమ వారిని పిలిపించుకుని టూటౌన్ పరిధిలో రౌడీషీటర్లు కొట్టుకున్నారు. అంతటితో ఆగకుండా ఖాజాను ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని డీఆర్ఎం కార్యాలయం వద్ద పడేశారు. ఖాజా నుంచి రూ.22 వేల నగదు లాక్కుని పరారైపోయారు. కింద పడిపోయిన చూసిన ఒక ఆటోవాలా క్షతగాత్రుడ్ని చికిత్స నిమిత్తం కేజీహెచ్కు తరలించాడు.రౌడీషీటర్ల వివాదంపై సమాచారం అందుకున్న ఫోర్త్ టౌన్ సీఐ ఉమాకాంత్ తనసిబ్బందితో వెళ్లి ఆరా తీశారు. దాడి జరిగిన సమయంలో అక్కడే ఉన్న బెనర్జీ, శివ, సాగర్ అనేవారిని అదుపులోకి తీసుకున్నారు. దాడి ఘటన తెలుసుకున్న పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చీ..రౌడీషీటర్ల ఆగడాలపై కన్నెర్ర చేశారు. దీంతో టూటౌన్, ఫోర్త్ టౌన్, కంచరపాలెం పరిధికి చెందిన ముగ్గురు రౌడీషీటర్లపై హత్యాయత్నం, కొట్లాట కేసుల్ని టూటౌన్, ఫోర్త్ టౌన్ పోలీసులు నమోదు చేశారు. దర్యాప్తు ముమ్మరం చేశారు. వీరిలో ఒక రౌడీషీటర్ ను ఇప్పటికే నగర బహిష్కరణ చేయాల్సిందని తేల్చారు. నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ ముగ్గురు ఇన్స్పెక్టర్లకు చార్జిమెమో జారీకి సీపీ ఆదేశించినట్టు తెలిసింది. మొత్తానికి రౌడీషీటర్ల పేకాట వ్యవహారం మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో కొట్లాట, హత్యాయత్నం, కేసుల నమోదు, సీఐలకు చీవాట్ల వరకూ వెళ్లింది.

## 7 వ వార్డులో పెన్షన్ల పంపిణీ చేసిన గంటా

**మధురవాడ, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త**

జీవీఎంసీ 7 వ వార్డులోని పిలకవానిపాలెంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. అర్హత కలిగిన వారికి కొత్త పెన్షన్లతో పాటు అన్ని ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఆర్థిక లోటు ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో మెరుగైన సంక్షేమాన్ని అందిస్తున్నామని తెలిపారు.

## ఉపాధ్యాయులకి ఘనసన్మానం

**పద్మనాభం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త**



మండలంలో ఆర్ వి పురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ పొందిన పల్లా వెంకటేశ్వరరావును సోమవారం ప్రజాప్రతి నిధులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో హెచ్ ఎస్ శంకరరావు ఆధ్వర్యంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఎం ఎల్ సి శ్రీనివాసులనాయుడు, ఎంపీపీ రాంబాబు,మాజీ ఎం ఎల్ సి రఘువర్మ,మాజీ జెడ్పీటీసీ దాము, నాయకులు అప్పారావు, గంగరాజు, అప్పలనాయుడు, సర్పంచ్ రమణ, ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు జగదీష్, అరుణకుమార్ శాలు,బహుమతులుతో ఘనంగా సన్మానించారు.

## యూపీ యోధాస్ మరో థ్రిల్లింగ్ విక్టరీ

### 34-31 తేడాతో పట్నా పైరేట్స్‌పై గెలుపు - రాణించిన గగన్ గౌడ, భవానీ రాజ్‌పుత్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్‌లో యూపీ యోధాస్ వరుసగా రెండో విజయం ఖాతాలో వేసుకుంది. తమ తొలి మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్‌ను ఓడించి బోణీ చేసిన ఆ జట్టు మరో అద్భుతమైన ఆటతో పట్నా పైరేట్స్‌ను ఓడించింది. వైజాగ్‌లోని విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్‌లో సోమవారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో తొలి అర్ధభాగంలో వెనకంజ వేసిన ద్వితీయార్ధంలో గొప్పగా పుంజుకొని 34-31తో పట్నా పైరేట్స్‌పై గెలిచింది. యూపీ జట్టులో గగన్ గౌడ 7 పాయింట్లతో టాప్ స్కోరర్‌గా నిలవగా.. మరో రైడర్ భవనీ రాజ్‌పుత్ (5), డిఫెండర్లు సుమిత్ (5), అన్షు సింగ్ (5) కూడా ఆకట్టుకున్నారు. పట్నా తరఫున అయాన్ (9) మణిందర్ సింగ్ (7) జోరు చూపెట్టినా.. చివరి నిమిషాల్లో తడబడిన ఆ జట్టు చేజేతులా ఓడింది. రసవత్తరంగా సాగిన ఈ మ్యాచ్‌లో పట్నా జట్టు తొలి అర్ధభాగంలో ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఆట ఆరంభంలో ఇరు జట్లు డిఫెన్స్‌పైనే దృష్టి పెట్టాయి. యూపీ యోధాస్‌కు చెందిన గుమన్ సింగ్, గగన్ గౌడ కొన్ని బోనస్ పాయింట్లను సాధించినప్పటికీ, పట్నా యువ రైడర్ అయాన్ తన అద్భుతమైన ప్రదర్శనతో యూపీ డిఫెన్స్‌ను గడగడలాడించాడు. డూ ఆర్ డై రైడ్‌లో కూడా పాయింట్లు సాధించి పట్నాను ఆధిక్యంలో నిలబెట్టాడు. మాజీ యూపీ యోధాస్ ఆటగాడు, ఇప్పుడు పట్నా జట్టులోకి వచ్చిన మణిందర్ సింగ్ నెమ్మదిగా పుంజుకున్నాడు. అతను యూపీ కెప్టెన్ సుమిత్ పట్టు నుంచి తప్పించుకుని తన కొత్త జట్టుకు మొదటి పాయింట్ సాధించాడు. అయాన్ అద్భుతమైన రైడింగ్‌తో పట్నా స్కోరును పెంచుతూ వెళ్లాడు. 11వ నిమిషంలో కోర్టులో మిగిలిన ఇద్దరు ఆటగాళ్లను ఔట్ చేసిన అయాన్ యూపీ యోధాస్‌ను ఆలౌట్ చేశాడు. దాంతో పట్నా 11-7తో ఆధిక్యాన్ని పెంచుకుంది. అదే జోరుతో 19-11తో మరింత ఆధిక్యం సాధించినప్పటికీ.. తొలి అర్ధభాగం చివర్లో ఆయన్‌ను సూపర్ ట్యాకిల్ చేసి రెండు పాయింట్లు అందుకున్న యూపీ 13-19తో తొలి అర్ధభాగాన్ని ముగించింది.


**బ్యాంక్ ఆఫ్ బరోడా** / Bank of Baroda

ROSAR బ్రాంచ్, రీజనల్ ఆఫీస్

10-1-44/10&11, పీజె ప్లాజా, 4వ ఫ్లోర్, విఐపి రోడ్డు, హోటల్ బైకూన్ ఎదురుగా, విశాఖపట్నం - 530003 (ఆం.ప్ర). ఫోన్: 0891-2576003

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్దేశించిన పద్ధతిలో 30 రోజుల నోటీసు.

[illegible]

| డిమాండ్ నోటీసు తేది: | స్వాధీన నోటీసు తేది: | స్వాధీన నోటీసు ప్రచురించిన తేది: | రూల్ 8(6) నోటీసు తేది: |
| --- | --- | --- | --- |
| 28-11-2024 | 18-03-2025 | 22-03-2025 | 01-08-2025 |

చెల్లించవలసిన మొత్తం: తేది.23.11.2024 నాటికి రూ.21,59,566/- [illegible] తేది.24-11-2024 నుండి వర్తించు వడ్డీ, [illegible]

స్థిరాస్తి వివరములు:

[illegible] 193.6 చ.గజాలు [illegible] 96.8 [illegible] 80.937 [illegible] 19-161/1,2 [illegible]

తేది : 01-08-2025
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్, విశాఖపట్నం

Main tab page 62_Main tab page 62.qxd 9/2/2025 12:40 AM Page 1



# చింతలవీధీ జాతీయ రహదారి దిగ్బంధం

- న్యాయం జరిగేవరకు ఆందోళన
- చింతలవీధీ గ్రామస్తులు.. మృతుల బంధువులు సుమారు పదిగంటల వరకూ రాస్తారోకో

**పాడేరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**





చింతలవీధీ స్కార్పియో ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృ బంధువులతో చింతలవీధీ గ్రామస్తులు పాడేరు, అరకు, హుకుంపేట, ముంచంగిపుట్టు, జోలాపుట్టు వెళ్లే జాతీయరహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహిస్తూ జాతీయ రహదారి దిగ్బంధించారు. దీంతో పాడేరు నుంచి అరకు, ముంచంగిపుట్టు, హుకుంపేట, పెదబయలు వెళ్లాల్సిన ఆర్టీసీ బస్సులు, వాహనాలు స్థంభించుకు పోయాయి. చింతలవీధీ ప్రమాద సంఘటన ప్రదేశంలో ధ్వంసం అయినా స్కార్పియో వాహనం ముందు గిరిజనులు రాస్తారోకో చేస్తూ మృతుల కుటుంబాలకు న్యాయం జరిగే వరకూ ఆందోళన విరమించే ప్రసక్తే లేదంటూ పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. దీంతో ఈ జాతీయ రహదారి మీదుగా ఏ వాహనం వెళ్లకుండా ధ్వంసం అయినా స్కార్పియో వాహనం ముందు కర్ర ను అడ్డంగా పెట్టి గ్రామస్తులు రోడ్డుకు అడ్డంగా కూర్చొని బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని, ప్రమాదానికి కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేసారు అంతేకాకుండా వేస్ వర్షం పడుతున్నా పట్టించుకోకుండా తడుస్తూ ఆందోళన చేసారు. చింతలవీధీ గ్రామస్తులు చేపట్టిన ఆందోళనకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే ఈశ్వరీ, బొర్రా విజయరాణి, బిజెపి నాయకులు పొంగి రాజారావు కూర్చొని మద్దతు తెలిపారు. అలాగే చింతలవీధీ గ్రామస్తులకు మద్దతుగా టూరిజం శాఖ సభ్యులు కిల్లు రమేష్ నాయుడు వచ్చి మద్దతు తెలిపారు. సుమారు తొమ్మిది గంటలు గా జాతీయరహదారిపై మృతులు బంధువులు, చింతలవీధీ గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించడంతో సోమవారం సాయంత్రం చింతలవీధీ జంక్షన్ లో ఆందోళన చేస్తున్న సంఘటనా ప్రదేశానికి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ చేరుకొని బాధిత కుటుంబ సభ్యులతో, చింతలవీధీ గ్రామస్తులతో ఎస్పీ చర్చించారు. బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించే బాధ్యతను తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు. ఎస్పీ అమిత్ బర్దర్ హామీతో చింతలవీది గ్రామస్తులు, బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు.

## పింఛన్ల పెంపు లబ్ధిదారులకు భరోసా: రాష్ట్ర జిసిసీ చైర్మన్ కిడారి

**అనంతగిరి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



మండలం జీనాబాడు పంచాయతీ కేంద్రంలోని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు అంటిపర్తి బుజ్జి బాబు అధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు, అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, పర్యటించి వృద్ధులకు, వితంతులకు, వికలాంగులకు సోమవారం పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్థులు తో మాట్లాడి గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నాడు స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వృద్ధుల వికలాంగుల అభ్యున్నతి కోసం నాడు స్వర్గీయ ఎన్టీ రామారావు గారు ఆలోచన విధానమే నేడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వృద్ధులకు 4000 పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేస్తున్నామని వికలాంగులకు 6000 ఒంటరి మహిళలకు 4000 రూపాయలు అలాగే చికిల్ సెల్ ఎనిమియా వారికి పది వేలు కఠినమైన వ్యాధి అంటే పెరాల్సిస్ వ్యాధి వారికి 15000వేల రూపాయలు విడో మహిళకు 4000 రూపాయలు ఇస్తున్నామని నాడు నారా చంద్రబాబు నాయకత్వంలో ద్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసుకున్నామని అభయస్తం ద్వారా మహిళలకు 500 రూపాయలు ఇస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం అవుతుందని గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం గాలికి వదిలేసి పరిపాలన చేశారని భవిష్యత్తులో ప్రతి కుటుంబం ఆర్థిక అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడతామని విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అలాగే ప్రజలందరికీ మంచి జరగాలని కోరుతున్నానని ఈ సందర్భంగా జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రభాకర్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బుజ్జిబాబు, యూనిట్ ఇన్చార్జిలు లక్ష్మణరావు, సుందరరావు, వైస్ సర్పంచ్ గాలి నరసింహ మూర్తి, టీడీపీ నాయకులు వీరమల్లు శివ, మాజీ ఎంపీటీసీ దేముడు, చిరంజీవి, చంటి, సురేష్, కృష్ణ, రాజు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీ...!

- ఘటనలో ఒకరు మృతి.. ఇరువురికి తీవ్ర గాయాలు

**కూనవరం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి చెందగా, ఇరువురు తీవ్ర గాయాలు పాలైన సంఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. కూనవరం మండలంలోని రేపాక భగవాన్ పురం ప్రధాన రహదారిపై ఎదురెదురుగా వస్తున్న స్కూటీ మోటార్ సైకిల్ ఢీకొనడంతో రేగులపాడు గ్రామానికి చెందిన తిమ్మా నాగిరెడ్డి (45) మృతి చెందాడు. కూటూరు గ్రామానికి చెందిన పాయం అరవింద్, పాయం వివేక్ లకు తీవ్ర గాయాలయ్యాయి. వారికి కోతుల గుట్ట వద్ద ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. కూనవరం ఎస్సై కే లతాశ్రీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటాం

- బాధితులను పరామర్శించిన జిల్లా కలెక్టర్: జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు,సెప్టెంబర్1, ప్రభాతవార్త**



గణేష్ నిమజ్జనం సందర్భంగా పాడేరు మండలం చింతలవీధి ప్రమాద ఘటనలో గాయపడి కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న బాధితులను జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ సోమవారం పరామర్శించారు. వి. దాలమ్మ, కొర్ర ఇస్సా లను కేజీహెచ్ ను సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం నుండి పరిహారం అందించడానికి కృషి చేస్తానని చెప్పారు. కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య సమాచారాన్ని ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని సూచించారు. బాధితులు త్వరగా కోలుకునే విధంగా మెరుగైన వైద్య సేవలు అందించాలని చెప్పారు. అవసరమైతే శస్త్ర చికిత్సలు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కేజీహెచ్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## రంపచోడవరం జిల్లా చేయాలంటూ పంచాయితీ పాలకవర్గ తీర్మానం

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త**



గత ప్రభుత్వం జిల్లా విభజనలో భాగంగా ఇప్పటివరకూ అల్లూరి సీతారామరాజు జిల్లా లో ఉన్న రంపచోడవరం నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి గోదావరి జిల్లాలో చేర్చవద్దని సోమవారం లోదొడ్డి సచివాలయంలో సర్పంచ్ లోతా రామారావు అధ్యక్షతన పంచాయతీ పాలకవర్గ సమావేశం జరిగింది. రంపచోడవరం ప్రత్యేక జిల్లాగా చేయాలంటూ పాలకవర్గం తీర్మానం చేసినట్లు సర్పంచ్ రామారావు తెలిపారు. ఈ తీర్మానాన్ని ఎంపిడిఓకు పంచాయితీ కార్యదర్శి అందజేస్తారని రామారావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక జిల్లా చేస్తామని ఇచ్చిన హామీ అమలు చేయాలని రామారావు అన్నారు. ఇప్పటికే జీవో నెంబర్, డీసీస్ట్ లో గిరిజనులకు జరిగిన అన్యాయాన్ని గిరిజనులు ఎవ్వరూ మర్చిపోలేని అన్నారు. రంపచోడవరం జిల్లా కోసం పోరాటానికి సిద్ధమని రామారావు తెలిపారు. ఈకార్యక్రమం లో సర్పంచ్ లోతా రామారావు పంచాయితీ కార్యదర్శి హేమశ్రీ, ఉప సర్పంచ్ బుటారి రాజబాబు, వార్డు మెంబర్లు జర్ర రాజు, మేలిన రాజేశ్వరి, పోతురి సత్యనారాయణ, బూసరి కళ్యాణ్, పీసా కార్యదర్శి, పోతూరి లోవరాజు, కోపూరి మంగిరెడ్డి పాల్గొన్నారు.

## కాలువలో దిగి తొమ్మిదో తరగతి విద్యార్థి మృతి

**రంపచోడవరం సెప్టెంబర్ 1. ప్రభాతవార్త**

రంపచోడవరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వి. వివేకానంద రెడ్డి ప్రమాదవశాత్తు సీతపల్లి కాలువలో మునిగి మృత్యువాత పడ్డాడు. గత శనివారం నుండి విద్యార్థి కనిపించకపోవడంతో పాఠశాల సిబ్బంది అనేక చోట్ల వెతికారు. అయితే సోమవారం ఉదయం కాలువలో విద్యార్థి మృతదేహం లభ్యమయింది. విద్యార్థి కనిపించకుండా పోయినప్పటికీ ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం వ్యవహరించారని ఆశ్రమ పాఠశాల చెందిన ఆరుగురు ఉద్యోగులను ఐటీడీఏ ప్రాజెక్టుఅధికారి సస్పెండ్ చేశారు. కాలువలో స్నానం చేసేందుకు ఆరుగురు విద్యార్థులు వెళ్లారని వివేకానంద రెడ్డి కాలువలో కొట్టుకొని పోవడంతో మిగిలిన ఐదుగురు విద్యార్థులు హస్టల్ కి తిరిగి వచ్చారు. విషయం ఎవరికీ తెలియపరచకపోవడంతో విద్యార్థి కోసం అనేక చోట్ల వెతికారు. ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ. రాజబాబు వార్డెన్ కొండెం వెంకన్న దొర ఎస్ జి టి గురుజాల ధరణి దర్ సీఆర్టి లు ఎం. సత్యనారాయణ లోత వంటిబాబు ఫిజికల్ డైరెక్టర్ కే ప్రసాద్ రావు దారులను చేసినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్ట సింహాచలం తెలిపారు. విద్యార్థి పూర్తి పై పూర్తిస్థాయిలో విచారణ జరిపించేందుకు గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి అంబేద్కర్ ను నియమించారు. విచారణ జరిపి వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. రంపచోడవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పెన్షన్ల పంపిణీలో అగ్రగామి: ఫలిస్తున్న కలెక్టర్ కృషి

**పాడేరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణీలో మరోసారి అగ్రస్థానంలో నిలిచింది. ప్రత్యేకంగా మారేడుమిల్లి మండలం వరుసగా 12వ నెల కూడా శాతం 95 కంటే ఎక్కువ పంపిణీ చేసి రాష్ట్రంలో మొదటి స్థానం దక్కించుకుంది. సెప్టెంబర్ నెలలో జిల్లాలో మొత్తం 1,22,876 పెన్షన్లు విడుదల కాగా, అందులో 1,06,325 మంది లబ్దిదారులకు పంపిణీ పూర్తయింది. ఈ మేరకు పంపిణీ శాతం 86.53గా నమోదై రాష్ట్ర సగటు కంటే ఎక్కువగా నిలిచిందని ఎంపీడీఓ మారేడుమిల్లి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. జిల్లాలో రంపచోడవరం, చింతపల్లి, హుకుంపేట, అరకు వ్యాలీ వంటి మండలాలు కూడా 90 శాతం దాకా పంపిణీ పూర్తి చేయడం విశేషం. మండలాల వారీగా మారేడుమిల్లి 95.44 శాతం, రాంపచోడవరం 91.52 శాతం, సాధించి విజయవంతంగా లబ్దిదారుల గృహాలకే పెన్షన్ చేరవేయడం అధికార యంత్రాంగం కృషికి నిదర్శనం. పల్లె పల్లెకు పెన్షన్ అందించడమే లక్ష్యం అంటూ అధికారులు తెలిపి, భవిష్యత్తులో కూడా ఇదే తీరులో పెన్షన్ పంపిణీ కొనసాగుతుందని హామీ ఇచ్చారు.

## తీరిన వికలాంగుల పెన్షన్ టెన్షన్..

- రెండు నెలల పెన్షన్ సొమ్మును అందించిన అధికారులు

**కొయ్యూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



సదరం సర్టిఫికెట్ వెరిఫికేషన్ ల పేరుతో గత నెల కొంతమంది వికలాంగులకు నిలుపుదల చేసిన పెన్షన్ సొమ్ముతో కలిపి, ప్రస్తుత నెలకు సంబంధించి రెండు నెలల పెన్షన్ సొమ్మును అధికారులు ఒకేసారి వికలాంగులకు అందజేయడంతో వారిలో పెన్షన్ టెన్షన్ తొలగిపోయింది. మండలంలోని సుమారు 200 మంది పైగా వికలాంగు పెన్షన్ దారులు ఉండగా వారిలో సగానికి పైగా వికలాంగులకు సదరం సర్టిఫికెట్ వెరిఫికేషన్ పేరుతో గత నెల పెన్షన్లను అందించలేదు. దీనితో మంచానికే పరిమితమైన వికలాంగులలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అయింది. దీనికి స్పందించిన ప్రభుత్వం వారి సర్టిఫికెట్లను పరిశీలించి, 40 శాతం పైగా వికలాంగత్వం ఉన్నవారందరికీ సోమవారం రెండు నెలల పెన్షన్ల సొమ్మును అందించారు. రాజేంద్ర పాలెంలో వికలాంగురాలు జరీనా బేగానికి సర్పంచ్ పీటా సింహాచలం, కూటమినేత కొట్టేటి భాస్కరరావు, కాకర చిన్నారావు, సచివాలయ ఉద్యోగులు రెండు నెలల పెన్షన్ సొమ్మును అందించారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్ట్ సరిహద్దు దిమ్మలు తొలగించండి

**పాడేరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన చట్టాలు, హక్కుల్ని కాలరాస్తూ హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి అదానీ, నవయుగ కార్పొరేట్ కంపెనీలు అక్రమంగా సరిహద్దు దిమ్మలు వేయడం, డ్రోన్లతో అర్ధ రాత్రుల్లో చక్కర్లు కొట్టడం తో ఆదివాసులు భయభ్రాంతులకు గురివుతున్నారాని వెంటనే దిమ్మలు తొలగించాలని పాడేరు సబ్ కలక్టర్ కి బాధిత గ్రామాల ప్రజలు వినతిపత్రం అందజేశారు. గిరిజన చట్టాల్ని తుంగలో తొక్కి నిర్మాణాలు చేపడితే ఉద్యమం ఉధృతం చేస్తామని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పీ. అప్పల నరస అన్నారు. పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయం లో సోమవారం కలిసి హుకుంపేట మండలం బూర్జ పంచాయతీ గ్రామ ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఏజెన్సీలో ఐదో షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగ హక్కులను, పీసా, అటవీ హక్కుల చట్టం, 1/70 చట్టాన్ని ఉల్లంఘించి ప్రైవేట్ సంస్థలకు హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణానికి వేల ఎకరాల అటవీ, జిరాయితీ భూములను కేటాయించడాన్ని తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల జీవనోపాధి, పచ్చని అడవులు, సాగు భూములను నాశనం చేసే ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని తేల్చిచెప్పారు. కంపెనీల లాభాల కోసం గిరిజనుల ప్రాణాలను బలి తీసుకుంటారా? అంటూ అయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో హుకుంపేట మండలం గిరిజన సంఘం కార్యదర్శి టీ. కృష్ణ రావు, లింగమూర్తి, పాంగి బొంజు బాబు అప్పన్న సురేష్ కుమార్ పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో "అవిష్కాంధ్ర" ప్రతిజ్ఞ

**కొయ్యూరు సెప్టెంబర్1, ప్రభాతవార్త**



కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.సుధ అధ్వర్యంలో సోమవారం మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అవిష్కాంధ్ర "ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వావలంబన, సుస్థిరత, సమగ్రతతో కూడిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కృషి చేస్తూ, భారతదేశ అభివృద్ధి మరియు ప్రపంచ నాయకత్వానికి తోడ్పడాలని ఈ ప్రతిజ్ఞతో రేపటి ఆవిష్కర్తలుగా, నాయకులుగా, మార్పు సృష్టికర్తలుగా ఎదగాలని అధ్యాపకులు, విద్యార్థినుల చేత కళాశాల ప్రిన్సిపాల్ ప్రతిజ్ఞ చేయించారు.

## పరిసరాలపరిశుభ్రత తోనే వ్యాధులు దూరం

**చింతపల్లి, సెప్టెంబం 1, ప్రభాతవార్త**



పరిసరాల పరిశుభ్రత తోనే వ్యాధు లు దూరమవుతాయని సిఆర్పిఎఫ్ బీ /234 పటాలానికి చెందిన అసిస్టెంట్ కమాండెంట్ డి వినీత అన్నా రు. మండల కేంద్రమైన చింతపల్లిలో ఆ శాఖ ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు ఆమె సూచనలతో సి ఆర్ పి ఎఫ్ పోలీసులు సోమవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మెయిన్ రోడ్ నుండి సంత మార్కెట్ వరకు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సిఆర్పిఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో అన్నదానం... లడ్డు వేలం

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి విద్యుత్ నగర్‌లో సోమవారం శ్రీ బాల వినాయక సేవా సంఘం ఆధ్వర్యంలో 2వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక ఉత్సవాల్లో భాగంగా అన్నదానం చేసినట్లు వెంకట్రావు చౌదరి తెలిపారు. వినాయక లడ్డు వేలం పాటలో దక్కించుకున్న చవాకుల శామ్యూల్, విరోధులు శ్రీను, వెచ్చం అప్పారావు దంపతులకు రాజవొమ్మంగి ఎస్ఐ నరసింహ మూర్తి చేతుల మీదుగా లడ్డూలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్బర్తి ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు, బాల వినాయక సేవా సంఘం కమిటీ సభ్యులు జి వెంకట్రావు చౌదరి, కె నూకరాజు, పి ప్రసాద్, పి రామరాజు, వి శ్రీను, సత్యనారాయణ, అప్పారావు, దుర్గ, ఈశ్వరరావు, బుజ్జయ్య, సత్తిబాబు, వెంకటరమణ, పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌పంపిణీలో పాల్గొన్న కూటమి నాయకులు

**ఎటపాక: సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సూచనల మేరకు సోమవారం తోటపల్లి గ్రామంలో సీనియర్ పార్టీ నాయకులు కడియాల వెంకటేశ్వరరావు త్రిపుర పెంటవీడు గ్రామ పార్టీ అధ్యక్షులు దుద్దుకూరి సతీష్ తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎటపాక కక్లస్టర్ ఇంచార్జ్ వల్లభనేని చందు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ సిపి నాయకులకు పెన్షన్ గురించి మాట్లాడే అర్హత లేదని 3000 రూపాయలు పెన్షన్ ఇస్తామని చెప్పి ఐదు సంవత్సరాల పాటు కాలయాపన చేసి ఎన్నికలకు ముందు మూడు వేల రూపాయలు ఇచ్చిన చరిత్ర జగన్మోహన్ రెడ్డి ది అని ,కూటమి ప్రభుత్వం అధికారులకు రాగానే 4000 రూపాయలు పెన్షన్ ను ఇచ్చిన హామీ మేరకు లబ్ధిదారులకు అందజేసిన ఘనత నారా చంద్రబాబునాయుడు అని ,రాష్ట్రం అభివృద్ధి మరియు సంక్షేమం తెలుగుదేశం పార్టీ యొక్క విధానమని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారారు గంగాధర్ ,మాజీ మండల ప్రధాన కార్యదర్శి పూరేటి వెంకటేశ్వరరావు ,త్రిపురపెంట వీడు గ్రామ కార్యదర్శి కుచ్చలపాటి కొండయ్య ,బూత్ కన్వీనర్లు నలజాల శ్రీనివాసరావు మరియు దుద్దుకూరి నగేష్ ,రావి విజయ్ మోహన్ రావు, నలజాల ప్రసాద్ ,ఎస్ఎంసి చైర్మన్ ప్రశాంత్ ,గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజు దొర, అగ్రికల్చర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు

## మాతా శిశు మరణాల నివారణపై దృష్టి సారించాలి

: జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ

**పాడేరు,సెప్టెంబర్1, ప్రభాతవార్త**



మాతా శిశు మరణాల నివారణ పై దృష్టి సారించాలి, పౌష్టిక ఆహారాన్ని అందించాలి, నాణ్యత కలిగిన పౌష్టిక ఆహారాన్ని సకాలంలో సరఫరా చెయ్యాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. సోమవారం జాయింట్ కలెక్టర్ వారి అధ్యక్షతన సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఎ) పాడేరు ప్రాజెక్ట్ అధికారి వారి చాంబర్లో జరిగిన మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖా జిల్లా ఎస్.ఎన్.పి కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో ఐసీడీఎస్ ద్వారా అంగన్వాడీలకు అందజేస్తున్న ఆహార నిల్వలపై ఆరా తీశారు. పౌష్టిక ఆహారాన్ని సకాలంలో అంగన్వాడి కేంద్రములకు సరఫరా అవుతుంది లేనిది అనే విషయం పైన జాయింట్ కలెక్టర్ సమీక్షించి, అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సరఫరా చేసే వస్తువుల నాణ్యత పాటించాలని, సకాలంలో సరఫరా చెయ్యాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. మాతృమరణాలు మరియు శిశు మరణాలు నివారణ పై తగుచర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ అధికారులను సంయుక్త కలెక్టర్ ఆదేశించారు. మెడికల్ మరియు ఐసిడిఎస్ సిబ్బంది సంయుక్తంగా గ్రామ ఆరోగ్య పోషకాహారదినము (విహెచ్ఎన్డి) నిర్వహించాలన్నారు. జిల్లాలోగల 35 ప్రాథమిక ఆరోగ్య కేంద్రములలో మినీ ఎన్ఆర్సి లు ఏర్పాటు చేయవలిసినదిగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి సూచించారు. ఇకపై ప్రతినెల జిల్లా ఈ.ఎన్ పీ.కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. విశ్వేశ్వరనాయుడు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ రామ్ పడాల్, పౌరసరఫరాల ఉప తాసిల్దార్, ఆంధ్రప్రదేశ్ డైరీ మేనేజర్, ఎగ్స్, న్యూట్రికిట్స్, మిల్క్ సప్లై చేసే గుత్తేదారులు, జిల్లాలో లోగల అందరూ సి.డి.పి.ఓలు హాజరయ్యారు.

## ఐటీడీఏ గిరిజనులకు పెద్దదిక్కుగా ఉండాలి

- ఇప్పుడు ఆ పరిస్థితి ఏది? వైయస్సార్ పార్టీ గిరిజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్

**చింతపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



ఐటీడీఏ అంటే ఒకప్పుడు గిరిజనులకు పెద్దదిక్కుగా ఉండేదని రాను రాను ఆ శాఖలో పట్టు కోల్పోయి నిధుల కొరత వల్ల గిరిజనులు అభివృద్ధికి దూరమవుతున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఐటిడిఏ అంటే ఎంతో కొంత ఉపాధి ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని నిరుపేద గిరిజనులు ఎదురుచూసేవారు అన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంట్ సొసైటీ అంటే పూర్తిగా గిరిజనుల అభ్యున్నత కోసమే పాటుపడేదని ఆ ప్రాజెక్టు ద్వారా అనేక నిధులతో గిరిజన ప్రజానీకానికి ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు 100 వచ్చేవని అన్నారు. ఆ క్రమంలోని జిసిసులో పనిచేస్తున్న ఉద్యోగులు, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఉద్యోగాలు ఇచ్చిన విషయం ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులకు ఆరు శాతం మాత్రమే రిజర్వేషన్ కల్పించి గిరిజనులకు పూర్తిగా అన్యాయం చేస్తున్నారన్నారు. గిరిజనుల హక్కుగా ఐటీడీఏ ఉన్నప్పటికీ దాని ద్వారా 100 ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంపై మేధావి వర్గాలు గిరిజన సంఘాలు ఆలోచన చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గిరిజనులందరూ శత శాతం అభివృద్ధిని ఎక్కడ సాధించారు తెలపాలని, ఐటిడిఏలు దానికి అనుగుణంగా డిజైన్ల అభివృద్ధిని కాంక్షించి పూర్తిగా అభివృద్ధి దిశగా గిరిజనాభివృద్ధి కొరకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఐటీడీఏలో పిఆర్ఓ రాములకు సత్కారం

**పాడేరు,సెప్టెంబర్1, ప్రభాతవార్త**



ఐటీడీఏ ప్రత్యేక ప్రచార విభాగం సహాయ ప్రాజెక్టు అధికారిగా పదవీ విరమణ చేసిన పి. రాములు సేవలు ఆదర్శనీయమని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం ఐటిడిఏ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూఐటిడిఏ పరిధిలో సుదీర్ఘకాలం సేవలు అందించారని అన్నారు. 2012 నుండి 2016 వరకు ఐటీడీఏలో డీఎస్ఓగా విధులు నిర్వహించారని చెప్పారు. అంకితభావం తో పనిచేసి అనేక సార్లు ఉత్తమ అధికారిగా అవార్డులను స్వీకరించారని చెప్పారు. ఐటిడిఏ పరిపాలన అధికారి ఎం. హేమలత మాట్లాడుతూ సమాచార శాఖలో ఉద్యోగమైన ఐటీడీఏలో మమేకమై సేవలందించారని అన్నారు. ఐటిడిఏ ఉద్యోగులు శాలువాలు కప్పి సత్కరించారు. రాములు సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాలు అధికారి కేబిఎం సింగ్, ఐటిడిఏ మేనేజర్ పరంజ్యోతి, సమాచార శాఖ జూనియర్ అసిస్టెంట్ సంధ్యారాణి, ఐటిడిఏ ఉద్యోగులు పరదేశి నాయుడు, పాత్రుడు, దుర్గారావు, మాధవి ఆర్.వో ఎఫ్.ఆర్ ఈశ్వరరావు, ఐటీడీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 9/2/2025 12:39 AM Page 1



## భారీ విగ్రహం ఏర్పాటు అభినందనీయం మంత్రి సత్యకుమార్ యాదవ్

**అనకాపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



అనకాపల్లిలో 126 అడుగుల వినాయక భారీ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన 126 అడుగుల భారీ వినాయక స్వామి ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రితో పాటు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, మాడుగుల నియోజకవర్గం శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్‌తో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వినాయక విగ్రహం చాలా అద్భుతంగా చేశారని, తెలుగు రాష్ట్రాల్లోనే ఇంతటి భారీ వినాయకుడిని దర్శించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం దాడి రత్నాకర్ ముఖ్య అతిధులను శాలువ జ్ఞాపికతో సత్కరించారు.

## వైద్య రంగానికే పెద్దపీట మంత్రి సత్యకుమార్ యాదవ్ మాడుగుల

**అనకాపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపేట వేసిందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా పర్యటన లో భాగంగా వి. మాడుగుల లో వివిధ కార్యక్రమం లలో పాల్గొన్నారు. ఎంపీ నిధుల నుంచి మంజూరు చేసిన రూ కోటి రూపాయలతో డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 5.30కోట్ల రూపాయలతో నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవనాలను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యం, విద్యా రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి. ఎం. రమేష్ మాట్లాడుతూ ఆసుపత్రికి 32 లక్షల రూపాయలతో అంబులెన్స్ మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్ అప్పారాజు తదితరులు పాల్గొన్నారు.

## జనవాని కార్యక్రమంలో అర్జీలు సేకరించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:**



విజయవాడ జనసేన పార్టీ ప్రధాన కార్యాలయం మంగళగిరిలోని నిర్వహించిన జనవాని కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు . రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలపై అర్జీలు స్వీకరించి, పరిశీలించి సంబంధిత శాఖ అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి..

**- కౌన్సిలర్ చింతకాయల పద్మావతి**

**గొలుగొండ సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆరోగ్యాలు మెరుగుపడేదుకు పాటుపడాలని వైద్య సిబ్బందికి స్పీకర్ సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి సూచించారు. సోమవారం చీడిగుమ్మల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించిన ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వైద్య సిబ్బంది గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి తగిన సూచనలు సలహాలు అందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు తగిన వైద్య సేవలు కల్పించాలని అన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్న పాత్రుడు నియోజకవర్గం లో 75 లక్షలు రుపాయలు తో ఆసుపత్రులను ఆధునికరించేందుకు పూనుకున్నారన్నారు. ఇందులో భాగంగానే చీడిగుమ్మల ఆరోగ్య కేంద్రానికి ప్రత్యేకంగా 8 లక్షల వరకు నిధులు కేటాయించారని తెలిపారు. ఈ నిధులతో ఆసుపత్రిలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్య పరికరాలు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.. త్వరలో పిహెచ్ సి కి కొత్త భవనం నిర్మాణం కు నిధులు మంజూరుకు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బందితోపాటు, చీడిగుమ్మల సహకార సంఘం బ్యాంక్ చైర్మన్ బిమిరెడ్డి సత్యనారాయణ, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కామరెడ్డి గోవింద, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా వినాయక నిమజ్జనం

**నక్కపల్లి ,ప్రభాతవార్త**



నక్కపల్లి మండలంలోని జాతీయ రహదారిని అనుకోని ఉన్న వేంపాడు కాగిత టోల్ ప్లాజా ఉద్యోగులు కార్యాలయం వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం ముగింపులో భాగంగా వందలాదిమంది భక్తుల నడుమ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ నాగేశ్వరరావు, డీజీఎం శ్రీనివాసరావు, మేనేజర్ కృష్ణ, ఐ ఎం టి సత్యనారాయణ తదితరులు ఆధ్వర్యంలో భారీగా ఊరేగింపు నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

## గుంటపల్లిలో కొత్త పింఛన్ అందజేసి నపిఎసిఎస్ అధ్యక్షులు గెద్దం కన్నబాబు

**పాయకరావుపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



మండలంలోని గుంటపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద కొత్తగా మంజూరైన స్పౌజ్ (వితంతు) పింఛన్ ను ఆ గ్రామ సర్పంచ్ గెద్దం సుజాత,పిఎసిఎస్ అధ్యక్షులు కన్నబాబు పంపిణీ చేశారు. నెల నెలా ఇచ్చే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన భర్త చనిపోతే భార్యకిచ్చే (స్పౌజ్) పింఛన్ ఆ గ్రామానికి చెంది నద్రాక్షారపు చంటమ్మకు సర్పంచ్ సుజాత కన్నబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీత,జనసేన పార్టీ విశాఖ ఉమ్మడి జిల్లా కార్యదర్శి పల్లి దుర్గారావు,వీఆర్వో కోటేశ్వరరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ కృపారావు తదితరులు పాల్గొన్నారు.

## లారీని ఢీకొట్టి మోటార్ సైక్లిస్ట్ మృతి

**పాయకరావుపేట సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



ఇక్కడి వై జంక్షన్ వద్ద గల 16వ నెంబర్ జాతీయ రహదారి మీద ఎదురుగా వెళ్తున్న లారీని ఢీ కొట్టిన ప్రమాదంలో పట్టణంలోని పందిరిపురం వీధికి చెందిన బండారు దుర్గ గోవిందు (39) అక్కడికక్కడే మృతి చెందారు.ఆదివారం రాత్రి జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించి స్థానిక ఎస్సై పురుషోత్తం కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మృతుడు గోవిందు తాపీ పని ముగించుకొని మోటార్ సైకిల్ పై తిరిగి వస్తుండగా ఎదురుగా వెళ్తున్న కేఏ 56 9654 నెంబర్ గల లారీ డ్రైవర్ తన లారీని వేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ సిగ్నల్ పాయింట్ వద్ద ఆకస్మికంగా బ్రేక్ చేశాడు.దీనితో అదే సమయంలో లారీ వెనుక వెళ్తున్న మోటార్ సైక్లిస్ట్ బండారు దుర్గ గోవిందు లారీ వెనుక భాగమున ఢీకొట్టడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు గోవిందు మృతదేహాన్ని నక్కపల్లి సామూహిక ఆరోగ్య కేంద్రం (సిహెచ్ సి) మార్చురీకి తరలించి శవ పరీక్ష జరిపించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పురుషోత్తం తెలిపారు

# అర్హత ఉన్న వారికే పింఛన్ అనర్హులకు రద్దు చేస్తాం: స్పీకర్ అయ్యన్న

**మాకవరపాలెం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**




మాకవరపాలెం మండలం గిడుతూరు గ్రామంలో పిఎసిస్ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు శీరంరెడ్డి వెంకట చినబాబు ఆధ్వర్యంలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు హాజరై, లబ్ధిదారులకు నేరుగా వారి ఇంటికి వెళ్లి మరీ పింఛన్ అందజేశారు. ఈమేరకు సోమవారం సందర్భంగా జరిగిన సభకు ముఖ్యఅతిదిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. పింఛను కార్యక్రమం 1983 సంవత్సరంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రూ,35 రూపాయలతో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు ఈసందర్భంగా గుర్తు చేశారు. ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నట్లుగా మరి ఏ ఇతర రాష్ట్రంలో జరగని విధంగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మన రాష్ట్రంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా జరుగుతుందన్నారు. అనర్హులు దొంగ సర్టిఫికెట్లు సృష్టించి వికలాంగుల పెన్షన్ పొందడం సిగ్గుచేటు అన్నారు. దీనిపై తాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంగీకరించిన తాను ఎట్టి పరిస్థితుల్లో నకిలీ సర్టిఫికెట్లతో పెన్షన్ పొందే వారిని తొలగించడం జరుగుతుందని అయ్యన్నపాత్రుడు మరోసారి ప్రకటించారు. రాష్ట్రంలో అర్హత లేకుండా లక్ష మంది లబ్ధిదారులుగా వికలాంగుల పింఛన్లు పొందుతున్నారని సందర్భంగా ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో ఈనెలలో మొత్తం 63,19,309 మందికి పింఛన్లు లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.2,729.67 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో 41,882 మందికి రూ.17.71 కోట్లు ఖర్చు చేయగా, మాకవరపాలెం మండలంలో 10,024 మందికి రూ.4.27 కోట్లు, గిడుతూరు గ్రామంలోనే 885 మందికి రూ.36.50 లక్షలు పింఛన్లు కింద అందజేయడం జరుగు తుందన్నారు.మాకవరపాలెం మండలంలో సీసీ రోడ్లు, డ్రైన్లు, స్మశానాల అభివృద్ధికి ఇప్పటివరకు 127 పనులకు గాను రూ.12.41 కోట్లు మంజూరు చేశానన్నారు. గిడుతూరు గ్రామానికి సీసీ రోడ్ల కోసం రూ.60 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. పెన్షన్లు తీసేస్తున్నారని అసత్య ప్రచారం జరుగుతోందని, అవి నమ్మవద్దని అన్నారు. కార్యక్రమంలో మాకవరపాలెం మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు ఆర్.వై.పాత్రుడు, పిఎసిఎస్ అధ్యక్షులు శ్రీరంరెడ్డి వెంకట చినబాబు, మండల టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చిటికిల బుచ్చి రామప్రసాద్, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, నీటి సంఘం అధ్యక్షుడు ఎస్.వి.కె. దొర, గ్రామ పార్టీ అధ్యక్షుడు రుత్తల సర్వదేవుళ్ళు, ఎంపీటీసీ కసిపెల్లి నూకరాజు, నర్సీపట్నం ఆర్డీఓ వి.వి. రమణ, మాకవరపాలెం తహసీల్దారు బి. వెంకటరమణ ఎంపీడీవో సాయి సుధా వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ నిర్మాత చంద్రబాబు

**ఎలమంచిలి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వర పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 30 ఏళ్ల క్రితం తొలిసారిగా సీఎంగా ఇదే రోజున బాధ్యతలు చేపట్టారు. ఈ మూడు దశాబ్దాల కాలంలో నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చంద్రబాబు తెచ్చిన 30 అతి కీలకమైన పథకాలు, కార్యక్రమాలు, సంస్కరణలు ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధివైపు నడిపించాయి. దేశంలోనే సంచలనం ప్రజల వద్దకే పాలన, ముందు ఎన్నడూ చూడని ప్రజల భాగస్వామ్యం జన్మభూమి కార్యక్రమం ద్వారా జరిగింది, ప్రజా చైతన్యంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారు, బాలిక విద్యకు ప్రధాని ఇచ్చి మహిళలకు దీపం పథకం కింద లబ్ది చేకూర్చారు, కులవృత్తులకు గౌరవం పెంచి బీసీలకు ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందించారు, ఎస్సీలు రక్షణ కోసం పున్నయ్య కమీషన్ సూచనలను అమలు చేశారు, బీసీలకు మహిళలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించారు, 20 20 లో పాలనలకు కొత్త రూపు తీసుకొచ్చారు, విద్యారంగంలో మార్పులు చేసి 1.80 ఎక్సల టీచర్ల నియామకం చేసి నాన్ ఎకానమీకి నాంది పలికారు, స్థానిక టూరిజంకి అత్యంత ప్రధాని వచ్చి దేవాలయాల పరిరక్షణకు కృషి చేశారు, డిజిటల్ గవర్నెన్స్ తో సేవల సులభతరం చేశారు, డిజిటల్ కరెన్సీ కి కమిటీకి నేతృత్వం వహించారు, స్వచ్ఛభారత్ కమిటీకి నేతృత్వం వహించి, అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి ఆంధ్రప్రదేశ్లో పేద ప్రజలకు ఆకలి తీర్చారు, రైతుల కోసం దేశంలో తొలిసారి ఇజ్రాయిల్ నుండి డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీని తీసుకువచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కులుకులూరు విజయరామరాజు, మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, గొర్లి నానాజీ, ప్రధానకార్యదర్శి ఆడారి ఆదిమూర్తి పాల్గొన్నారు.

## మల్లవరం ఛానల్‌కు గండి ..పరిశీలించిన అయ్యన్న

**మాకవరపాలెం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



మాకవరపాలెం మండలం గిడుతూరు సుకలయ్య చెరువుకు సాగునీరు ప్రవహించే మల్లవరం చానల్లో గండిపడిన ప్రాంతాన్ని స్పీకర్ అయ్యన్న సందర్శించారు. ఈ మేరకు సోమవారం గిడుతూరు సుకలయ్య చెరువుకు సాగునీరు ప్రవహించే జల్లూరు బ్రిడ్జి సమీపంలో మల్లవరం కాల్వకు గండిపడిన విషయం రైతులు అయ్యన్న దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన అయ్యన్న స్థానిక నాయకులు అధికారులు రైతులతో కలిసి గండి పండ్ల ప్రదేశాన్ని సందర్శించారు. ప్రస్తుతం వరినట్లు పడుతున్న తరుణంలో తక్షణం నీరు సాగుకు ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అయ్యన్న అధికారులను ఆదేశించారు. దీని నిమిత్తం కలెక్టర్ రూ, రెండు లక్షల రూపాయలు తాత్కాలిక మరమ్మత్తులకు మంజూరు చేసినట్లు అయ్యన్న తెలిపారు. వచ్చే ఏడాది సుమారు రూ,20లక్షల ఖర్చుతో పూర్తిస్థాయిలో కాలువ పనులకు మంజూరు చేరనట్లు అయ్యన్న ప్రకటించారు. మల్లవరం కాలువ తాత్కాలి మరమ్మతులు తక్షణమే చేపట్టాలని అక్కడే ఉన్న ఇరిగేషన్ అధికారులకు అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. కాలువ తక్షణ పనులు చేపట్టకుంటే 850 ఎకరాల వరి పంటకు నష్టం కలుగుతుందని అయ్యన్న తెలిపారు. నాతవరం మండలం తాండవ రిజర్వాయర్ కింద 53 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. రిజర్వాయర్ అభివృద్ధికి ఏడాది కాలములో రూ, 6.30 కోట్లతో 75 పనులు వేసినట్లు తెలిపారు. మరో 25 పనులుకు, 2.66కోట్లతో ప్రతిపాదనలు పంపించడం జరిగింది అన్నారు. ఈ రిజర్వాయర్ దుగ్గాడ ఛానల్ ద్వారా కోటవురట్ల మండలంలో 200 ఎకరాల భూమికి. సాగునీరు అందుతుందన్నారు. ఇరిగేషన్ బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించి 2,800 ఎకరాల భూమికి సాగునీరు నిరంతరం అందేలా చర్యలు తీసుకుంటామని అయ్యన్నపాత్రుడు తెలిపారు. రైతులకు జీవనాధారమైన కాలువ గట్లు ఆక్రమణకు గురికాకుండా రైతులు జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు.ఈ క్రమంలో మాకూరపాలెం పిఎసిఎస్ అధ్యక్షులు శీరంరెడ్డి వెంకట చినబాబు,టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నాయుడు, మాకవరపాలెం మండల టిడిపి అధ్యక్షులు ఆర్వైపాత్రుడు, నర్సీపట్నం ఆర్డీవో వివి రమణ, ఇరిగేషన్ ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

## పెన్షన్లు, రేషన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు

**చోడవరం, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త**



చోడవరం మండలం సింహాద్రిపురం గ్రామపంచాయతీలో సోమవారం ఉదయం పెన్షన్లు, రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతినెల 1వ తారీఖున ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపడుతుందని అలాగే రేషన్ పంపిణీ కార్యక్రమం కూడా ఒకటవ తారీఖు నుండి 15వ తారీకు వరకు పంపిణీ చేయడం జరుగుతుందని ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా తమకు తెలియజేసినట్లయితే పరిష్కార దిశగా ముందుకు పోతామని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మచ్చిరాజు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్, సీతరాజు, గుమ్మాల సత్తిబాబు, శ్రీను రాజు, అధిక సంఖ్యలో కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి పింఛన్ అందజేస్తాం.. రాష్ట్ర హోం మంత్రి "అనిత"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అర్హులైన ప్రతి ఒక్కరికి సకాలంలో ఆయా కేటగిరి లకు చెందిన వారందరికీ సకాలంలో పింఛన్లు పంపిణీ చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం యస్. రాయవరం మండలం పెనుగొల్లు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి హాజరైన హోం మంత్రి వంగలపూడి అనిత కు గ్రామస్తులు, మహిళలు స్వాగతం పలికారు. అనంతరం దివ్యాంగులు, వృద్ధులు ఇళ్లకు వెళ్లి యోగక్షేమాలు అడిగి పింఛను అందజేశారు. ఉదయం 6 గంటలకే ఫించన్ లు పంపిణీ చేసేందుకు హోం మంత్రి గ్రామానికి రావడంతో గ్రామస్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. మా అనితమ్మ వచ్చిందంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఇంటింటికి తిరుగుతూ ఫించన్ లు ఆమె చేతుల మీదుగా పంపిణి చేశారు. అడుగడుగున ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామంలో పర్యటించారు. ఆ సందర్భంలో డ్రైన్ నిర్మాణం చేయాలని గ్రామస్తులు కోరగా స్పందించిన ఆమె అధికారులను ఆదేశించారు. ఆమెతోపాటు ఎండిఓ, వెలుగు ఏపీఎం, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ,మాజీ ఎంపీపీ వినోద్ రాజు, పిఎసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ, కోన అప్పలరాజు, నాగరాజు, రత్నం, కుర్రందాసు నూకరాజు తోపాటు పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

## వేర్వేరు ప్రమాదాల్లో ఇరువురు మృతి ఒకనికి తీవ్ర గాయాలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**

ఎస్. రాయవరం మండలం అడ్డరోడ్డు తిమ్మాపురం కోనవాణిపాలెం జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం వమ్మ వరం వద్ద వరాహ నదిలో జరిగిన ప్రమాదాల్లో ఇరువురు వ్యక్తులు మృతి చెందగా ,ఒక మహిళ తీవ్రంగా గాయపడిన సంఘటన.! ఎస్సై విభీషణరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కోనవాని పాలెం జంక్షన్ వద్ద ఆగి ఉన్న లారీని కాకినాడ జిల్లా జగ్గంపేటకు చెందిన కాస దుర్గాప్రసాద్ (28) ఆదివారం తెల్లవారుజామున విశాఖపట్నం నుంచి తన బంధువులు వలపుశెట్టి శ్రీలక్ష్మి నీ పల్సర్ బైక్ పై ఎక్కించుకొని వెళుతుండగా అదుపుతప్పి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో దుర్గ ప్రసాద్ అక్కడక్కడ మృతి చెందగా ,శ్రీలక్ష్మి తీవ్రంగా గాయపడి నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని ఎస్ఐ తెలిపారు. ఇది ఇలా ఉండగా ఎస్. రాయవరం మండలం లింగరాజుపాలెం గ్రామానికి చెందిన కోడి బోయిన సత్తిబాబు (46) ,వ్యవసాయ పనుల నిమిత్తం ఆదివారం వరాహ నది దాటి వమ్మ వరం వెళుతుండగా ప్రమాదవశాత్తు నదిలో కొట్టుకుపోయిన సంఘటనలో మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ఇరువురు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కశింకోట సెప్టెంబరు 1, ప్రభాతవార్త**



మండలంలోని బయ్యవరం శివారు హెరిటేజ్ వద్ద సోమవారం లారీ డి కొట్టిన రోడ్ ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందాడని ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ఇలా వున్నాయి.మృతుడు గొలుగొండ మండలం రామనాపల్లి గ్రామానికి చెందిన చలపాక రామకృష్ణ తన స్వాగ్రామం నుండి మోటర్ సైకిల్ పై గాజువాక వెళ్తుండగా టియన్ 52కె 6708 నెంబరు గల లారీ ఢకొట్టడంతో చల పాక రామక్రిష్ణ (36) అక్కడికక్కడే మృతి చెందాడని చెప్పారు.సంఘటనా స్థలాన్ని ఎస్ఐ లక్ష్మణరావు సిబ్బందితో చేరుకొని మృత దేహాన్ని శేవ పంచనామా నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు.అనంతరం మృతుడు బంధువులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాదానికి కారణం అయిన లారీని స్వాధీనం చేసుకొని డ్రైవరు ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు.

## 94 సంవత్సరాల వృద్ధ మహిళలకు సొంతంగా పెన్షన్ అందజేస్తున్న ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



పట్టణంలోని ధర్మవరం వీధికి చెందిన 94 సంవత్సరాల వృద్ధ మహిళ తనకు పెన్షన్ రావడం లేదంటూ మూడు నెలల కిందట ఎమ్మెల్యేకు జనావాని కార్యక్రమంలో వేడుకొనగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ వెంటనే స్పందించి మూడు నెలలుగా తన సొంత నిధులనుండి 94 సంవత్సరాలు వృద్ధ మహిళకు పెన్షన్ అందజేస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఒకటో తేదీ కావడంతో జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, వృద్ధ మహిళకు ఎమ్మెల్యే తరుపున పెన్షన్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఆయుష్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ తనిఖీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని వేంపాడు ఆయుర్వేద ఆసుపత్రిని సోమవారం మధ్యాహ్నం ఆయుష్ శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కే. శ్రీనివాసులు అకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వస్తున్న రోగులు, ఓపి సంఖ్యను డాక్టర్ వివరించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో ఉన్న ఔషధ మొక్కల ప్లాంటేషన్ ను పరిశీలించారు. అనంతరం ఫార్మసిస్ట్ రామకృష్ణ, యోగా టీచర్లు డీ ఎన్ వీ సాయి, రాంబాబు ఆర్ డీడీ డాక్టర్ శ్రీనివాసులను ఘనంగా సత్కరించారు.

## స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే క్రరణం ధర్మశ్రీ

**చోడవరం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



రాష్ట్రంలోని స్వయంభు విఘ్నేశ్వరుని దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్వితమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం శ్రీ కార్యసిద్ధి గణపతి దేవస్థానంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రుల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ దంపతులు సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మండలంలోని పి.ఎస్ పేట బ్రాహ్మణ వీధి లో 134 ఏళ్లకు పైగా కొలువుతీరిన శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఆరవ రోజైన సోమవారం పుణ్య దంపతులచే శివపార్వతుల కళ్యాణం, ప్రత్యేక పూజల్లో మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పాల్గొన్నారని ఆలయ చైర్మన్ పుట్రేవు శ్యాం ప్రసాద్ తెలియజేశారు.

## సత్వర న్యాయం జరగాలి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా 32 ఫిర్యాదులను స్వీకరించారు. అందులో భూ తగాదాలు 18, కుటుంబ కలహాలు 2, ఇతర విభాగాలకు చెందినవి 12 గా గుర్తించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి, వాస్తవంగా నిర్ధారించిన వెంటనే చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలి" అని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 7 రోజులలోపుగా తగిన విచారణ పూర్తి చేసి, తక్షణ పరిష్కారం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే చేపట్టిన చర్యల నివేదికను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రజలతో నేరుగా ముఖాముఖీగా చర్చిస్తూ వారి సమస్యలను శ్రద్ధగా విన్న జిల్లా ఎస్పీ, "ప్రజలకు వేగంగా న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత" అని చెప్పారు. జిల్లా పోలీసులు ప్రజా సమస్యలపై శ్రద్ధ చూపిస్తూ, న్యాయపరంగా పరిష్కరించేందుకు పూర్తి కట్టుబాటుతో పనిచేస్తున్నారని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఎస్సై వెంకన్న, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.